దొంగలనాయకుడు



(డిటెక్టివు నవల)

గ్రంథకర్త:

కాజా కోటయ్యగారు



పబ్లిషర్సు:

కొండపల్లి వీరవెంకయ్యా అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో

రాజమండ్రి

1957

వెల 1—0—0

రాజమహేంద్రవరమున

శ్రీ కొండపల్లి ముద్రాశాలయందు

ముద్రింపఁబడియె.

విషయసూచిక

1 మహదాశ్చర్యము
2 శ్రీలక్ష్మి గానరాకుండుట
3 ఒక కానిస్టేబులు
4 సీతాత దిగిరావలెను
5 కత్తులబేరము
6 మోసము
7 విమల నెత్తుకపోవుట
8 గుఱ్ఱపుబండి
9 గుహ
10 శంకరరావు మరణము
11 పెనుశబ్దము
12 పద్మనాభరావుగారు బంధింపబడుట
13 డబ్బు అవసరము
14 గృహము మండుచుండుట
15 హంతకుడు బంధింపబడుట
16 విచారణ
17 దుఃఖము
18 పద్మనాభరావుగారి మరణము
19 యోగి
20 సభ
21 వివాహము

అభిప్రాయము



ఆయ్యా!

తమచే రచియింపబడ్డ యీ నవలను సాకల్యముగా వీక్షించితి. ఇయ్యది చదువు ప్రతి మానవునకును ప్రథమపుట మొదలు సాంతము వరకును చదివినగాని మనస్సు లదితర విషయముల యందాసక్తి నొందజేయనంతటి మాధుర్య ప్రభావము గలిగి ద్రాక్షారస మింపారుచున్నది. కాన దీనికి త్వరలో జీవంబొసంగి మన యీ భరతఖండంబున యీ నవల నాచంద్రార్కము విరాజిల్ల జేయుగాత యని కోరుచున్నాను.

ఇట్లు
తాడేపల్లి ఆంజనేయులు
నిజాంపట్టణం.

దొంగల నాయకుడు

1 మహాదాశ్చర్యము

ఒక దినమున సూర్యుఁ డుదయించి, పూర్వ ముఖంబునకుఁ గుంకుమబొట్టు నందమువహించి, వృక్షాగ్రములను బంగారు నీటితోఁ దడిపినట్లు ప్రకాశింపఁ జేయుచుండెను. పక్షులు నానా ముఖంబులకు నెరకై తమ గూళ్ళనుండి కలకల ధ్వనులతో వెలువడుచుండెను. పసులకాపరులు బువ్వం మూటకట్టుకొని తమ పశువులతోఁ బచ్చికబయళ్ళ కరుగుచుండి, వెనుక "పట్టాపు కడినాది. దొరగేదెకడివాది" యని యరచుచూ, పాడుచూ లేచుచూ, తట్టలు చేతపట్టుకొని మొండోరుల దాటి నడుగుచుండిరి. కాపులు తమ పొలములకు కోడెలను దోలుకొని పోవుచుండిరి. జనులందఱును కాలకృత్యములను నిర్వర్తించు కొనుచుండిరి. ఇప్పటికి సుమారు ఏడుగంట లైనది. కాని కేశవరావుగారి గృహగవాక్షములు మాత్ర మిప్పటి కింకను దెరువబడనందున నిరుగుపొరుగు వారు చూచి, కారణ మెరుగక పరిపరివిధంబుల దలంచుచుండిరి. పదిగంటలకు గూడఁ దెరువబడనందున వారాసంగతి గ్రామాధికారికిం దెలియబరచిరి. గ్రామమునసబు రాగానే కొంతమంది యింటిచుట్టు తిరిగి చూచిరి. కాని వారికేమియు లోన ప్రవేశించు మార్గము గాన రానందున తలుపులు బద్దలుకొట్టుటకు నుంకించిరి. కాని వారి కొంపమీద కేమివచ్చునో యని యాపనిమాత్రము చేయరైరి.

తోడనే గ్రామమునసబు ఏదియో వ్రాసి వెట్టివానిని బిలిచి పోలీసుస్టేషనుకు బొమ్మని చెప్పెను. జనులందరు 'మహాశ్చర్యముగ నున్నదే'' యనుకొనుచు తమతమ గృహంబులకుం జనిరి.

కేశవరావుగారు కులమున బ్రాహ్మణుడు. మిక్కిలి ధర్మదాత. ఆగ్రామములో వీరికి మించిన స్థితిపరులు లేరు. నిత్యము వీరి యింటికి నేబదితరములు గడచిపోయినను వంశవృక్షములు సహితము తిరుగవేసికొనకయే బంధుత్వమును జ్ఞాపక ముంచుకొని వచ్చి దినములకొలది బంధువులు తినిపోవుచుండెడివారు. ఆ యూరనుండు పెద్దలందరు అన్నమునను వాయి అయినను పదార్థములు రుచి తప్పినను తేరగా వచ్చినందున వారి యింటి పదార్థములు బహు దివ్యముగా నుండునని శ్లాఘించుచూ నెలకు సగము దినము లచటనే భుజించుచుందురు. కొందరు బ్రాహ్మణులు తమపిల్లలకు వివాహము చేసికొనవలయుననియు, ఉపనయనమనియు, సప్తాహము జేతుమనియు, గుస్సగోపురములు కట్టింతుమనియు, జనుల సౌకర్యముకొరకు చెరువులు, బావులు అన్నసత్రములు మొదలయినవి ఏర్పరచెద మనియు యాచించిన వారికి ఆ 'లా' కు ఏత్వమును, 'దా' కు కొమ్మును యివ్వక దానము జేయుచుండెడివారు.

కేశవరావుగారి యిల్లు ఎత్తైన ప్రదేశమున తేమయూరకుండునట్లు నిర్మింపబడియుండెను. వీధిగుమ్మముల యిరుప్రక్కలను ఎత్తైన యరుగులు కలవు. వీధిగుమ్మమున కెదురుగా లోనికి బోవు మార్గము పల్లముగానుండును. సింహద్వారమునకు వడ్రంగి తన నైపుణ్య మంతయును జూపియుండెనని వేరే చెప్పనక్కరలేకయే చూచి తెలిసికొనవచ్చును. సింహద్వారము

నకు పైన ఇరుప్రక్కలను రెండు గుఱ్ఱములు తమ ముందరి కాళ్ళను చాచుకొని, చూచువారిమీదికి దుముక వచ్చుచున్నవో యనునట్లు కాన్పించును. పైన గదులు లేకపోవుటచే యది డాబా యని చెప్పవచ్చును. సింహద్వారమును దొడ్డివాకిలియు తక్క దొడ్డియంతయు రెండు నిలువులయెత్తు ప్రాకారముతో మూయబడియుండెను. వెలుపలనే యింత చిత్రముగా నున్న గృహము యింక లోప లెట్లుండెనో పాఠకులారా! మీరే యూహించుకొనుడు.

2 శ్రీలక్ష్మి గానరాకుండుట

పోలీసుయినస్పెక్టరు—ఏమండీ! విన్నారా యీ విచిత్రము.

పద్మనాభరావు—ఏమని?

పోలీ—ఇదిగో! ఈరిపోర్టు చదివి వినిపించెదను వినండి. అని యొక కాగితమును తీసి చదవ మొదలిడెను.

మహారాజశ్రీ కళింగనగరము పోలీసుయినస్పెక్టరుగారికి

వేపేరి గ్రామమునసబు వ్రాసుకొన్న రిపోర్టు

అయ్యా!

మా గ్రామములో కేశవరావను పెద్ద స్థితిపరుడు గలడు. నేటి యుదయమున పదిగంటలవరకు వారి యింటి తలుపులు మూయబడియున్నవి. కారణమూహింపలేకయున్నాము. కనుక విశదం నిమిత్తము తెలియపర్చుకొన్నాను.

ఇట్లు విధేయుడు

పి. రా జ గో పా ల ం

వేపేరి గ్రామమునసబు

9—5—28

పద్మ— బహు చిత్రముగనే యున్నది.

పోలీ—మీ రిదివర కెన్నడైనను యిటువంటి కేసునందు పని చేసియుంటిరా ?

పద్మ—నే నిదివర కెన్నడును యిటువంటి కేసు కని విని ఎరుగను.

పోలీ—అట్లయిన మీకిది కష్టసాధ్యముగదా ?

పద్మ—నా శక్తినంతను వినియోగించెదను. తదుపరి దైవాను గ్రహ మెట్లుండునో.

పోలీ—మనమెపుడు బయలు దేరువము?

పద్మ—భోజనముచేసి పండ్రెండుగంటలకు.

అని యిరువురు లేచి తమ ద్విచక్ర శకటములపై గృహోన్ముఖులైరి.

అప్పటికి షుమారు 11—30 గంటలైనది. అది మే నెల యగుట వలన ప్రభాకరుడు తన సహస్ర కిరణములను జగమునందు వ్యాపింపజేయుచు సర్వలోక భయంకరుడై యుండెను. వేపేరికిని కళింగనగరమునకు షుమారు నాలుగుమైళ్ళుండును. రోడ్డున కిరుపార్శ్వముల ననేక విధములైన తోటలు గలవు అందు కొన్ని ఫలవృక్షములకు దొంగలు ఫలములను తస్కరించుకొని పోకుండునట్లు నిలువెత్తున ముట్టును కంచెవొవ వేసి యుండెను. మధ్య మధ్య తన రంగు తెలియక పచ్చని మాకులలో గలసి కాపువాని మోసగించి ఫలవృక్షములను తినుచుండి కాపువాడు చూచినపుడు వానిచే నదలింపబడు చిలుకలు యిటునటు తిరుగు చుండెను. కొందరు కాపులు తమ ఫలవృక్షములకు

దృష్టిదోషము తగులకుండు నటుల తమ నేర్పరితనము వినియోగించి చేసిన వికృతాకారము గల బొమ్మలు కొన్ని అక్కడక్కడ గలవు. పశు పక్ష్యాదులు మరీచికలం గాంచి జలాశయంబు లని భ్రమించి దాహశాంతి కొరకు పరుగువెత్తు చుండెను. రోడ్డున కిరుపార్శ్వముల గల చెట్లు పాంథజనంబులఁజూచి తమ చల్లని గాలిని చక్కటి నీడను అనుభవించి పొండోయని యరచునట్లు చెట్లయాకులు సందడి చేయుచుండెను. ఎండి రాలిన యాకులు భూమిమీద గల గల ధ్వనులు చేయుచుండెను.

అట్టి సమయములో నొక మోటారు శరవేగముగా యీ రోడ్డుపై వేపేరివైపు పోవుచుండెను. ఆ వేగముతో దుమ్ము చెలిమిచేయ నందులోని మనుష్యులను గుర్తింప వీలులేకుండెను గాని యిద్దరు వ్యక్తులు మాత్రము వెనుక పెట్టునందు దాసియుండె యున్నారని యా కారు చూచినవా రనక మానరు. చదువరులారా! మన మా కారువెంట బని యది యెచ్చటికి బోవునో చూతము. శరవేగమున బోవుచుండ మనము వెంబడింప జెల్లని సందేహింపవలదు. మనము మనోవేగముగా దానికంటె ముందు బోవుదము.

వేపేరిలో గ్రామమునసబుగారి యింటివాకిట గొందరు పెద్దలు గూడి, జరిగిన చిత్రమును గూర్చి పరి పరి విధముల తలచుచు, ఆశ్చర్యపడుచుండిరి. [illegible] ములో నొక [illegible] మునసబుగారి [illegible]. [illegible] యువులారా! [illegible] [illegible] [illegible]. [illegible]

దరు కారును చూచి అదుర్దాతో కారు నద్దకు వచ్చి "యిన స్పెక్టరు గారూ! నమస్కారములు" అని అందరు ఒక్కుమ్మ డిగా బల్కిరి. అట్లు నమస్కారములు పెట్టి వారిం దోడ్కొని, అదివరకే కుర్చీలు వేయబడి యున్నందున వాటి మీద నాసీనులం జేసి, వెండి చెంబులతో దాహము నిచ్చిరి. వారా దాహము గ్రోలి కొంతసేపు మార్గాయాసము తీర్చుకొని "మునసబుగారూ! మన మిక కేశవరావుగారి గృహమున కరుగు దమా!" యని యినస్పెక్టరుగారు ప్రశ్నింప మునసబు "చిత్త మటుపే" యనుటయు నినస్పెక్టరు వ్యక్తియు ముందు నడువ గ్రామస్థులు వెనుక నడచుచూ కేశవరావుగారి యిల్లు చేరిరి.

ఇనస్పెక్టరుగారి ప్రక్కన వ్యక్తి కళింగనగరంలో సుప్రసిద్ధ అపరాధ పరిశోధకుడు లంచగొండిగాడని యాయన మొగము చూచిన చెప్పవచ్చును. షుమారు నలుబదేండ్ల ప్రాయమువాడు. చామనచాయ. కొంచెము పొడగరి. యాయనపేరు పద్మనాభ రావు. పలురంగులతో ప్రకాశించు గాజుపెంకులవంక నదేపనిగా చూచుచుండెను. ఇరువురును వచ్చి గవాక్షచ్ఛేదనమున కుత్తర్వు చేసిరి. తలుపులు పగుల గొట్టబడిన తర్వాత గ్రామస్థుల నచటనే యుంచి వా రిరువురును లోనఁ బ్రవేశించిరి.

లోపల మూడు మంచములు వేయబడి వాటిపయి తెల్లని గుడ్డలు పరువబడి యుండెను. రెండు మంచములమీద నిరువురు ముసుగు పెట్టుకొని నిద్రించు చున్నట్లు గాంచిరి. మూడవ మంచముపయి ఎవ్వరును కనుపింపక ఖాళీగా యుండెను. షరివారిక కాబోలు దూరముగా జాపమీద వెల్లకిల బడుండి నోరు

చెరపుకొని నిద్రించుచుండెను. వారా కాశీనాయుని శయ్య వద్దకి పోయి పరీక్షింప, వారికొక విధమగు దుర్వాసన గలిగెను. శయ్యపై నున్న తెల్లని గుడ్డతో నైక్యమైన చేతిగుడ్డ యొకటి వారికి గోచరమయ్యెను. దానిం దీసికొని పద్మనాభరావు తన చొక్కాజేబులో వేసికొని ఏదియో యాలోచించి తన జేబునుండి యొక సీసాను దీసి పరున్న యిద్దరు వ్యక్తుల యొద్దకువచ్చి వారి మోముపై గల ముసుగునుతీసిసీసాను వారి నాసికాపుటముల యొద్ద పెట్టి, క్షణములో వారు కన్నులు నులుముకొనుచూ, "ఎంత సేపు నిద్రబోతి" మని కన్నులు తెరచి కట్టెదుటనున్న ఇన్స్పెక్టరు పద్మనాభుల జూచి "ఏమి ఆశ్చర్యము! అయ్యా! మీరెవ్వరు? యిచ్చటకు వచ్చుటకు కారణమేమి? ఎట్లువచ్చితిరి?" యని ప్రశ్నించెను. వీరే కేశవరావుగారు.

ఇన, పద్మ—కేశవరావుగారూ! కొలదిసేపటికే మీకు కారణము తెల్లముగాగలదు" యని జవాబు చెప్పిరి. పాఠకులారా! చాపమీద బరున్న పరిచారికసంగతి విచారింతము. దానికి షుమారు డెబ్బది ఏండ్లుండును. దేహము కొంచెము ముడుతలు పడి యుండెను. పద్మనాభరావు మున్ను కేశవరావుగారిని ఆయన భార్యను మేలుకొలిపిన సీసాను పరిచారికయొక్క నాసికాపుటల యొద్ద బెట్టెను. కాని యది దీర్ఘనిద్ర చెందియుండనోపు. పాపము! దానికి మెలకువరాలేదు. దాని దేహమంతయు పరిశీలించ కంఠమున నొక చిన్నకత్తి గ్రుచ్చబడియుండెను. పద్మనాభు డా కత్తిని దీసి జేబులో వేసికొని కేశవరావుగారితో వెలుపలికి వచ్చిరి.

ఇన— కేశవరావుగారూ! ఇంత సేపు నిద్రించుటకు కారణ మేమి?

కేశ—అయ్యా! కారణము నాకు తెలియదు. రాత్రి సుఖముగా మేము ముగ్గురము భుజించి మా పరిచారికతో గూడా పండుకొంటిమి, మీ ముందరనేగదా లేచినది. కారణం నాకేమి తెలియును?

ఇన—ముగ్గు రెవరు?

కేశ—నేను, నాభార్య, మా కుమార్తె.

ఇనస్పెక్టరు పద్మనాభుల కప్పుడే యనుమానము కలిగి యా శూన్యశయ్యపై కేశవరావుగారి కొమార్తె పండుకొనెననియు, ఆమె తస్కరించబడెననియు, తస్కరు లందుకొరకే కేశవరావుగారిని వారిభార్యను మత్తుకొల్పిరనియు, పరిచారికను గూడా వారే చంపిరనియు, యనుకొనిరి.

ఇంతలో లోపలనుండి 'లక్ష్మి! అయ్యోలక్ష్మి!' యని పెద్ద కేక వినబడెను. వెలుపలివా రందరును లోనికరిగి కేశవరావుగారి భార్యవలన తన పుత్రిక కనబడలేదని తెలిసికొని విచారనిమగ్నులైపోయిరి. కేశవరావుగారి కొకపుత్రిక కలదని విని యున్నాము. ఈమె పేరు 'శ్రీలక్ష్మి' తల్లిదండ్రులు 'లక్ష్మి' యని పిలచు వాడుక కలదు. కేశవరావుగా రీసంగతి వినిన తోడనే నిశ్చేష్టుడై కొంతవడికి ధైర్యము దెచ్చుకొనెను. తోడనే వా రందరు గలసి, దొడ్డిలోని కేగిరి. ఇంటి దొడ్డితలుపు మాత్రము తెరువబడియుండెను. ప్రహారీ దాసుకొని లోన యొక నిచ్చెనపు బడవేసియుండెను. దొడ్డంతయు వెదకి హంతకులు వచ్చి పోయినదారి గానక మరలి వచ్చి వీధి యరుగుల మీద గూర్చుండిరి.

ఇన—కేశవరావుగారూ! ఇట్లు జరిగించుటకు కారకు లెవ్వ రై యుందురు?

కేశ—నా కెవ్వరును విరోధు లేవ్వరు లేరు.

ఇన—ఈ గ్రామమున లేనియెడల నితర గ్రామములం దుండకపోదురా?

కేశ—ఉండిరేమో నాకు తెలియదు.

ఇన—అట్లనుచుంటిరేమి? మీ విరోధులు మీకు తెలియక మరెవ్వరికి తెలియును?

కేశ—పైకి అందరు హితులవలె మాట్లాడుచుందురు. లోన విరోధత్వము పరమాత్మునకు తెలియవలయును.

పద్మ—అయ్యా! హంతకుడు మీ పరిచారికను చంపి, మిమ్ము మత్తుగొల్పి, మీ తనయను తస్కరించినాడు.

కేశ—అది మత్తా! మేము నిజముగా నిద్రయే యని నమ్మితిమి.

పద్మ—ఇంకను మీ రదృష్టవంతులు గావున మేము త్వరగా రాగలిగితిమి. రెండుగంట లాలస్యమై వచ్చిన మీ ప్రాణములు పోయియుండెడివే యీపాటికి.

కేశ—అయ్యో; అదెట్లు?

పద్మ—మీకు యిచ్చిన మత్తు మందు రెండు గంటలవరకు మత్తు గలుగజేసి, యాపైని ప్రాణములు హరించును. ఇప్పుడు 1-30 గంట లైనదిగదా! వాడు మీకు రాత్రి భోజనము లోన మూడు గంటలవేళను మత్తు గలుగ జేసి యున్నాడు.

కేశ—అయ్యో! నిజము! నిజము! రాత్రి నేను రెండు గంటలవేళ మెలకువ వచ్చితిని. అప్పటి[illegible] లేదు.

పద్మ—మీ పరిచారికను గూడా వారే పంపి వేసుట స్పష్టము! ఇక మేమరిగెదము. మీరేమందురు?

కేశ—నా కుమార్తెను మరల నాకు చేర్చువారలకు రెండు వేల రూప్యములు బహుమతి నొసంగుదును.

ఇట్లు కేశవరావుగారు మాట్లాడుచూ, మధ్య మధ్య దుఃఖించుచూ గ్రామస్తులవలన ఓదార్చబడుచుండిరి. గ్రామస్తులు విచారించుచూ "అన్నిటికి మన యినస్పెక్టరుగారే యున్నారు." అనుచు ఎవరి యిండ్లకు వారు పోయిరి. పోలీసు వుద్యోగస్థులును, కేశవరావుగారివద్ద సెలవుతీసుకొని, తమ కారునెక్కి కళింగనగరం వైపునకుపోయిరి. అపూటకు పండ్రెండుగంటలు దాటినందున కేశవరావుగారునూ, ఆయన భార్యయూ మునసబుగారియింట రెండుమెతుకు లెంగిలిచేసిరి. పాపము వారికిక సంతానము లేనందున పిచ్చియెత్తినట్లుండెను.

3 ఒక కానిస్టేబిలు

పద్మనాభరావొక సుప్రసిద్ధపత్త్రేదారుడని మనమిదివరకే తెలిసికొంటిమి. ఇతనికి విమల యను నొకకుమార్తెయు రామమూర్తియను కొమారుడునుగలరు. కుమార్తెకు పదమూడు సంవత్సరము లుండును. మంచి రూపవతి. కుమారుడు చిన్నవాడు. ఆరేండ్ల ప్రాయము. వీరికి షుమారు యిరువదివేలరూప్యములు విలువగల భూములు గలవు. వారు నివసించు రెండంతస్థుల మేడ వారి స్వగృహమే. ఈతని కొక మేనయల్లుడు గలడు. మేనయల్లునిది [illegible] చింతలపూడి తల్లి, దండ్రి చిన్నప్పుడే

గతించుట వలనను, యింటివద్ద అతనికెవ్వరు లేకపోవుటచే మామగారి యింటనే యుండి చదువుకొనెను. ఇప్పుడు [illegible] ఫైనలు ప్యాసుచేసెను. ఆతనికి సుమారు పదునెనిమిదేండ్ల ప్రాయము గలదు. పద్మనాభరావుగారి కిక చదువు చెప్పించుట కిష్టములేక. తనవద్ద పత్తేదారునిగా జేసి, వసంతాయను నిచ్చి వివాహముచేసి, కొద్దిగా అయిదారువేల రూప్యముల యాస్తి యాతనికి ముట్టచెప్పి యొకయిల్లు కట్టించి వేరుకాపురము చేయువల యునని. యూహ తన భార్యను మాత్రమట్టి దీనపిల్లవాని కిచ్చ నిచ్చలేదు. లోకములో సహజముగా స్త్రీలు తమ కొమార్తెలకు ధనవంతులైన సంబంధముదొరికిన, నగలను కొనువ[illegible] కొని ధనవంతులతో సంబంధముచేయ నాలోచించు చుందురు. పద్మనాభరావుగారు తన మేనల్లుడైన వాసుదేవరావును "వాసూ" యని పిలుచు వాడుకగలదు. వాసుదేవరావును తన మామ కష్టసుఖములకు సహాయపడుచు, అన్యోన్య మైత్రితో మెలగు చుండెడివాడు.

ఒకనాడు పద్మనాభరావు తన మేనల్లుని "వాసూ" యని పిలిచి యతను రాగానే "వాసూ! చూచితివా? వీటిపై సంకే తాక్షరములా."

• వాసు—మామా! ఈ వస్తువులేమి? ఎక్కడివి?

పద్మ—వేపేరి మొన్న మధ్యాహ్నము వెళ్ళిన దీవస్తువులు తెచ్చుటకే.

వాసు—ఏమీ! ఈ చేతిగుడ్డయు, ఈ చిన్నకత్తియు మన బస్తీలో దొరుకక పల్లెటూరిలో దొరకెనా? నాతో హాస్య మాడక నిజవృత్తాంతము జెప్పుము మామా?

పద్మ—బస్తీలో దొరకు వస్తువులు సామాన్యములు. వీటి యందు మహత్తరమైన శక్తిగలదు.

వాసు—ఏమిశక్తి?

పద్మ—నాటకమాడించు శక్తి.

వాసు—ఏమినాటకము?

పద్మ—కర్నాటకము.

అని అల్లుడుమామ లిరువురు హాస్యము లాడుకొనుచూ వాసుదేవరావుకు వేపేరిలో జరిగిన ఆశ్చర్యవృత్తాంత మంతయు పద్మనాభరావు చెప్పెను.

వాసు—మామా! ఈ సంకేతనామము లేమైయుండును?

పద్మ—ఈ జేబురుమాలుపై K. N. అనియు, కత్తిమీద S. M. No. 12/2 అని యున్నది చూచితివా?

వాసు—చూచితిని. S. M. అనగా సోర్డుమేకర్సు వారి వలన తయారుచేయబడి యుండవచ్చును. ఈ No. 12/2 ఏమి?

పద్మ—ఇది పండ్రెండవకత్తి. ఇటువంటి కత్తులు పదు నొకండమ్మబడి యుండెను.

వాసు—12/2 అని యున్నదేమి?

పద్మ—వా రెపుడును రెండుకత్తుల నేకపర్యాయముగా చిప్పలవాడు మాదిరి ప్రయోగించును. ఒకటి కుడిచేతితోను రెండవది ఎడమచేతితోను పట్టుకొనుటకు వీలుగ పిడులు వేయబడియుండును. దీని పిడి చూచితివా? ఎడమచేతికి వీలుగను గదా; వాటిలో యిది రెండవది. మొదటిది యా హంతకుని యొద్దనే యుండవచ్చును.

ఇట్లిరువురు కొంతసేపు మాట్లాడి పదునొకండు గంట లైనందున భోజనములకు లేచిరి.

నాటి సాయంత్ర మొక వ్యక్తి నలుబదేండ్ల ప్రాయము గలవాడు మూడుగంటలవేళ నొక ద్విచక్రశకటముపై బజారునకు పోవుచుండెను. ఆ వ్యక్తి "నోట్లు మేకర్సు 10 నెం. వీధి. కళింగనగరం. అని పెద్ద యక్షరములతో వ్రాయబడి యున్న యింటి గవాక్షము వైపునకు తన సైకిలు త్రిప్పెను. ఆ షాపు యజమానుడా వ్యక్తి తన షాపువైపునకు వచ్చుచున్నాడని తెలిసికొని వ్యక్తి నాల్గు గడుముల దూరమున నుండగనే "అయ్యా! దయచేయండి" అని వ్యక్తిరాగానే యొక యుచితాసనమున నాసీనునిం జేసెను. పాఠకమహాశయులారా! ఈతడే పద్మనాభ రావని తెలిసికొనుడు.

పద్మ—అయ్యా! ఈ నోట్లు మీ వలన చేయబడినదేనా?

అని తన చేయిలో నున్న యొక చిన్న కత్తిని తీసి చూపెను. ఆ షాపు యజమానుడా కత్తి నందుకొని యటు నిటు త్రిప్పి చూచి "అవును" అని జవాబిచ్చెను.

పద్మ—దీనిని కొనినవా రెవ్వరో చెప్పగలరా?

షాపు—అటులే చెప్పెదను.

అని తన యొద్ద నున్న పుస్తకములను [illegible] [illegible] చూచి మరల మరల [illegible] పంక్తియందున్న సంఖ్యగల [illegible] "అయ్యా! దీనిని కొనిన వారు యిరువురు. [illegible]రావుగారు, [illegible]గారు" అని చెప్పెను. ఆ యజమానుడు [illegible]రావుగారు [illegible]

నోక్ చేసికొని ఆతని యొద్ద కత్తి తీసికొని సెలవు గైకొని సైకిలునెక్కి గృహోన్ముఖుడై పోయెను.

రామనగరము కళింగనగరమున కిరువదిమైళ్ళుండును. రామ నగరము రైలుస్టేషనుగలయూరే. మరునాడుదయమున పద్మ నాభరావు పదిగంటలకు భోజనము ముగించుకొని "వాసూ! నేను ఈ పదిన్నరబండికి రామనగరము వెళ్ళవలెను. నీవు జాగ రూకుడవై ఇంటివద్ద మెలఁగు చుండుము" అని చెప్పి పెట్టె నొకదానిని కూలివానిచే మోయించుకొని రైలు స్టేషనునకు పోయెను.

నాటిసాయంత్రము సుమారు మూడుగంటల కొక పురుషుడు ముసుకు వైచుకొని యుత్తరము నొక దానిని చేత నుంచుకొని పద్మనాభరావుగారి వీధి గవాక్షమువద్ద వాసుదేవరావు నిలుచుని యుండగా అటకువచ్చి నిలువబడి

పురు—అయ్యగారూ! పద్మనాభరావుగా రిల్లిదేనా?

వాసు—అవును.

పురు—వా రింటివద్ద నున్నారా?

వాసు—లేరు.

పురు—ఇదిగో! ఈ యుత్తరము పద్మనాభరావు గారి కివ్వండి.

వాసు—అబ్బీ! మీ దేయూరు?

పురు—చింతలపూడి.

వాసు—ఉత్తర మెవ రిచ్చిరి?

పురు—పద్మనాభరావుగారి పెదభావగారి భార్య.

వాసుదేవరావు యుత్తరము నందుకొని వారి స్వగ్రామము నుండి అతని పెదతండ్రిభార్య పంపినదని విని ఆతని పెదతండ్రి ఇంటలేకనుకొని ఉత్తరము విప్పి చదువుకొనెను. వాసు శరీరస్థితి మారిపోయెను. అంత నొక నిట్టూర్పు విడిచి లోనికేగెను.

మరల కొంతసేపటి కొక యువకుడు కోటు వేసికొని ఒక ఉత్తరీయమును వల్లెవాటుగా వేసికొని, చంక నొక చిన్నమూట నుంచుకొని, ప్రయాణమై పోవువానివలె వాకిట నిలిచి "అక్కా! వెళ్ళివచ్చెదను" అని ఎచటికో పోయెను. పాఠకులారా! ఇతనే మన వాసుదేవరావు గదా!

ఇప్పుడు డింటివద్ద పద్మనాభరావుగారి భార్యయు, పుత్రిక, కొమారుడును మాత్ర ముండిరి. నాటిరాత్రి షుమారు పదిగంటల వేళ నొక వ్యక్తి పద్మనాభరావుగారి యింటికివచ్చి తలుపులు తట్టుచూ 'అమ్మగారూ! అమ్మగారూ!' అని కేకవేసెను. లోపలి నుండి. 'ఎవరువారు?' అని ప్రశ్నవచ్చెను. తోడనే వ్యక్తి 'నేను పోలీసుకానిస్టేబులునండీ?' అని జవా బిచ్చెను. పద్మనాభరావుగారి కొమార్తె తలుపుదీయ ఆవ్యక్తి లోన ప్రవేశించెను.

పద్మనాభరావుగారిభార్య—ఏమి పనిమీద వచ్చితివి?

పోలీసుకానిస్టేబులు—వాసుదేవరావుగారు తాను గ్రామాంతరము వెళ్ళుచున్నాననియు, తన మామగారు గూడా యింటివద్ద లేరనియు ఆడువారొక్కరే యున్నారనియు మా ఇనస్పెక్టరు గారితో చెప్పి నన్ను మీయింటివద్ద తోడు పండుకొనుటకు పంపినారు.

భార్య—నీ పేరేమి?

కాని—నా పేరు శ్రీరాములు.

భార్య—వాకిట పండుకొందువా ?

కాని—అమ్మగారూ! వర్షము వచ్చునట్లున్నదండీ ?

భార్య—సరే! లోననేపండుకొనుము. చాపయిత్తునా?

కాని—అమ్మా! కొంచెము దాహము యిత్తురా!

భార్య—మీ రెవరు ?

కాని—మేము తెలగాలము,

అని చెప్పి ఆమె యిచ్చిన చాప లోననే బరచుకొని అట నిత్తడిచెంబులో నుంచబడిన దాహము పుచ్చుకొని పండుకొనెను. మరునాటుదయము పద్మనాభరావుగారిభార్య లేచునరికే కావలి పండుకొనవచ్చిన కానిస్టేబులు వెళ్ళుటచే గాబోలు తలుపు వోరవాకిలిగా వేయబడియుండెను. అందువలన కానిస్టేబులు అప్పుడే లేచివెళ్ళెననుకొని తెల్లవారవచ్చుచున్నందున తన భర్త నాడు వచ్చునుగనుక త్వరితముగా పంటచేయుటకై కాలకృత్యములను తీర్చుకొనుటకు పిల్లలను లేపి వీధిగవాక్షములోన బంధించుకొని ఇరుపురు గలిసి పెరటిలోనికిం జనిరి. కుమారుడైనరామమూర్తి యింకను లేపలేదు.

4 సి తాం ఢిగి రాంలయు

రామనగరము వెళ్ళిన పద్మనాభరావుగారు నాటి ఉదయమున పదిగంటల బండిదిగి వచ్చుచుండగా అకాస్మాత్తుగా ప్లాటుఫారము మీద వాసుదేవరావు పండ నొక యూయుంచుకొని కనబడెను.

పద్మ—హా సూ! ఎప్పటికి వెళ్ళుచుంటివి ?

వాసు—వెళ్ళుటలేదు. వెళ్ళియే వచ్చుచుంటిని.

పద్మ—ఎచ్చటికి?

వాసు—చింతలపాడు, మా పెదతండ్రిగారి యింటికి.

పద్మ—నేను వెళ్ళవద్దని ఆడువారలను యింట నొంటరిగా విడిచి నిన్నెచ్చటికి వెళ్ళవద్దంటిని గదా?

వాసు—మామా! ఆగ్రహించకుము. నిన్న సాయంత్రము షుమారు మూడుగంటల కొక దుర్వార్తయు మా పెద తండ్రిగా రవసానదశయం దున్నారనియు, ఆయన కొమారుడు వ్యాపార సంబంధములో దూరదేశమునం దున్నాడనియు, మా పెదతల్లి యొంటరిగా యింటిలో అవస్థపడుచున్నదనియు, నన్ను తక్షణం బయలుదేరి రమ్మని వ్రాయబడి నట్లుగా నాకు నుత్తరము నిచ్చినాడు. దానిని చూచి విధిలేక పోవలసి వచ్చినది. క్షమింపవలయును.

పద్మ—క్షమించుటకు నీవు చేసిన తప్పేమి?

వాసు—మీ యాజ్ఞను అతిక్రమించలేదా?

పద్మ—నీ బుద్ధి పూర్వకముగా చేసిన పనియు గదా! మన వారికి కష్టములు ప్రాప్తించినవని తెలిసిన ముఖ్యముగా నా కష్టములం బాల్గొని నివారణ చేయుటయే గదా ధర్మము. అది దగా యుత్తరము గాదా?

వాసు—అవును. నేను చింతలపాడు స్టేషనులో దిగు సరికి మా పెదతండ్రి కొమారుడు పెట్టె చేతబట్టుకొని ప్లాటు ఫారముమీద నడచుచు నన్ను చూచి "వాసూ! ఎచ్చటి నుండి?" అని ప్రశ్నించెను. నేనువానిని చూచి పెదతండ్రిగారు జబ్బుగా నున్నారని దూర మునుండి వచ్చుచుంటి నని చెప్పి వాని తండ్రికి గలిగిన అవస్థ

తలంచి గ్రుడ్ల నీరు పెట్టుకొంటిని. వాడు నన్ను చూచి నాకేమి కీడు మూడెనో యని వాడును గ్రుడ్లనీరు పెట్టుకొనెను. ఇట్లిరువురము కారణము లరయక అయిదు నిముషములు మాట్లాడక యుంటిమి. చివరకు వాడు నన్ను చూచి వాసూ! ఇంటికి పోవుదము రమ్ము" అని నన్ను తన యింటికి తీసుకొని పోయెను.

పద్మ—తదుపరి?

వాసు—వాకిలి ప్రవేశింపగనే మా పెదతండ్రి విస్తరాకులు ముందర వైచుకొని విస్తళ్ళు కుట్టుచూ నన్ను చూచి "ఏమే! మన వాసు వచ్చినాడు. కాళ్ళకు నీళ్ళిమ్ము" అనగా లోపల నుండి మా పెద తల్లి యొక చేత నిత్తడి చెంబుతో నీళ్ళను మరియొక చేత కంచు చెంబుతో మంచి నీరును తెచ్చి "వాసూ! కాళ్ళు కడుక్కోరా" అనెను. తోడనే ఆమె క్రింద నుంచిన ఇత్తడిచెంబును తీసికొని వాకిటికిపోయి కాళ్ళు కడుగుకొని లోనికివచ్చి మా పెదతల్లి యిచ్చిన మంచినీరు త్రాగి మా పెదతండ్రినద్ద కూర్చొని విస్తరంటలు కుట్టుచూ కుశలప్రశ్నంబుల వేసుకుంటిమి.

పద్మ—ఔరా! ఎంత మోసము. తరువాత?

వాసు—భోజనముల ముందర మా పెదతండ్రి తన కొమరుని చూచి "అబ్బాయీ! ఊరికి వెళ్లెదనని పెట్టె తీసుకొనివెళ్ళి మరల యింటికివచ్చితివేమి?" అని ప్రశ్నించెను. మా పెద తండ్రి ప్రశ్ననువిని నే మోసపోయినందులకు లజ్జావిచారములతో నాలో నవ్వుకొనుచుంటిని. మా పెదతండ్రి కొమారుడు

తండ్రితో ప్లాటుఫారంమీద జరిగిన సంగతి యంతయు జెప్పెను. అది విని దంపతు లిరువురు ఆతురతతో "ఏమి యాపద మూడెను నాయనా!" అని యనిరి. నేనునూ భోజనముల తరు పరి జెప్పెదనని భోజనము ముగించుకొని తాంబూలముల వేసి కొనుచూ నే దెచ్చిన యుత్తరమును యాయనకు జూపితిని. మా పెదతండ్రి యాశ్చర్యచకితుడై నా మోసపు టుత్తరమునకు విచారింపఁజొచ్చెను.

పద్మ—తదుపరి?

వాసు—తదుపరి ఏమియులేదు. నేను తెల్లవారగనే వా రందఱు కులాసగ యున్నందుకు సంతసించి, వారివద్ద సెలవు గైకొని అరుగంటల బండికి నచ్చటనెక్కి నీవు దిగిన బండికే గదా దిగుచుంటిని!

అని యీ విధముగా వాసుదేవరావు జరిగిన మోసమును గుఱించి చెప్పుచూ మధ్య మధ్య నవ్వుచూ ఆశ్చర్య పడుచూ పదునొకం డగుసరికి మామ యల్లు లిరువురు నిల్లు చేరిరి.

అదివరకే పద్మనాభరావుగారు పదిగంటలబండికి వచ్చు న్నసంగతి తెలియును. గనుక ఆయనభార్య పదునొకం డగు సరికి వంట చేసికొని సిద్ధముగా నుంచెను. మామ యల్లు లిరువురు రాగానే పద్మనాభరావుగారి కొమార్తె "నాన్నా! వంట అయినది. స్నానము చేయవచ్చును" అనెను. ఆమె పిలుపుతో యిరువురును పెరటిలోని కేగి, అదివరకే విమల వేడినీళ్ళు పోసుకొను పాళ్ళుచేసి బిందెలలో పోసియుంచిన నీళ్ళను యిరువురు స్నానముచేసి మడికట్టుకొని, బొట్టు పెట్టుకొను

నంతలో పద్మనాభరావుగారి భార్య అన్నము వడ్డింప నిరువు రును పొపోసనబట్టి భోజనము చేయుచూ వాసుదేవరావు తనకు గలిగిన మోసమును అక్కకు చెప్పుచు, మధ్య మధ్య అక్కా తమ్ము లిరువురు ఆశ్చర్యపడుచూ, నవ్వుచూ భోజనము ముగించి తాంబూలముల వేసికొని విమలచే వేయబడిన ప్రక్కమీద పండుకొనిరి. అట్లు పండుకొని సాయంత్రము లేచి విమల దెచ్చిన నీళ్ళతో ముఖము శుభ్రపరచుకొని పుక్కిలించి యుమిసి అదివరకే విమల తెచ్చిపెట్టిన ఫలా హారపు పళ్ళెముల చేతియొకటి తీసికొని భుజించి కాఫీ పుచ్చు కొని పద్మనాభరావు "వాసూ! మన కావడిపెట్టెలోని చిన్న పెట్టె నిటు దెమ్ము" యన నతడు వెళ్ళి కనబడకపోవుటచే గాబోలు 'లేదు' యని జవాబిచ్చెను. పద్మనాభరావు భయాశ్చర్య పరితుడై లోనకేగి పెట్టెమూత స్వయముగా తీసి యందు చిన్న పెట్టెంగానక భయకంపితుడై యంతయును తెలియపరుచక సందొక కాగితముమట్టు గానబడెను. ఆతడా కాగితము తీసుకొని విప్పి చదివి 'యింకేమున్నది వాసూ!' అని యా కాగితమును వాసుదేవరావున కిచ్చి పడకకుర్చీపై బండుకొని నిర్ఘాంతపోవు చుండెను. వాసుదేవరావా కాగితమును తీసుకొని చదివి అది వరకే క్రిందటిరాత్రి యొకడువచ్చి తను కావలి పంపుకొమ్మన్నా నని చెప్పి యొక మోసమును పంపుకొనినట్లు తన యక్కకు తను తెలిసినందున యాపెట్టె పోవుటకు కారణ మూహించెను, యా పెట్టె నెత్తుకపోవుటకే యతడొక దొంగ ఉత్తర మిచ్చి యున్నట్లు పసిగట్టెనని యాలోచించి మరల ... యా యుత్తరమును తనలో నిట్లు చదువుకొనెను.

Dear Padman

నీ శ్రేయమును గూర్చి యిట్లు వ్రాయుచుంటిమి. కేశవరావు విషయములో నీవు పనిచేయుచున్నట్లు మాకు తెలిసినది. ఆ ప్రయత్నముమానుము. మానవేని యనేక కష్టనష్టములపాలయ్యె దవు మమ్ము పట్టుటకు నీతాత దిగిరావలెను. కష్టసుఖము లాలో చించుకొనుము. మఱువకుము,

ఇట్లు,
నీ శ్రేయోభిలాషులు,
హంతకమాల.

వాసు—మామా! ఈయుత్తరము జూడ నాకు భయమవు చున్నది. మన మాకేసువిషయములో పనిచాలింతము. మన మా రెండువేలతో కోటీశ్వరులముగాము.

పద్మ—పిచ్చివాడా! ఇంతమాత్రమునకే యధైర్యపడెదవా! రెండువేలమాట యటుండనిమ్ము. మన మా హంతకులను పట్టిన లోకులవలనను, ప్రభుత్వమువారివలనను మనకెంత గౌ వము వచ్చునో యెరుగుదువా?

వాసు—పట్టిన తదుపరిగదా గౌరవము! ఈలోపుగా క కష్టములను మనమే భరించవలయునుగాని లోకులుగాని ప్రభు త్వమువారుగాని భరింతురా?

పద్మ—తొలుత కష్టము లనుభవించినగదా గౌరవముగాని సుఖముగాని తుదకు గలుగుట!

వాసు—మామా! నీవు నిన్న వెళ్ళిన పనిలో నిదర్శనము లేమైనను దొరకెనా?

పద్మ—తెలిసినదిగాని దానివలన ప్రయోజనమేమియు లేదు.

వాసు—ఎట్లు ?

పద్మ—హంతకుని పేరు తెలిసినది.

వాసు—పేరు తెలిసినంత మాత్రమున హంతకుడు చిక్కునా ?

పద్మ—అందుకనియేగదా ప్రయోజనము లేదంటిని ?

వాసు—మీరు నిన్న వెళ్ళినప్పటినుండియు ఏమి చేసినారో వివరించి చెప్పుదురా ?

పద్మ—అటులనే షికారుకు పోవునప్పుడు చెప్పెదను.

అని యిట్లిండొరులు మాటలాడు కొనుచుండ విమల యొక చెప్పులజోడును తీసికొనివచ్చి తమ యింట చెప్పు లెవ్వరికిని లేనందున ఆశ్చర్యముతో నాన్నా! ఈ చెప్పు లెక్కడివి యని ప్రశ్నించెను. పద్మనాభరావుగారా చెప్పులను తీసుకొని మాదిగవాండ్ర వలన చేతితో కుట్టబడక క్రోము లెదరువేసి [illegible]షను మీద కుట్టబడుటచే వాటిని పరిశీలించ వాటి పయి W No. 13 అని కంపెనీ పేరుండెను. వారా చెప్పులు [illegible]ంనటి రాత్రి పరున్న మోసకునివని తెలిసికొని మరునాడు [illegible]దరువర్కుషాపునకు పోదమని నిశ్చయించుకొని సాయంకాల మైదు గంట లయినందున ఊరి వెలుపలకు షికారునకుపోయి యిసుక తిన్నెలపయి గుడ్డలు బరచుకొని పండుకొని పద్మనాభరావు రామనగరములో జరిగిన వృత్తాంతము వాసుదేవరావునకు జెప్పుచుండెను.

చదువరులారా! ఆ పోయిన పెట్టెలో ఏమి గలదో మీ రెఱుగుదురా ? ఎరుగరు. అయిన నే జెప్పెద వినుడు. ఆ పెట్టెలో నగ

లేమియూ లేవు. డబ్బులేదు కాని పద్మనాభరావుగారి భూము లకు సంబంధించిన దస్తావేజులు కొన్ని వాసుదేవరావు ఆస్తి తాలూకు కాగితములు కొన్ని ప్రాంసరీ నోట్లు గలవు. అవి చాలవా ?

5 కత్తుల బేరము

షుమా రెనిమిది గంటల వేళ నలుబదేండ్ల వ్యక్తి రామ నగరమునం దొక వీధిలో నొక యింటి వాకిట నిలచి "కత్తుల్ కత్తుల్; పాత కత్తుల్కి క్రొత్త కత్తుల్" అని రెండు మూడు పర్యాయములు బిగ్గరగా కేకవేసెను. అత డొక భుజమున గోనెయు, మరియొక భుజమున కొన్ని త్రాళ్ళకు కట్టబడిన పలురకము లయిన క్రొత్త కత్తులును, చంక నొక మూటయు ధరించియుండెను. ఆతని వేషభాషలుచూడ మహమ్మదీయు డను కొన వచ్చును. మన సాహేబు కేక వేసిన యింటనుండి యిరువ దేండ్ల ప్రాయము గల యువకుడు తలుపులను త్రోసుకొని వచ్చి "సాహేబు యిటురా" యని లోనికి బిలుచుకొని పోయి "కూర్చుండు" మని తాను లోని కరిగి యొక కత్తి చేత నుంచుకొని.

యువ — సాహేబూ! మీదేయూరు ?

సాహే - మాదీవూరు షాలాదూరం. పదియుపాయిల్ రేల్ చార్జి అయితాది.

యువ — నీ వెన్నిదినములనుండి యీవృత్తి నవలంభించి తివి ?

సాహే—దినముల్ గినముల్ నాకి మాలుంనై. పఫ్ పీర్ల పండగల్ గయాహై.

యువ—పదేండ్లయినదా ?

సాహే—నైచ్చా. జూటాబాత్ నై.

యువ—నీవద్ద యేయేరకములు గలవు ?

సాహే—బూడ్సుచాకీ, జేబుచాకి, మోగ్నెటుగల చాకీ, కత్తి కఠార్ భోత్ హై.

యువ—సాహేబు! నావద్ద నొక కత్తిగలదు. దానిని తీసుకొని ఒక చిన్న జేబుచాకును, తాళపుచెవులలో వేసుకొనుటకు బూడ్సుచాకును యిచ్చెదవా ?

సాహే—అచ్చా! మాకీ యిస్తాం.

అని యువకు డడిగిన రెండుచాకులనూ యిచ్చి ఆరెండు చాకులు యువకుడిచ్చిన సోర్డుకంటే తక్కువ ఖరీదగుటవలన తన చంకనున్న మూట దీసి యందుంచి చిన్న మనీపర్సును తీసి నాల్గణా లాయువకుని చేతిలోపెట్టి యతనివద్ద సోర్డడిగి పుచ్చుకొని అటునిటు త్రిప్పిచూచి తన వీపుపై గల గోనెలో వేసుకొని,

సాహే—అయ్యా! దీనికిజత యింకో కత్తి వుండవలా గాదూ దానికిఏది ?

యువ—నేను కొన్నిదినముల క్రిందట కళింగనగరములో దిగి సాయంత్రము నాల్గుగంటలకు వేపేరి పోవుచుండగా కొందరు దుర్మార్గు లడ్డమై నాతో పోరాడి నాకత్తిని లాగుకొనిరి.

సాహె— వెప్పేరి దేన్కి పనిమీద యెక్కారు తుమే?

యువ—మా మేనమామ ఆ యూరగలడు.

సాహె—మీ మేనమాంకీ కోన్ ?

యువ—కేశవరావుగారు.

సాహె—అచ్ఛా. నాకీ కేశవరావుగార్కి తెల్సు. మొన్న కేశవరావుగార్కి యింట క్యాకీగంధర్ గోలం జరిగేసి కతేనా?

యువ—సుమారు పది దినముల క్రిందట మా మేనమామ కుమారిత తస్కరింపబడెనట.

సాహె—వార్కి విరోధులు కోన్ హై ?

యువ—ఎవ్వరును లేరు. ఆయన కూతురును నాకివ్వవలయు ననియు ఆయన భార్యకు కళింగనగరములో ఆర్. నరసింహా రావు అను నతని కియ్యవలయునని యుండెను. ఆ పిల్ల నన్నే ప్రేమించెను.

సాహె—ఆ నర్ సింగరావుకు పెద్ద ఆస్తివుంది క్యా ?

యువ—పెద్ద యాస్తియు గలదు. బి. ఏ. ప్యాసుచేసి నాడట. రూపరి. కాని కొంతమంది దుస్సహవాసము వలన త్రాగుడు మొదలగు దురభ్యాసములకు లోనై తల్లిదండ్రుల మాట వినక నెలకు రెండువందల రూప్యముల చొప్పున ఋణ ముల గ్రహించుచూ దాని మూలమున జీవించు చుండెను. ఆ క్రూరుడేమైన జేసెనేమో.

సాహె—అరే! క్యా! ఇంత మాత్రంకి అట్లాచేస్తాడా ?

యువ—చేయకేమి? ఒకనా డాతడు మా మామ యొద్దకు వచ్చి తనకు ఆయన కూతుర నివ్వమని ప్రార్థించెనట. అందులకు

మా మామ యియ్యకొౌన నందున చూడు నిన్నెన్ని యిడుములపాల్జేసెదనో అని చెప్పి వెడలిపోయెనట.

సాహే—అచ్చా. మాకీ చాలా పొద్దయింది బేరం చేసుకోవాలాగాదా? మాకీ యెల్లీవస్తాం.

యువ—మంచిది.

సాహేబు వెలుపలకు రాగా యువకుడు లోనికరిగి తలుపు వేసుకొనెను.

చదువరులారా! వీరిద్ద రెవ్వరోయని మీ మనస్సు తహ తహ పడుచున్నదా? అట్లయిన ఈ సాహేబే మన పద్మనాభరావు, ఈ యువకుడే యన్ శంకరరావు. మున్ను సోర్డు మేకర్సు షాపువారి వలన పరిచారిక గొంతున గ్రుచ్చబడిన సోర్డు యన్. శంకరావుచే కొనబడెనని తెలిసి యతని పరీక్షించుటకై పద్మనాభరావుగా రిచటికి వచ్చిరి. నాడు కేశవరావుగారి యింట దొరికిన జేబురుమాలుపై గల కె. యన్. అను సంకేతాక్షరములు ఇపుడు శంకరావు చెప్పిన కె. నరసింహరావుకు సరిపోవుట చేతను, శంకరావుకు కేశవరావు గారికి గల బంధుత్వమును బట్టియు కె. నరసింహరావే హంతకుడని కృతనిశ్చయుడై యింటికేగెను.

6 మోసము

అట్లు పద్మనాభ వాసుదేవు లిరువురు షికారునుండి మరలి గృహోన్ముఖులై యిల్లు చేరిరి. మరునాడు ప్రాతఃకాలమున లేచి కాలకృత్యముల నిర్వర్తించుకొని కాఫీ పుచ్చుకొని

"వాసూ! నేను లెదరువర్క్సుషాపునకు పోయి వచ్చెదను. నీవు యింటివద్ద నుండు" మని యొక ద్విచక్రశకటము వాసుదేవు డింటినుండి తేగా దానిపై నెక్కి యా షాపుకు పోయెను,

ఆ షాపు యజమాని పద్మనాభరావుగారిని చూచి "అయ్యా! దయచేయండి" అని యొక కుర్చీ వేయించి అందాసీనునుం జేసి,

షాపు—అయ్యా! తమరు దయచేసిన పని యేమో అడుగ వచ్చునా?

పద్మ—నీ వలన నా కొక సహాయము గావలయును.

షాపు—నావలననా? నాచేతనైనంతవరకు చేసెదను.

పద్మ—నీచేత నౌ ననేగదా నీకడకు వచ్చినది?

షాపు—అట్లయిన చేసెదను. ఆ పనియేమి?

పద్మ—ముమ్మాటికి చేసెదవా?

షాపు—అటులే.

పద్మనాభరావుగారు తన సైకిలుకు కట్టుకొనివచ్చిన చెప్పులు విప్పుకొనివచ్చి "అయ్యా! ఇవి మీ షాపులో తయారుచేసిన వేనా?" అని ప్రశ్నించెను, షాపు యజమానుడు వాటి నందు కొని నిదానించి చూచి వాటిపై గల సంకేతాక్షరములను చూచి ఔనని మెల్లగా బల్కెను.

పద్మ—వీటిని కొనినవా రెవ్వరో పేరు చెప్పగలరా?

షాపు—చెప్పుదునుగాని ఆ నామమును బహు గోప్యముగా నుంచవలయును. వెల్లడి చేయకుడు.

పద్మ—వెల్లడి చేసినందువలన ప్రమాదమేమి? చెప్పులు కొన్నంతమాత్రమున పేరును దాచవలయునా? ఎంతమంది చె లు గొనుటలేదు?

షాపు—అందరు కొనుట యొకటి. వీరు కొనుట యొకటి. వీటిం గొనినవారు నాచేత నిరువదిరూపాయి లీనామువెట్టి వారి పేరు మాత్ర. మెవ్వరికిని చెప్పవద్దనిరి. అట్లుగాక వెల్లడిచేసిన చంపివైతుమని బెదరి[illegible]చిరి.

పద్మ—నా కీ చెప్పు లొకచోట దొరకినవి. పాపమెవ్వరు పారవేసికొనిరో వారికి ఁేర్చుటకు నేను వీటినిగొనిన వారి పేరడిగితిని.

షాపు—అటులైన సరే!

అని యొక రశీదుబుక్కుతీసి 10 నెంబరు రశీదుతీసి అయ్యా! దీనిని గొన్నవారు కె. నరసింహారావు కళింగనగరము.

పద్మ—అయ్యా! చెప్పులమీద 13 నెంబరు వేసితిరేమి? మీరు 10 నెంబరు రశీదు తీయుటకు కారణమేమి?

షాపు—అయ్యా! వీరు 10 నెంబరుమొదలు 19 నెంబరువరకు గల చెప్పులను గొనిరి.

పద్మ—మంచిది. సెలవు.

షాపు—చిత్తము.

వెంటనే పద్మనాభరావుగారు ఆచెప్పులను తీసికొని తనసైకిలుకు కట్టుకొని సైకిలెక్కి యింటికిపోవుచూ హంతకులు పదిమందై యుందురు.·లేకున్న ఒక్క నరసింహారావుకు పదిజోళ్ళ చెప్పులేలా? అని వితర్కించుకొనుచుండెను.

ఇంతలో నొక బాలు డొక యుత్తరము దెచ్చి అయ్యా? "దిగండి" అన పద్మనాభరావు తన సైకిలు దిగి ఆ బాలునిచే నివ్వబడిన లేఖను దీసికొని చదువుకొని "ఎవ్వరిచ్చిరి" అని చిఱునవ్వుతో ననెను. అందు కా బాలుడు "అయ్యా! ఇప్పుడే యొక మనిషి నాచేత రెం డణాలు పెట్టి [illegible] యుత్తరమును మీ కిమ్మని మిమ్ములను త్రోవలుపెట్టి [illegible]

ఆ మీదికేగెను" అని జవాబుచెప్పెను. పద్మనాభరావు మరల తన ద్విచక్రశకట మారోహించి యింటికి పోయెను.

ఇంటికిచేరి 'వాసూ! ఈ యుత్తరమును చూడుము' అని ఆయుత్తరమును వాసుదేవరావున కీయ నతడా యుత్తరమును విప్పి యిట్లు చదువ మొదలిడెను.

Dear Padmam

నీవు మమ్ములను పట్టుటకు విశ్వప్రయత్నములు చేయు చున్నావని. మాకు తెలియవచ్చినది. ఆ ప్రయత్నములు మానుము. మాతో స్నేహము చేసికొనుము. నీ పెట్టె నీ కిచ్చెదము. లేనియెడల నింక ననేక కష్టముల పాలు గాగలవు' మాతో సఖ్యము జేసకొనుట కొడంబడితివేని నీ పెట్టె నీకు కావలయునేని యీ రాత్రి షుమారు పదునొకండు గంటల కొంట రిగా యూరువెలుపలగల పాడుదేవాలయమువద్దకు రావలెను. అన్ని సంగతులు నీకప్పుడు స్పష్టముగాగలవు.

ఇట్లు నీ మేలుకోరువారు
హంతకమాల

పద్మ—వాసూ! నేనీరాత్రి వెళ్ళి వారిని వంచించి మనపెట్టె తీసుకొని వత్తును. నీవుమాత్ర మిల్లు కదలకుము.

వాసు— ఎట్లు వంచింపగలవు?

పద్మ—నీకు తరువాత చెప్పెదను

వాసు—వారిని బంధింతురా?

పద్మ—వీలైన హంతకులను బంధింతుననుకొనుము.

నాటి సాయంకాలము పెందలకడ పద్మనాభరావు భోజన ముచేసి వాసుదేవరావు నింట భద్రముగా నుండుమని చెప్పి

వెడలిపోయెను. వాసుదేవరావును భోజనముచేసి వెంటనే ఎందు కొనన గూడదు గనుక కొంచెముసేపు వాకెట పచారుచేసి పది గంటలకు లోనికేగి పండుకొనెను. పరుండిన యరగంటకు "వాసుదేవరావుగారూ! వాసుదేవరావుగారూ!" అని తలుపు తట్టుచూ ఎవ్వరో పిలిచిరి. వాసుదేవరావున కింక నిదుర సరిగా పట్టకపోవుటచే వెంటనే లేచి తలుపు తీసికొని వెలుపలకు వచ్చి 'ఎవరు వారు' యని ప్రశ్నించెను.

వ్యక్తి—అయ్యా! నేనే.

వాసు—ఓహో! నీవా వెంకటరాముడూ! ఏల యిట్లు ప్రొద్దుపోయి వచ్చితివి?

వెంక—మీబావగారు మీకొక ఉత్తర మిమ్మని, నన్ను మీయింట కావలి పండుకొమ్మని. మిమ్ములను త్వరగా పంప మన్నారు.

వాసు—ఏదీ యుత్తరము.

అని యుత్తరమును పుచ్చుకొని చదివి లోనికేగి నిక్కరుబని యను మాత్రము ధరించుకొని పిస్టలు నిక్కరు జేబులోనుంచు కొని "వెంకటరాముడూ! జాగ్రత్తగా పరుండమ"ని చెప్పి యిల్లు వెడలిపోయెను.

వెంకటరాముడొక పోలీసుభటుడు. పద్మనాభరావుగారిమెడల విశ్వాసము మెండు. నమ్మకము గలిగి వీరి యింటికి వచ్చుచూ బోవుచుండుట వలన అప్పు డప్పుడు బజారున కేగి ఏదైనా సరకులను కొనితెమ్మని డబ్బిచ్చుచుందువారు. ఈత దేమియు దానిలో కమీషను కాసపడువాడు కాడు.

మా పాఠకుల కిక పద్మనాభరావుగా రిల్లు వెడలినది మొదలేమి జరిగెనో చెప్పెదను. అప్పు డట్లు పద్మనాభరావుగారు వాసుదేవరావు నింటనుండు మని పోలీసుఠాణాకుపోయి పదిమంది పోలీసులను తీసికొని పాడు దేవాలయమునకు జోయెను. ఆలయము జేరగనే వారలను కొన్ని గజముల దూరమున దాగుకొమ్మనియు, తాను విజిలూది నప్పుడు రమ్మనియు జెప్పి తానొంటరిగా గుడివద్ద కేగెను. అత డచ్చట ఎవ్వరినిం గానక పదునైదు నిమిషముల వరకు యచ్చట నుండి హంతకులు మోసము జేసి రనుకొని మరలి భటుల వద్దకు రా బ్రయత్నించుచుండగా, నతని కొక వ్యక్తి వచ్చుచున్నట్లు కాలి యలికిడయ్యెను. ఆ యలికిడి వైపునకు నిదానించి చూచి ఎవ్వరో మగమనిషి యనుకొని పైబట్టయు చొక్కాయు లేకున్నందున పెద్దమనిషి కాడనుకొని, హంతకుడే యని కృత నిశ్చయుడయి "దొరికితివిరా దొంగా" యని యనుకొని విగులును పెద్దగా నూదెను. యమభటులవలె హరిణము కొరకు సింహము కాచుకొని యున్నట్లు కాచుకొని యున్నారు. కావున భటులు రివ్వుమని ఒక్కుమ్మడిగా యా వ్యక్తిపైబడి కాలు చేతులు బంధించిరి.

తోడనే 'బలే మేనల్లునే బంధించితివా పిచ్చిపద్మం' యని యొక కేక వినబడెను. వారు విభ్రాంతులై యాకేకవైపు పరీక్షించ ఎవ్వరినిం గానక అప్పటికి వాసుదేవరావని నమ్మక తన కరదీపిక సహాయమున యా బంధించిన వ్యక్తిమోము పరికింప నాహంతకుడు వాసుదేవరావువలె మారి పోయెను. పద్మనాభరావు వెంటనే వాసుదేవరావును బంధ విముక్తుని జేసెను.

పద్మ—వాసూ! ఇదియేమి? నీవిచటి కేలవచ్చితివి?

వాసు—మీ యుత్తరము వలన.

పద్మ—ఏమీ! నేనా! వుత్తరము వ్రాయుటయా! ఏదీ?

అని వాసుదేవరా విచ్చిన యుత్తరము నందుకొని యాతని దస్తూరివలె నుండుటచే యాశ్చర్యపడుచూ, అందరును వినునట్లు తన కరదీపిక సహాయమున నిట్లు చదివెను.

Dear Vasu!

నేను ఠాణాకు వెళ్ళితిని. అచ్చట పోలీసు లెవ్వరును లేరు. వెంకటరాము డొకడు మాత్రము గలడు. వీనివలన పని సాధ్యము కాదు. కావున వీనిని మన యింట పరుండబెట్టి నీవు పైగుడ్డయు, చొక్కాయులేక రావలెను. ఏలయన నీవును ఒక హంతకునివలెనున్న హంతకులు నిన్ను చూచిన వారిలో వాడివే యని నమ్మి నీ జోలికి రారు. లేకున్న నీకు అపాయ మేమైనా చేయుదురు. త్వరగా బయలుదేరి రావలయును.

గ్రహించవలెను

Padmanabharao

తోడనే వెంకటరాముడు వారిలో నొకడగుటవలన యది మోసపు టుత్తరమని నమ్మి హంతకుని మాయలో పడిపోయి నందున వారి తెలివి లోపమునకు చింతించుకొనుచూ నడువ సాగిరి.

పద్మ—వాసూ! ఈ యుత్తరము నీ కెవ్వరిచ్చిరి?

వాసు—మామా! వాడి చమత్కారము కానోపును. దురాత్ముడు నేనే వెంకటరాముడనని బొంకియాతని కంఠస్వరమువలెనే మాటలాడ నిదురకండ్లచే నిజమని నమ్మితిని.

పద్మ—పోనిమ్ము మనిషినైనను గుర్తింపలేదా ?

వాసు—వారు వెలుగువద్దకు వచ్చినగదా గుర్తించుట! చీకటిలో గుర్తించుటకు నా కన్ను పేమైన పిల్లికన్నులనుకొంటివా !

పద్మ—వాసూ! నిన్ను భటులు బంధింప నుద్యుక్తులై యున్నప్పుడు నేను వాసుదేవరావు నన్న నిన్ను బంధింపరు గదా ?

వాసు—నేను మెల్లగా పరధ్యానముతో వచ్చుచుంటిని. నీవు పెద్దగా బిగులూదుట వలనను, వారు పదిమందియు పరుగిడుచూ నా వైపుకు వచ్చుచుండుట వలనను నీవు రాలేవని వారు హంతకులని తలచి ధైర్యము చెడి స్మృతి తప్పినది. 'మేనయల్లునే బంధించితివా'' యని విన్నప్పుడు నన్ను బంధించినది నీవేయని ధైర్యము తెచ్చుకొని నేను 'వాసుదేవరావు' నని చెప్పకమున్నే నన్ను బంధవిముక్తుని గావించితివి.

పద్మ—ఇంటివద్ద అమవారిగతి ఏమైనదో పోవుదము పద. అని యనుకొనుచూ బోవుచుండిరి.

7 విపుల నేత్రుకపొప్పు

నాటి రాత్రి మబ్బుపట్టి గాడాంధకార బంధురముగా నుండెను. చిమ్మటలు కీచుమని ధ్వనిచేయుచుండెను. మధ్య మధ్య మేఘములలోనుండి మెరపులు మెరయుచుండెను. చెట్లమీది పక్షులు కలకలధ్వనులు చేయుచుండెను. గుడ్లగూబలు గబ్బిలములు మొదలగు నిశాటనపక్షులు మాత్రము ఎగురుచూ రమమేతకై పోవుచుండెను.

వీ రేదియో మాట్లాడుకొనుచూ మధ్య మధ్య నిశ్శబ్దముగా నడచుచుండ వీరి కట్టెదుటనుండి యొక వ్యక్తి యొక బరువును వీపుపై వైచుకొని పోవుచున్నట్లు కాన్పింప, వారాగి నిదానించి చూచి "వాసూ! మీరీ వ్యక్తిని తప్పించు కొని పొండు. నే నీవ్యక్తి ఎవ్వరో ఎచటి కరుగునో కనుగొని వచ్చెదను'' అని వారల బంపి పద్మనాభరా వా వ్యక్తిని వెంబ డించెను. మధ్యమధ్య గల్గు మెరపుల సహాయమున ఆ బరు వొక స్త్రీ శరీరమని పద్మనాభుడు తలచెను. మధ్యమధ్య ఆ వ్యక్తి వెనుకకు తిరిగి చూచుచుండుటచే గాబోలు ఆ వ్యక్తి కనులబడకుండా చెట్లచాటున డాగుచూ బోవుచుండెను. అట్లా వ్యక్తి కొంతదూరము పోయి యొక అడవి ప్రవేశించెను. అసలే అమావాస్య ఆదినమగుటచేతను పైగా మబ్బు పట్టుటవలనను చూచువారలకు ముప్పది అమావాస్య లేకమై ఆ యడవియందు దాగుడుమూత లాడుచున్నవో అనునంత అంధకారబంధుర మయ్యెను. కాని దైవానుగ్రహమువలన కలుగు మెరపులచే పద్మనాభరావుగా రావ్యక్తిని వెంబడించుచునే యుండెను. అడవి మృగముల కూతలచేతను, పెనుబాముల యొక్క భూత్కారరవములచేతను పద్మనాభరావుగారు భయ మందు చుండిరి గాని అట్టి సమయమున భయమందిన లాభము లేదని నిశ్చయించుకొని వెంబడించుచునే యుండెను. ఇట్లు కొంత సేపటికి వా రడవిదాటి యెడారి ప్రవేశించిరి. పద్మనాభరావును భయమందక ఆవ్యక్తిని వెంబడించుచునే యుండెను. అట్లు కొంతసే పా యెడారిలో నడచి చివర కొక కొండవద్దకు చేరిరి.

ఆవ్యక్తి తన వీపుపైనున్న బరువును క్రిందదింపి అచట గల యొక తీగను చూతమని యొక రాతిచాటున దాగి పరీక్షించు చుండెను. అట్లావ్యక్తి తీగ లాగగనే పూర్వము కొండవలె నున్న యాప్రదేశము గుహవలె మారిపోయెను. మరల ఆవ్యక్తి బరువును వీపుపై వైచుకొని గుహలోనికేగెను. లోడనే ఆ గుహ కొండవలె మారిపోయెను.

పద్మనాభరావు వీవలకు వచ్చి లోన ఏమి జరుగునో యాల కించుదమని తలచి తన చెవిని గుహ కానించి కొంత అస్పష్ట సంభాషణ యిట్లు వినెను.

ఒకడు—మౌలీ!—వలలో—పద్మ—రావు?

మౌలి—తమ—వల—వేయుటయు—గూడానా?

ఒక—పద్మ—మరది—దొంగా బంధించెనా?

రెండ—నా—పుబ్బ—నవ్వు—

పెద్దనవ్వు వినబడెను. "బరే! బరే!" అను మాటలు మాత్ర మెంత చెవిటివానికైనను వినబడక మానవు. మరల,

ఒక—వాసుదే—వెంకటరాము—నమ్మెనా?

మౌలీ—మానుగోం—పలుక—నమ్మరుం—?

ఒక—పిల్ల—పూట—భాషించెద—?

మౌలీ—ఇపు—తొందర—వచ్చినది?

ఒక—సరే!—పోవుదము—ను.

పద్మనాభరావు "పోవుదము"ను మాట వినగనే వారలు వెలుపలకు వత్తురని తలచి నొక రాతిచాటున దాగి గుహవైపుకు పరిశీలించు చుండెను.

తోడనే నలుగురు పురుషులు వెలుపలికివచ్చి "వెళ్ళు చున్నాము. పిల్లజాగ్రత" అని కేకవేసి లోనివారికి చెప్పునట్లుగా చెప్పి పోయిరి.

పద్మనాభరావు లోపల మనుష్యులు గలరని తలచి లోని కేగుట కది సమయము గాదని గృహోన్ముఖుడై పోవుచూ "ఏమి! పిల్ల జాగ్రత్త యను చున్నారు వాసును నమ్మించి యిల్లు వెడల జేసినాడు. ఈ పిల్ల మన విమల గాదు గదా? లేకున్న మన యింట ఏల పండుకొనును? ఒట్టిమాట. పిల్లతో వారికేమి పనిగలదు. వారిని బట్టుటకు ప్రయత్నములు నేను జేయుచున్నాను గదా: పిల్ల ఏమిచేసినది? ఏమో! నన్ను కష్ట పెట్టుటకు చేయగూడదా?" అని పరి పరి విధముల దలచుచూ విమల తస్కరింపబడి నందులకు విచారించుచూ మధ్య మధ్య విమలగాదని ధైర్యము తెచ్చుకొనుచూ యింటికి నడువ సాగెను.

రెండు గంటలు నడచు సరికి వారిల్లెదు రాయెను. తోడనే యింటిలోపలి కరుగు సరికి భార్యయు, వాసును "ఇంకే మున్నది. హంతకులు మన కొంప ముంచినారు." అని ఏడువ సాగిరి. ఆ రోదన వినుసరికి పద్మనాభరావుగారి కిదివరకు గల అను మాన పిశాచము వదలి దృఢపిశాచ మావహించెను. ఏమిచేయ గలడు? తానుగూడ దుఃఖించిన వారపరిమితముగా దుఃఖింతు రని తనను పొర్లుకొని వచ్చుచున్న దుఃఖము నాపుకొని వారలకు ధైర్యవచనంబులు చెప్పుచూ మధ్య మధ్య "విధి నెవ్వరు తప్పింప లేర" నుచూ యూరకుండిరి. ఇట్లు రోదనలతో తెల్ల వారినది.

పాఠకమహాశయులారా! విమల పద్మనాభరావుగారి కుమార్తె యని మీ రెరుగుదురు. ఈమెకు పదునాలుగు సంవత్సరముల ప్రాయ మగుటచే యింకను వ్యక్తురాలు గాలేదు. పద్మనాభ రావు గారికి వ్యక్తురాలయిన రెండు సంవత్సరములకు పెండ్లి చేయవలయునని యూహ. వారియూహ ఎట్లు విఘ్న మైనదో చూచితిరా! వ్యక్తురాలయిన పిదప యీ కాలములో బ్రాహ్మణ బాలికలకు పరిణయ మొనరించిన దోసమంద్రు గదా! పద్మనాభరావుగా రీ దోసమున కెట్లు లోబడుదురో? అని మీకు సందేహముగా నుండవచ్చును. మన కథా కాలమున యీ పట్టింపు లేమియు లేవు. ఎవరి యిష్టానుసారముగా వారు చేయు చుండిరి. తరచుగ నక్కడక్కడ బాల్యవివాహములు గూడా జేయుచుండిరి. కొందరు దేశోద్ధారకులు సహిత మింటికి బోగానే వారి తల్లి "నాయనా! నే నిక చాలా కాలము బ్రతుకను" ననుచూ వారి రెండు మూడేండ్ల కుమార్తెకు తాను కన్ను లారా చూచునట్లు పెండ్లి చేయుమని వేఢుకొనును. అందులకు వారు పూర్వము రాముడు విధిగల్గి పితృవాక్య పరిపాలన మొనరించినట్లుగా వీరు విధిలేక మాతృవాక్య పరిపాలన మొన రింతురు.

కావుననో పాఠకులారా! అతిబాల్య వివాహములవలన అనేక కష్టము లున్నవని జనులకు బోధించి మీరునూ వెనుకటి వారివలెగాక నిజమయిన దేశోద్ధారకులు గండు. ఇక మనము కథలోని కేగుదము.

42 దొంగల్లగ్రామ్మక్కిడు
గుఱ్ఱపు బండి

నాటి యుదయమున పద్మనాభరావుగారు కాలోచిత కృత్యములు నిర్వర్తించుకొనిన పిదప తమ ద్విచక్రశకటముపై ఠాణాకు బోవుచూ త్రోవనకలియు స్నేహితులతో మాట్లాడుచూ యరగంటయగుసరికి ఠాణా జేరిరి. అప్పటి కింకను యినస్పెక్టరుగారు రానందున యొక కుర్చీపై నాసీనులై యటగల వార్తాపత్రికను చదువుకొనుచుండిరి. అయిదునిముషము లగుసరికి యినస్పెక్టరు రాగా 'గుడ్ మార్నింగుసార్' యని పద్మనాభరావుగారు నిలువబడ, యాయనయూ ప్రతిక్రియ యొనరించి యిరువురుం గలసి యాసీనులైరి.

ఇన—ఏమండీ! పద్మనాభరావుగారూ! విశేషములు.

పద్మ—విశేషములకు లెక్కయేలేదు.

ఇన—'ఏమి! ఏమి!' యని త్వరితముగా బల్కిరి.

పద్మ—నేను తమ దర్శనము చేసికొని మూడుదినములైనదిగదా!

ఇన—నిశ్చయము.

పద్మ—నాయాస్తికి సంబంధించిన కాగితములు హంతకుల వలన తస్కరింపబడినవని మీ కిదివరకే మనవిచేసికొనియుంటిని గదా!

ఇన—తదుపరి ఏమిజరిగినది!

పద్మ—నాడు మీయొద్ద సెలవుగైకొని లేవదుపర్యవసానమునకు పోయి యింటికి వెళ్ళుచుండ నాకొక యుత్తరము నొక బాలునిచే నివ్వబడెను. దానిని జదువుకొని యింటికరిగి

యుత్తరము ప్రకారమచ్చటికి పోయియుంటిని. నేను వెళ్ళగనే మరల నింకొక యుత్తరము మా వాసుదేవరావును నమ్మించి నాకడకు వచ్చునట్లు బంపెను. 'దావమరదినే బంధించితివా' యని యొక పెద్దకేక వినబడెను. చెప్పుటకు సిగ్గుగా నున్నది.

ఇన—ఏవీ ! యుత్తరములు.

పద్మ—ఇవిగో. చిత్తగించగోరుచున్నాను.

అని తన చొక్కాజేబులోనున్న రెండు యుత్తరములను యినస్పెక్టరుగారి కివ్వ యాతడా యుత్తరముల జదువుకొని.

ఇన—అయ్యా ! మీ రెవ్వరో బహు నేర్పరులైన దొంగల వలె కన్పట్టుచున్నారు.

పద్మ—తదుపరి మరల యింటికి వచ్చుచుండగా నాకొక వ్యక్తి యొక బరువు మోసికొని పోవునట్లు కాన్పించిన వానిని వెంబడించ యా బరువు నా తనయ యయ్యెను.

ఇన—ఆ ! నీతనయయే ! విచారము ! విచారము !

పద్మ—విచారించిన ప్రయోజనము లేదు.

అని జరిగిన వృత్తాంతమంతయు పద్మనాభరావుగారినస్పెక్టరుగారికి చెప్పుచుండునంతలో నొక పేనాదివాడు యినస్పెక్టరు గారి కడకువచ్చి "అయ్యా ! దండాలండి" యని యొక ఉత్తరమును తీసి యాయన కివ్వ నతడా యుత్తరమును జదువుకొని "సరే వెళ్ళరా" యన నా మనిషి వారి వెనుకగల గోడప్రక్కన దేహమంతయు ముసుకు బెట్టుకొని నిద్రించుచుండెను గాని యించుక కదలుట మెదలుట లేదు.

ఇన—విన్నారా ! మన సూపర్నెంటుగారు యీ వేళకు నాల్గుదినములకు వత్తురట. జాగ్రత్తగా యుండుమని వారిల్లకు వ్రాసియున్నాడు.

పద్మ—ఎవరు వ్రాసినది? మన రామకృష్ణరావేనా ?

ఇన—కాక మన కాపు లిం కెవ్వరుగలరు ?

పద్మ—రికార్డంతయు సరిగా నున్నదా ?

ఇన—చక్కగనే యున్నది గాని. మీ విమలను పెచ్చుట కేయుపాయము జేసితిరి !

పద్మ—మన మీవేళ సాయంత్ర మొక ప్రదేశమున కేగ వలయును. మిమ్ములను గూడ వెంటబెట్టుకొని వెళ్ళవలయును గనుక మీరును వచ్చుటకు ప్రార్థించుచున్నాను.

ఇన—సరే! అటులే వచ్చెదను. ఎన్నిగంటలకు ?

పద్మ—సుమారు మూడుగంటలకు బయలుదేర వలయును.

ఇన—ఎచ్చటికి? ఏమిపని ?

పద్మ—ఆ సంగతంతయు మీకు దారిలో చెప్పగలను. గోడ లకు చెవులుండునను సామెతగా వెలుపల నెవరికైనను విన బడును.

ఇన—మంచిది.

అని యిరువురును లేచి గృహోన్ముఖులై యిల్లు చేరిరి. అప్పటికి పదిగంటలయ్యెను. మధ్యాహ్నము రెండు గంటలకే పద్మనాభరావుగారు పయనమై యినస్పెక్టరుగారి యింటికి వచ్చి వారిని బిలుచుకొని బజారునకు పోయిరి.

ఇన—అయ్యో! ఎచ్చటికో వెళ్ళవమంటిరే! బజారున కేనా ?

పద్మ—కాదు. మన మొక గుఱ్ఱపుబండి కుదుర్చుకొన వలయును.

ఇన—ఎప్పటికో చెప్పుదురా?

పద్మ—ఇపుడే మీకు తెలియగలదు.

అని అనుకొనుచుండ నొక మహమ్మదీయుడు వచ్చెను.

మహ—అయ్యా మహరాజ్ బండికావాలా?

పద్మ—నీ దేమి బండి!

మహ—మీ కే బండి కావాలంటే ఆ బండి తయ్యార్ చేస్తాన్.

పద్మ—గుఱ్ఱపుబండి కావలయును.

మహ—ఎచ్చటికి?

పద్మ—కొండకు.

మహ—ఏ మిచ్చెదరు?

పద్మ—నీ వడుగరాదా.

మహ—ఒక రూపాయ్ యిప్పించ గలరా!

పద్మ—సరే కట్టుకొని రమ్ము.

అన అయిదు నిమిషముల కా మహమ్మదీయు డొక గుఱ్ఱపు బండితో ప్రవేశించి యచట నిలిపి "అయ్యా! ఎక్కండి పోదాం అన యిరువురును బండి నెక్కిరి. బండి తోల నారంభించెను.

పద్మ—సాహేబూ! గుఱ్ఱము చిక్కిపోయి యున్న బాగుగా పరుగెత్త గలదా?

సాహే—అయ్యా! పరుగెత్తు విషయములో దీని తరువ మన బస్తీలో గుఱ్ఱము లన్నియు. ఇప్పుడు క్షణములో రామా!

బండి రెండు మూడు ఫర్లాంగులు వడిగా పరుగెత్తెను. తదుపరి ఏనుగు పరుగెత్తు నంత మహావేగము పరుగెత్తుచుం డెను. ఆ వేగము యాతని తోలుట యందుగల మహాత్మ్యమో లేక యా గుఱ్ఱమునకు గల బలమో తెలియదు.

పద్మ—ఏమీ; పరుగెత్తుటలేదు. సాహెబూ!

సాహె—అయ్యా! దీనికి దారి క్రొత్తచేసినది. యీ దారిన వచ్చి పది దినము లయినది. అప్పటి నుండియు ఎప్పుడు రాలేదు యీ దారిని. అని పెద్దదెబ్బ కొరడ్యామీద కొట్టగనే దున్నపోతు కున్నంత బెదరుంటుటచే యీ గుఱ్ఱము బెదరి కాబోలు మధ్య మధ్య వెనుకకు నడచుచూ, తనగుగం వెనుకకు నడచు చాకచక్యమును వెల్లడిచేయు చుండెను.

ఇన—అయ్యా! ఎచ్చటికి మనము పోవుట?

పద్మ—హంతకుల రహస్య భవనమునకు

ఇన—ఏమీ? హంతకుల భవనము మీ రెట్లు కను గొంటిరి.

పద్మ—రాత్రి నేను మా విమల నెత్తుక పోవుచున్న వ్యక్తిని వెంబడించి యాతను గుహ దూరుచుండ యొక దాతిచాటున దాగి రీక్షించితిని.

ఇన—ఇపుడే మీ విమలను వెంటబెట్టుకొని వత్తురా?

పద్మ—వీలు ప్రకారము చూతము.

ఒక గంట యగుసరికి వారు కొండ చేరిరి. అచట దిగి నాభదాపున కు కొండ ప్రదేశ మంతయు వెదకు చుండిరి. వారికి క్రిందటి రాత్రి చూచిన తీగెకట్టడను గాన్పించ

నందున బండమీద వచ్చుటవలన త్రోవతప్పితి మనియు మరల తా నొంటరిగా నాటి రాత్రియే కాలిత్రోవన రావలయు నని కృతనిశ్చయుడై యినస్పెక్టరు గారికి చెప్పక యూరకుండి: మరం సాహేబుచే బండి కట్టించుకొని యింటికి బయనమై పోవుచుండిరి. మరలగనే గుఱ్ఱము యింటిత్రోవ బట్టినందున దాణా తిందుమన్న సంభ్రమముచేగాబోలు యూహా మేహాముల మీద బోవుచుండెను.

ఇన—ఏమండీ! ఎక్కడ హంతకుల భవనము చూపింప రైతిరి?

పద్మ—అయ్యా! రాత్రి చీకటిలో చూచితిని. ఇపుడు గుర్తు లేక పోయెను.

ఇన—అయిన మీ విమలను తెచ్చుటెట్లు?

పద్మ—వారితో సంధి చేసికొందును.

ఇన—ఏమీ! మీ సంగ తింతేనా? సాధింపలేనా?

పద్మ—మీ రేమందురో యని అంటిని. నా మేన ప్రాణము లున్నంత వరకు సాధింతునుగాని విడుతునా!

9 గుహ

నాటి రాత్రియె పద్మనాభరావుగారు పెందలకడ భోజన మాచరించుకొని యినస్పెక్టరుగారి యింటికి వెళ్ళి కొన్ని రహస్య మయిన సంగతులు మాట్లాడి "వచ్చిన కష్టములు రానే వచ్చి నవి. ఇక హంతకులను విడువగూడదు" అని యిరువు రను కొని మరల యింటికి వచ్చి వాసుదేవరావుతో ఎటువంటి యుక్త

రముల కైనను యిల్లు కదలవలదని చెప్పి తా నొంటరిగా సాయుధుడై మున్ను పోయిన కొండ గుహవైపుకు పయనమై పోయెను.

తాను పూర్వము వచ్చిన దారిని మరువక యా దారిని బట్టి పోవుచు రెండు గంట లగునరికి గుహ చేరెను. తన చెవిని గుహ వయిపుకు త్రిప్పి లోన నేమైనా వినబడు నేమో యని యాల కించుచుండెను. ఏమియూ వినుపింపలేదు గాని యొక వ్యక్తి భగవంతుని నిందించుచు మధ్య మధ్య తనకు గలిగిన కష్టము లను నివర్తి చేయుమని ప్రార్థించుచుండెను. ఆ కంఠధ్వని యొక స్త్రీదై యుండవచ్చు నని పద్మనాభుడు తలంచెను. లోన హంతకుల మాటలు వినబడక పోవుటచే హంతకులు లోన లేరనుకొనెను. తోడనే మున్ను హంతకులలో నొకడు లాగిన తీగను తానునూ నాల్గయిదు గజములు లాగికొని పోయెను. ఒక పెద్ద గుహ వానికి గనుపడెను. తోడనే పద్మనాభరావు తన కరదీసిక సహాయమున లోని కేగెను. మరల నా తలుపులు మూయబడెను.

ఆ గుహయం దయిదారు గదులు గలవు. అందొక గది యందు తొలుత పద్మనాభు డే స్త్రీ మాటలు వినెనో యా స్త్రీ యే యుండెను. ఒక హాలు గలదు. ఆ హాలు నందు మధ్య యొక మేజాబల్ల వేయబడి యుండెను. దాని పయినను ప్రక్కల యందంతయు మైనపుగుడ్డచే మూయబడియుండెను. దానియం దొక పెద్ద పడకకుర్చీయు చుట్టును కూర్చొను కుర్చీలు తొమ్మిది గలవు. అం దొక గ్యాసులైటు టధికప్రకాశముగా వెలుగు

చుండెను. స్త్రీయున్న గది తప్ప తక్కిన గదులన్నియు వీగములు వైచియుండెను. హాలంతయు కలయవెదకెను. వానికేమియు నగపడలేదు. తోడనే యాస్త్రీయున్న గదివద్దకేగి నిలువబడెను. ఆస్త్రీ యథాట్టున పద్మనాభరావును చూచి.

స్త్రీ—దుర్మార్గుడా! మరల వచ్చితివా?

పద్మ—అమ్మా! నేను దుర్మార్గుడనుగాను సన్మార్గుడనే.

ఆస్త్రీ యాతని నఖశిఖపర్యంతము నిదానించి చూచి హంతకుడు గాడని తలచి,

స్త్రీ—అయ్యా! మీరెవ్వరు? ఈ హంతకుల గుహకేల వచ్చితిరి?

పద్మ—అమ్మా! నేనొక పత్తేదారుడను. విధివశమున నిటకు వచ్చితిని.

స్త్రీ—హంతకులు మిమ్ము బంధించుకొని వచ్చిరా!

పద్మ—లేదు. నా కుమార్తెనే బంధించుకొని వచ్చిరి.

స్త్రీ—అయ్యా! మీవృత్తాంతము సంగ్రహముగా వినగోరుచున్నాను. వినిపించెదరా?

పద్మ అటులనే వినుము. వేపేరినందు కేశవరావుగారి కొమార్తెను తస్కరించుకొని పోయిరి. కేశవరావుగారాయన కూతురును తెచ్చి యిచ్చినవారికి రెండువేల రూప్యములు బహుమతిగా నిత్తుననెను. అట్టి వాగ్దానము చేసినందున యాకేసునందు నేను పనిచేయుచున్నానని విని యాహంతకులు నిన్నరేయి నా కొమార్తెను తస్కరించుకొని వచ్చిరి.

ఆ మాటలు వినగనే యా స్త్రీ మొగము కమలమువలె వికసింపజేసి "అయ్యా! కేశవరావుగారును ఆయన భార్యయు

సుఖులై యున్నారా ?" అని ప్రశ్నించెను. పద్మనాభరావు త
యూచి "అమ్మా! మీరు వారినెటుల యెరుగుదురు" అ
మరల ప్రశ్నింప అందుకు,

స్త్రీ—అయ్యా : వారు నా తల్లిదండ్రులే.

పద్మ—నీవేనా ! శ్రీలక్ష్మివి ?

అని యాశ్చర్యమున నట్టె చూచుచుండెను.

స్త్రీ—అయ్యా! నిన్న నొక బాలికను సుమారు పదమూ
సంవత్సరముల ప్రాయము గలదానిని బంధించుకొని యిట
తీసికొని వచ్చిరి. నేడు మీరిక యొక గంటకు వత్తురన వా
బాలికను దీసికొని పోయిరి. అందు హంతకుల నాయకుడై
నరశింహరావు "నాల్గువేలకు తక్కువ అమ్మవద్దు" అ
చెప్పెను. మీరు చెప్పినమాటల బట్టిచూడ యా యమ్ము
బోవనున్న బాలిక మీ తనయ యని నాకు తోచుచున్న
అయ్యా! మీ పేరు తెల్పుదురా ?

పద్మ—నా నామధేయము పద్మనాభరావందురు.

స్త్రీ—అయ్యా! నిశ్చయముగా మీతనయయే. నిన్న ప
లంతయు నాన్నా! పద్మనాభరావూ! అని యేడ్చుచు
యున్నది.

పద్మనాభరావుకు తనకుమారిత యెంతవిలపించెనో యన
కొని పొరలి వచ్చిన దుఃఖము నణచుకొని "అమ్మా! వే
వచ్చెదనని యచ్చోటువిడిచి తలుపువద్దకువచ్చి తలుపుతీ
ప్రయత్నించెనుగాని అది తెరువబడదయ్యె. లోపలనుండి తీ
టకుకూడా నొకవిధము గలదు గాబోలనుకొని నత దెప్ప

గల యినుపకడ్డిని పదిసార్లు గుండ్రముగా త్రిప్ప నా తలుపు తెరువబడియెను. అందరును వెలుపలకు నడచిరి. మరల యా తలుపు ఆశ్చర్యము తోపచేయునట్లు అన్యసహాయము లేకయే మూయబడెను.

పద్మనాభరావు గుండె నిబ్బరించుకొని యా గుడ్డలో నుండి వెలువడి మరల యాస్త్రీయున్న గదివద్దకు వచ్చి నిలువబడెను.

లక్ష్మి—అయ్యో! మరల వచ్చితిరేమి?

పద్మ—మరల రాలేదు. నే నింతవరకు నిచ్చటనే యుంటిని.

లక్ష్మి - హంతకులు మిమ్ము చూడలేదా?

పద్మ—మేజాగుడ్డలో దూరితిని.

లక్ష్మి—అయ్యో! చూచితిరా హంతకులు నన్నెట్లు బాధించుచున్నారో?

పద్మ—చూచితిని. నీవు ప్రాణత్యాగము చేసికొనకుము. నీకు త్వరలో విముక్తి కలుగును.

లక్ష్మి—నన్నిప్పుడు విముక్తిచేయలేరా? ఈ సమయమున యాటంకపరుచువా రెవ్వరును లేరుగదా!

పద్మ—లేరనుకొనుము. నిన్నిప్పుడు గొనిపోయిన మరల రేపు రారా? కావున వారినందరిని పుటముపెట్టుట యవశ్యము.

అని కొన్ని రహస్యములను చెవిలోచెప్పి యా చోటువీడి తలుపువద్దకు వచ్చి ఒక పర్యాయము తీయు నుపాయము నేర్చినాడు గావున తలుపు నవలీలగా తెరచుకొని వెలుపల ప్రవేశం

చెను. అప్పటికి తన రిష్టువాచిలో నాలుగు గంట లయ్యెను. తిన్నగా యింటిత్రోవబట్టి పోవుచుండెను. రెండు గంటలు ప్రయాణము చేయుసరికి యిల్లుచేరి పండుకొనెను. నాటిరాత్రి యంతయు నిద్ర లేకపోవుటచే నుదయము తొమ్మిది గంటలకు లేచి కాలకృత్యములు దీర్చుకొనెను.

10 శంకరరావు మరణము

రామనగరములో పదునెనిమిది సంవత్సరములు ప్రాయము గల బాలుడొకడు శంకరరావింటికి వచ్చి తలుపు వేసియున్నం దున తలుపుతట్టుచు 'శంకరం! శంకరం!' అని కేకవేయలోపల నుండి 'మాధవం! వచ్చుచున్నాను' అని యొక యిరువది ఏండ్లీ డుగల వ్యక్తి తలుపులను తెరచుకొని వెలుపలకు వచ్చెను.

మాధ—శంకరం! ఎప్పుడూ యింటిలోపల నుండెద వేమోయీ? వెలుపలకు రారాదా?

శంక—ఏమో నే నొంటరిగా వచ్చుటకు సిగ్గుగా నుండును.

మాధ—నీ వాడుపిల్లవా సిగ్గవుటకు? ఆడుపిల్లవా ఏమి! కొంపతీసి చెప్పు తగినవరుని విచారిస్తా.

శంక—నీ హాస్యమున కేంగాని నే నాడుపిల్లనయిన నిన్ను చేసికొనక మానుదునా! నాస్వభావ మది. మొదటినుండియు నొంటరిగా వచ్చు నలవాటులేదు.

మాధ—కొంపగూల్చి నాకేపెట్టితివా ఏసరు? ఇప్పుడు నే నున్నాగా! షికారుకు పోవుదమా?

శంక—ఇప్పుడు నాలుగుగంటలైనది. కొంచెమెండ తీక్ష్ణముగా యున్నది. చల్లబడినిమ్ము. కొంచెము నిదానించుము. లోనికేగుదము రమ్ము.

మాధ—లోనికెందులకు? బజారులో కొంచెము పనిగలదు. అచటికేగి మరల యరగంటలో వచ్చెదను. నీవు సిద్ధముగా నుండుము.

శం—నీతో కొంచెము పనియున్నదిరా!

అని యతని బలవంతముగాఁ జేయిపట్టుకొని లోనికి దీసికొనిపోయి తన గదియందు నొక కుర్చీపై కూర్చుండబెట్టి లోనికేగి యొక పళ్ళెరమున యల్పాహారమును బెట్టుకొని కాఫీ త్రాగుట వలన జబ్బుగలదని తెలియును గావున నొక గ్లాసుతో ఆవుపాలను పంచదార నుంచుకొని యవి వేడిపాలగుటచే చల్లార్చుకొనుటకు మరియొక గ్లాసును తీసికొనివచ్చి మాధవంముందర బెట్టెను.

మా—శంకం! నీకేమైనను పిచ్చిపట్టినదా! "రోజా చచ్చేది వాడి కెవరేడుస్తారు" అన్నట్లు ప్రతిదినము వచ్చెడి వానికి నాకెందుకీ టిపిను! ఇప్పటి కెన్ని పర్యాయములైనది?

శం—నేనెప్పుడైనను మీ యింటికి వచ్చిన నాకు టిఫెను యివ్వవద్దులే!

మా—నే నట్లనిన వీ విట్లందువా!

శం—రేపటినుంచి యివ్వను. ఈ రోజునకు మాత్రము తీసికొనుము.

మా—నీ వే రోజున కా రోజే యనుచుందువు.

అని తప్పని సరిగా తినుచుండెను. వాని యెదుట శంకరం గూడా నొక ప్లేటుతో యీ అల్పాహారమును దెచ్చుకొని తినుచూ నిరువురు మాట్లాడుచూ నవ్వుచుండిరి.

ఆహా ! చూచితిరా ! వారిరువుర స్నేహాలత లెట్లు లల్లిబిల్లిగా నల్లుకొని యున్నవో! ఇక్కాలముననో ఎవరైనను కాఫీ హోటలుకు పోవుచున్నప్పుడు దారిలో వాని ప్రాణమిత్రుడు సహితము కలసికొనిన వానితో మాటలాడుచుండగనే "నీ డెక్కడ నాకు దాపరించినాడురా" అను మంత్రమును జపించుచు మనుజుల సందడిలో యంతర్ధానమగుచు కాఫీ హోటలులో ప్రత్యక్ష మగుచుండును, దీనింబట్టి చూడ నిక్కాలమున మనుజులు ధనమే పావనముగా చూచుకొనుచున్నా రనుకొనవలయును.

చదువరులారా ! మీకు మాధవరావు చరిత్ర కొంత వినుపింతును. మాధవరా నొక లక్షాధికారి కొమారుడు, వీడును శంకరరావును నొక యేడా దించుమించు ప్రాయమువారు. ఇరువురును యఫ్. ఏ. మొదటి భాగము పూర్తిచేసి ద్వితీయభాగము జదువుచుండిరి. వీ రిరువురు కళింగనగరం కాలేజీలో చదువుచు హోస్టలులో భోజనము చేయుచుండిరి. మాధవరావు డాపసికూడా. దుర్గుణము లేని చెంత గావలయునని వచ్చినను దొరకవు. ఇరువు రన్నిటియందు జతగానుండుటచే నిరువురును యింటికి వచ్చిరి శంకరరావు మాధవరావింటికి పోయినను కడు మరియాదలం బొందువాడు.

వారట్లు టిఫెను పూర్తిచేయుసరికి 4—30 నిముసములయ్యెను. ప్రభాకరుడు కొంచెము శాంతించెను. ఇరువును విలాసదండముల

నూగులాడించుకొనుచు ఊరవెలుపల గల చెఱువుగట్టుమీదికి పోవుచుండిరి. వీరికి క్రాపింగు పెట్టుటయందుగాని, సిగరెట్లు కాల్చుట యందుగాని మొదలగు నవనాగరికతా వ్యవహారముల యందు ద్వేషముహెచ్చు. అట్లు గట్టుమీదనుచేరి ఇసుక సవరించుకొని పైబట్టలను యానవరించిన నేలపై వేసి బడుండి స్కూలు సంగతులను కూర్చియు తెలివితక్కువ గల విద్యార్థులు చేయు కాపీలను గురించియు, అమాయకులైన ఉపాధ్యాయులను పిల్లలు చెవులుపట్టుకొని అడించుటను గురించియు మొదలుగా గల సంగతులను చెప్పుకొనుచు నవ్వుచుండిరి. ఇట్లు అరగంట గడచెను. తరువాత శంకర్రావునకు సంగీతమునందు కొలది ప్రవేశ మున్నందున మాధవరావేదైన బద్యము పాడుమని తొందరపెట్ట, శంకర్రావు కొన్ని జ్ఞానకీర్తనలను. సాంగ్సును పాడి "ఇక పోవుదము" ని అనువు రనుకొని పయనమై వచ్చుచు దారిలో,

మా—మనయూ నేటిరాత్రి డ్రామావేయుదురట. మనము పోవుదమా?

శం—ఏదీ నోటీసు!

అని మాధవరావుచే నివ్వబడిన యొక కాగితము నందుకొని ఇట్లు చదువనారంభించెను.

మంచి కారుణము! మించిపోవును!!

మ. రా. రా. శ్రీ వేదము వెంకటరాయశాస్త్రిగారిచే
రచియింపబడిన

ప్రతాపరుద్రీయము

ఆదివారము రాత్రి 20—5—28 తేదీని
10 గంటలు మొదలు 2 గంటలవరకు

శ్రీ గౌరీశంకర్ సమాజమువారిచే ప్రదర్శింపబడును.

యుగంధరుడు— యస్. గోవిందరాజులు
పేరిగాడు—బి. అనంతాచారి
చెకుముకి—బి. యల్. శర్మ
ప్రతాపరుద్రుడు—యస్. బి. గుప్త

టిక్కెట్లు

రిజర్వుడు రు 3—0—0 1 వ క్లాసు 2—0—0
2 వ క్లాసు 1—0—0 3 వ క్లాసు 0—8—0
స్త్రీలకు 1—0—0 0—8—0

షరా:—కంపెనీరూల్సుకు వ్యతిరేకముగా నడువకూడదు. సమయానుకూలముగా రేట్లు హెచ్చింపబడును.

మేనేజింగు కమిటీ
M. A. RAMIAH

ఓహో! కళింగనగరమువారేనే! అట్లయిన సుప్రసిద్ధ నటకులే! అటులనే పోవుదము.

మా—శంకరం! సీట్లు రిజర్వు చేయించుకొను సమయము మించిపోయినది. ఇవిగో నాల్గు రూపాయలు. రెండు టిక్కెట్లు తీసుకో?

శం—నావద్ద డబ్బు లేదనుకొంటివా?

మా—లేదని నేనంటినా? నావద్ద నున్నవిగా! తిరిగి రేపు నీరెండు రూపాయ లియివ్వవచ్చునులే.

అని నాల్గు రూపాయలు శంకరరావు చేతిలో పెట్టి బజారులో యిరువురు కలసి టిక్కెట్లు కొని చెరియొకటి తీసికొని "త్వరగా రమ్ము" అని యొకరి కొకరు చెప్పుకొని ఎవరి యిండ్లకు వా రేగిరి.

రాత్రి 9 గంట లగుసరికి మాధవరావు భోజనము చేసుకొని శంకరరావు యింటికివచ్చి వెలుపలనుండి "శంకరం" అని పిలువ అతను రాగా ఇరువురుం గలసి డ్రామా పెండాలు వద్దకు నేగిరి. పెండాలు వద్దనుంచి పాటకులచే బ్యాండు ఊరంతయు మారుమ్రోగునట్లు వాయించబడు చుండెను. శంకర మాధవు లిరువురు అదివరకే టిక్కెట్లు కొని యున్నారు గావున లోన ప్రవేశించి. చెరియొక తమల పాకుల కిల్లీని నములుచు కుర్చీలలో కూర్చుండిరి. వీరు సిగ రెట్లు త్రాగువారుకారు గావున నాగరికులచే త్రాగబడు సిగరెట్ల పొగకు తాళలేక లేచిపోవుటకు నిశ్చయించిరి. గాని చెరి రెండురూపాయలు దండుగ పెట్టవలసి వచ్చునని ప్రారం భించిన తదుపరి కొంచెమునేపుండి పోవలెనని నిశ్చయించు కొనిరి

ఇప్పటి కింకను డ్రామా మొదలుపెట్టలేదు. కొందరు పోకిర్లు కాల మతిక్రమింప నున్నందున పెద్దమనుష్యులు నెమ్మదిగా కూర్చొనియున్నప్పటికి వారు మాత్రము నెమ్మదిగా కూర్చొనక వారిచ్చిన పైకముపోను మిగిలిన పైకమునకు అరచుచు, ఈలలు వేయుచు, చప్పటులుకొట్టుచు, 'ఆలస్యమేమి' అని కేకలు వేయుచుండిరి. వీరి సందడిలో 'సోడా లైంజూస్' అని యొక

నాలుడు ప్లెండాలురేకు లెక్కడ ఎగిరిపోవునోయని భయపడున ట్లరచుచుండెను. మధ్యమధ్య తమల్పాకుబీడీ యని కొందరు కేకవేయుచుండిరి. గ్యాసులైట్ల వెలుగు పెండాలులో నంతయు పట్టపగలుగా జేయుచుండెను. కంపెనీలో వేషములు వేయువారి పరిచయముగల కొందరు లోభులు "లోననుండి వారెప్పుడీవలకు వత్తురా? తమ్మెప్పుడు ఫ్రీగా లోనికి గొంపోవుదురా?" అని పెండాలుముందు నిలువబడి తదేకదీక్షతో ద్వారమువైపుకు చూచుచుండిరి. మధ్య మధ్య తమ్ము ఫ్రీగా పోనియ్యకపోవుటచే గాబోలు రౌడీలు కొందరు పోలీసులకండ్లు దుష్కుమ్మకట్టి రేకులపై రాళ్ళురువ్వుచు దేశమంతయు మారుమ్రోగించుచుండిరి.

అట్టిసమయములో వేషములు వేయు గదినుండి గణగణ యని యొక మోత వినబడెను. తోడనే జనులందరు ఎవరి మట్టుకు వారు 'అల్లరిచేయకండి కూర్చోండి' యని అరచుచున్నందున యీవరకు గోలకు యీగ్గోల ద్విగుణ మయ్యెను. మరల రెండవసారి గంటమ్రోగెను అందరు నిశ్శబ్దముగా నుండిరి. మరియైదునిముసములకు మూడవగంట మ్రోగెను.

వెంటనే తెర యెత్తబడుచుండెను జనులందరు యెత్తబడుచున్న తెరపై దృష్టి ప్రసరింపజేసిరి.

స్టేజీపై యొకకోర్టుకలదు. అది జనార్దనునికోర్టు. జనార్దనుడు "వలీఖాన్ వచ్చుచున్నాడని తన వేగులవలన తెలుసుకొనుటచే యాతురకలకుంగల చాకచక్యమునకు ఆశ్చర్య మొందుచు, తన అన్నగారు చెప్పి అప్పగించిన వస్తువులను మరల అన్నగారు వచ్చుసరికి అప్పగింపగలుగుదునా? లేదా?" అని యనుకొను

"శంకరం" అని కేకవేసెను. లోననుండి ఏబదియేండ్ల వ్యక్తి తలుపు తీసుకొనివచ్చి "మాధవం! శంకరం ఇంకను యింటికి రాలేదే" అనెను. పాఠకులారా! వీరు శంకరావు తండ్రిగారు.

మాధ—బాబుగారూ! శంకరం యింటికి రాలేదా?

తం—భోజనంచేసి నీవును వాడును కలసి డ్రామాకు వెళ్ళి యుంటిరిగదా! అప్పటినుండియు యింతవరకూ రాలేదు.

మాధ—శంకరరావు విషయం మీ రేమనుకుంటిరి?

తం—నే నింకా యింటికివచ్చుటకు చీకటియగుటచే మీ యింట బండుకొనెనేమోయని అనుకొంటిని.

మాధ—రాత్రి షుమారు 10-30 నిముసములవేళ మీరు శంకరమును పిలువనంపలేదా!

తం—లేదు. అట్టి యర్థరాత్రి వానితో నా కేమిపని గలుగును? పోనీ పనిగలిగిన యా అర్థరాత్రియె డ్రామానుండి వాడిని రప్పించునంత యవసరమేమివచ్చును. తెల్లవారి మాట్లాడలేనా?

మాధవరావు కంట నీరు పెట్టుకొనుచున్నప్పటినుండి శంకరం తండ్రికి కారణ మరయుటకు తొందర హెచ్చగుచుండెను. మాధవరావును కంట తడిపెట్టుకొనుచు డ్రామాలో నతనిని యొకడువచ్చి యాయన పిలువమన్నారని చెప్పుటయు అతను మరలి తిరిగి పదిహేను నిముసములలో వచ్చెదనని చెప్పి వెళ్ళుటయు మరలి తిరిగి రాకుండుటయు మొదలుగాగల సంగతులు చెప్పి బజారులో చంపి పడవైచిన శవము శంకరమని తనకు యనుమానముగా యున్నట్లు చెప్పెను. ఆమాటలు వినగనే శంకరంతండ్రి 'హా! తనయా!' అని యొక్క నిట్టూర్పు

విడిచి ఇరువురుగలిసి బజారులో పడియున్న శవమును చూడ బోవుచుండిరి. శవమునుజేరి దుఃఖించుచు శంకరంతండ్రి "మాధవం! ఈకోటు శంకరందే. ఈ యుత్తరీయము వానిదే. మొన్న ఉపనయనమునాడు వాని మేనమామ తెచ్చి యిచ్చిరి. ఈయుంగరము పదిదినములక్రిందనే చేయించుకొన్నది" అని పరిపరివిధముల శవముపై బడి యేడ్చుచు మొత్తుకొనుచుండెను. ఆసెర్చిలైటు తనదే యగుటచే మాధవరావా శవమును శంకర రావని నిశ్చయించుకొని తానుగూడా దుఃఖించుచు శంకరం తండ్రికి ధైర్యవచనంబులు చెప్పుచు ఇరువురును గలసి యా శవమును యింటికి తీసికొని పోయి యుత్తరక్రియ లాచరించిరి.

నాటినుండియు యా యూర జనులందరు మాధవరావే యీ పని చేసియుండునని యితనిపై అపవాదు వేయ నాతడా అప నింద సహింపలేక యారోజుననే కళింగనగరం వెళ్ళి యచటనే యుండెను. శంకరరావు తల్లిదండ్రులకు మాత్రము మాధవరావు మీద ననుమానము లేదు. ఐనను వారలకు విరోధు లెవ్వరు లేకుండుటచే చంపినవార లెవ్వరైనదియు తెలిసికొనలేక భగ వంతుని ధ్యానముచేయుచు కాలము గడుపుచుండిరి. పాపము వారికిక మొగసంతానము లేదు. ఆడుపిల్లలు మాత్ర మైదుగురు కలరు.

11 పెనుశబ్దము

అది మెయిలుబండి యగుటచే శరవేగముగా గంటకు డెబ్బది మైళ్ళ చొప్పున బోవుచుండెను. రాత్రి 12-45 గంట లయ్యెను.

మేఘము పట్టుటవలన గాఢాంధకార బంధుర మయ్యెను. రెయిలు గమన శబ్దము తక్క మరే మ్రోతయు యా శబ్దమున నైక్యమై వినబడుటలేదు.

అట్టి సమయములో మూడవ తరగతి పెట్టెలో జనులు క్రిక్కిరిసియుండి నిలువబడినవారు పడుకున్నవారిని లేపుచుండ యా బండి వారి తాత సంపాదించినట్లు పిలుపులను లక్ష్యము చేయక లేవకనే నిద్రించుచూ పలుగా ముఖ్య ముఖ్య "నిద్దుర లేపినా వెందుకయ్యా" అని దబాయించుచుండిరి. నిలువబడిన వారిలో పల్లెటూరి యమాయకులు పడుకున్నవారిని లేపిన ఏమి కొంప మునిగి వచ్చునో యని యూరకొను చుండిరి. నాగరికు లగు బస్తీవారు "ఏమయ్యా లేవమంటే లేవవు? మేము మాత్రము డబ్బు పెట్టి టిక్కెట్లు కొనలేదా" అని యదలించుచూ తాత్కాలిక కలహముం జేయుచుండిరి. కొందరు హాయిగా కూర్చున్నవారు. ఒకరి గ్రామము మరి యొకరి గ్రామమునకు ప్రెసిడెన్సీనే ఘటించినను, తాత్కాలికము గను ప్రాణస్నేహితుల వలె మాట్లాడుకొను చుండిరి. రెండవ తరగతి యందు దెబ్బలాటలు లేవు. ఒకటవ తరగతి యందు మాత్రము యువకుడును నొక బాలికయు గలరు. వారిరువురు పరిచయముగా నున్నట్లు తోచుచుండెను.

యువకు—విమలా!

అను పిలుపు విని బాలిక యూరకుండెను. మరల

యువ—విమలా పలుకవేమి?

విమ—ప్రాణనాథా! నిద్దుర ముంచుకొనుచున్నది.

9

యువ—నిన్నేమి బాధించితిని ?

విమ—లేకున్న మరేమి? నన్నుం గొనిపోవ నెచ్చటికి ?

యువ—నీ వలన నా కొక పెద్దలాభము గలుగును.

విమ—నా వలన ప్రయోజన మేమి? నన్ను మా నాన్న గారివద్ద దిగ విడువుము. నీకు మంచి బహుమతి యిచ్చెం తును.

యువ—"నా వలన ప్రయోజన మే మనియా!" నీ వడిగి తివి. చెప్పెదను. నిన్నొక యూర నొక కోటీశ్వరుడు చూడ కుతూహలుడై యున్నవాడు. నిన్ను వానికిం జూపించిన నాల్గువేల రూప్యములు యిత్తుననెను.

విమ—నన్ను చూపించి నంత మాత్రమున నాలుగు వే లిచ్చునా ?

యువ—చూపింపకున్న యమ్ముదు నను కొనుము.

విమల యా మాట వినగనే భయకంపిత యయి యా హంతకుడు తన్నమ్మ గొంపోవుచున్నాడని తెలిసికొని యేమియు తోచక యైదు నిమిషము లూరకొనెను. బస్తీలోనుండు పిల్ల యగుటవలన తీగలాగిన బండి యాగునని తెలియును గావున "దుర్మార్గుడా! నిన్నిప్పుడే పోలీసుల కప్పగింతును" అని నిలువ బడి తీగను సత్తువకొలది లాగెను. వెంటనే బండిగార్డులకు నేదియో యడ్డముబడురీతి వింతధ్వని గలిగెను. వెంటనే యువకు డదరిపడి 'విమలా! ఏమిచేసితివి!" అని ప్రశ్నింప నందును.

విమల—తీగ లాగితిని.

అనునంతలో మరియొక వింతధ్వని గల్గెను. తోడనే కృష్ణ మూర్తి 'విమలా! సరే జ్ఞాపకముంచుకొనుము' అని ద్వార

ముసుతీసి క్రిందికి దుమికెను. దూకినతోడనే పిడుగుబడుగిరి ఘూర్ణమ్యాకాశంబులు బద్దలగునట్లు పెనుశబ్దము గల్గెను. లోని జను లందరదరి మెరుపులు ఉరుములు లేకపోవుటచే యది పిడుగు కాదని యంత పెద్దధ్వని గల్గుటకు కారణమేమా యని యను కొనుచుండిరి. బండి యొకవంతెనపై నాగెను. గార్డును, డ్రైవరులు, రైల్వేపోలీసులును పెట్టెలన్నియు పరీక్షించుచు బ్రేకు వేయబడియున్న విమల పెట్టెవద్దకువచ్చి లోన బ్రవేశించి 'తీగలాగిన దెవరు' అని విమలను బ్రశ్నించిరి.

ఆ మాటకు విమల "నేనే తీగలాగితిని. నన్నొక హంతకుడు బలవంతముగా బంధించి యెక్కడికో పోవుచుండెను. అది పరకు వాడు నాకు మత్తుగొల్పి యుండుటచే కొలది నిమిషముల క్రిందటనే తెలివందితిని. నన్నెక్కడికనన్న సంగతి వాడిప్పుడు చెప్పుటచే భయముతోచి యాపని చేసితిని. నామాటలు మీరసత్యమని తలతురేని నిదర్శనము వాడు నీట దుమికి ఎటుల పోవుచున్నాడో' అని చెప్పి వారికి కృష్ణమూర్తిని చూపెను. వారందరు సెర్చిలైట్లు సహాయమున యాహంతకుని దూరము తప్పించుకొని యీదికొని పోయినాడని తెలిసికొని యిక పట్టుటకు వీలులేదనుకొని వేయబడిన బ్రేకును తీసివైచి ఎవరిస్థానములవారు బ్రవేశించిరి. మరల బండి నడువసాగెను. కొలది సేపటికి ప్రక్కస్టేషనుకు వచ్చెను. గార్డు విమలపెట్టెవద్దకు వచ్చి విమలను దింపి స్టేషనుమాష్టరుకడకు తీసికొని పోయెను. వారిరువురు యేదియో యాంగ్లమున మాటలాడుకొని విమల నాతని కప్పగించి వెళ్ళెను.

స్టే॥మా—అమ్మా నీపేరేమి ?

విమ—విమల.

స్టే॥మా—గ్రామ మెయ్యది ?

విమ—కళింగనగరం.

స్టే॥మా—కులమున మీరెవ్వరు ?

విమ—బ్రాహ్మణులము.

స్టే॥మా—నీకు తల్లిదండ్రులు గలరా?

విమ—కలరు.

స్టే॥మా—మీతండ్రి పేరేమి?

విమ—పద్మనాభరావు.

స్టే॥మా—ఆయన ఏమిచేయుచుండును ?

విమ—పత్తేదారుడు.

స్టే॥మా—మంచిది. ఇప్పుడేనీతండ్రిగారికి తంతినిత్తును నీవు నీతండ్రి వచ్చువరకు మాయింట మాపిల్లలతో నొకతెవుగా చూచుకొందును. ఇచ్చట నుందువా ?

విమ—మా నాన్నగా రిటకు వచ్చునా ?

స్టే॥మా—తప్పక రాగలడు ? రెండు మూడురోజులలో.

విమ—అటులనే యుందును.

స్టేషనుమాష్టరుగారు పోర్టరుచే బండి యొకటి పిలపించి యాయనయింటికి భద్రముగా దీసుకుపొమ్మని చెప్పెను.

మాష్టరుగారి భార్యయు విమలయందు దయగలదై మెలగు చుండెడిది. ఇట్లు రెండుమూడు దినములు గడచెను. విమల లంద్రిదించు చాలేదు. నాల్గవనాటిరాత్రి యందరు భోజనము

చేసి బండుకొనిరి. స్టేషనుమాష్టరుగారు లోన గదిలో బండు కొనిరి. విమలయు మాష్టరుగారి పిల్లలును అది వేసవికాల మగుటచే వెలుపల బరుండిరి. అంతవరకు నిద్దుర గాఢముగా పట్టినది. నిద్దురపట్టిన అరగంట కొక వ్యక్తి "అయ్యా! స్టేషనుమాష్టరుగారూ!" అని పిలువ లోపలనుండి "ఎవరు వారు" అని ప్రశ్నవచ్చెను. వ్యక్తి యాప్రశ్న విని "నేను పోర్టరునండీ! మొన్న మన యింటికి వచ్చిన పిల్లదాయి తండ్రి గారు వచ్చినారు. అమ్మాయిని స్టేషనుకు తీసికొని రమ్మను చుండిరి" అని పలుక "భద్రముగా వారి కప్పగించిరా" అని మాష్టరుగారు బదులుచెప్పిరి. వారి భార్య విమలను లేపి "అమ్మా విమలా! మీతండ్రిగారు వచ్చినారట. పోయిరమ్మ" అని పలుక విమలయు యామె తండ్రిని చూచు సంభ్రమమునచే "అమ్మా! వెళ్ళివచ్చెద" నని మాష్టరుగారి భార్యతో చెప్పి యా పోర్టరుతెచ్చిన బండిలో నెక్కి స్టేషనుకు గాబోలు వెడలి పోయెను.

విమల కొంతదూరము పోవునరికి మఱియొక వ్యక్తి యా బండి నెక్కెను. అంతట ఆ ఎక్కిన వ్యక్తి 'త్వరగా పోనిమ్ము' అన యాబండి వాయువేగమున పోవుచుండెను. విమల 'మానాన్నగా రెక్కడ' అని పలుసార్లు ప్రశ్నించెను గాని జవాబురాలేదు. పాపము! చీకటియగుటచే దారి యెచ్చటికి పోవుచుండెనో వారి కగుపడలేదు. బండి మాత్రము పోవుచునే యుండెను.

12 పద్మనాభరావుగారు బంధింపబడుట

విమల తస్కరింపబడిన కొన్ని దినములకు దినక్రమేణా పద్మనాభరావుగారు చిలుమూరి కొంపలొ ఒక్క సమయము

నాలోచించు చుండిరి. ఒకనాటి సాయంత్రము ఠాణాలో యినస్పెక్టరుగారును పద్మనాభరావుగారును మూడు గంటల వేళ తమ సూపర్నెంటు వచ్చు రోజు నాడు గావున జాగరూకు లయి వారి రాకను నిరీక్షించుచుండిరి. నాలుగు గంట లయినను రానందున మరునా డేమైనను వత్తురేమో యని యనుకొని లోకాభి రామాయణము మొదలు పెట్టిరి. ఇట్లుండ నైదు గంట లకు నొక మోటారు సైకిలు పెద్ద ధ్వనితో ఠాణా వాకిట కరిగి "గుడ్ మార్నింగ్ సార్" అని యా సైకిలుపై గల వ్యక్తిని తోడ్కొని లోనికిం జని యొక పడక కుర్చీ వేయించి యం దాసీనునిం జేసిరి. పోలీసు లందరును నాడు మాత్రము పని తొందరలో నుండి నిటు నటు తిరుగుచుండిరి. పాఠకులారా! ఈ వచ్చిన వ్యక్తి సూపర్నెంటుగారని మీకు చెప్పనక్కర లేకయే తెలిసికొన లేరా?

సూపర్నెంటు గారును కొన్ని వ్యవహారముల మాట్లాడి, రికార్డంతయు తనిఖీచేయు సరికి రాత్రి ఏడుగంట లయ్యెను. పద్మనాభరావుగా రింకను యింటికి పోలేదు. ఆఫీసు పని యంతయు ముగించుకొని ముగ్గురు కలసి యీ విధముగా మాట్లాడుకొనిరి.

సూప—ఇనస్పెక్టరుగారూ! వీ రెవరు?

ఇన—వీ రొక గొప్ప అపరాధ పరిశోధకులు. వీరిపేరు పద్మనాభరావుగారు.

సూప—పద్మనాభరావుగారూ! వేపేరి గ్రామ మునసబు వ్రాసిన రిపోర్టులో పనిచేయు పద్మనాభరావుగారు మీరేనా?

పద్మ—చిత్తము నేనే.

సూప—ఆ కేసులో ఆసామీ నేమయినను సందియము గలిగి తిరా ?

పద్మ—అయ్యా! ఇంతవర కేమియును లేదు. ఇకపయి మీతో రహస్యముగా మనవి చేయగలను.

అట్లు మాట్లాడి భోజనపువేళ సతిక్రమింప నున్నందున వెంటనే సూపర్నెంటు మరల తన మోటారు సైకిలు నెక్కి భోజనపుశాలకు గాబోలు పయనమై పోయిరి.

తాలూకాను పద్మనాభరావుగారి యింటికిని నాలుగు ఫర్లాంగు లుండును. అందొక ఫర్లాంగుమేర యిండ్లు లేక రోడ్డున కిరు పార్శ్వము లందును మామిడితోటలు గలవు. ఆఫీసు దూర మగుట వలననే పద్మనాభరావుగారు ప్రతిదినము నడచుట కష్ట మని సైకిలు నొక దానిని గొనిరి.

వచ్చునప్పుడు ప్రొద్దుపోవకమున్నె యింటికి రావచ్చు ననుకొని తన సైకిలు లైటు తీసుకొని రారైరి. ఇపుడు సూపర్నెంటుగారు మూడు గంటలకు రావలసినవారు అయిదు గంటలకు వచ్చుటవల్ల పెందలకడ యింటికి పోవుటకు వీలు కలుగలేదు. ఎనిమిది గంట అయినది. చీకటి సైకిలు పయి దీపములేనిదే యెట్లుయెక్కను. దీపములేదు గావున తనసైకిలును ఆఫీసులోనే ఉంచి నడచి పోవుటకు నిశ్చయించు కొనిరి. ఇనస్పెక్టరుగారి యిల్లు ఆఫీసునకు దగ్గర. ఇపుడును ఆఫీసునకు తాళమువేసి బైలుదేరి యినస్పెక్టరుగారి యింటివరకు వచ్చిరి. ఇనస్పెక్టరుగారు లోనికిం జని యొక లాంతరు తీసుకొనివచ్చి "భద్రముగా క్రిందచూచి వెళ్ళండి" అని తాను లోనికేగెను.

పద్మనాభరావుగా రాలాంతరు తీసికొని తోటవరకు వచ్చెను. ఇక 1 1/2 ఫర్లాంగు పోవలయును. వారట్లు పరధ్యానముతో హంతకులను బట్టు నుపాయము లాలోచించుకొనుచూ బోవు చున్నతరి వెనుకనుండి హఠాత్తుగా ఇరువురు వ్యక్తులు యాతని పైబడిరి. పద్మనాభరా వదరిపడి లాంతరు పారవైచి తన చేత నున్న పిష్టల్‌తో యా పైబడిన వారిపై పేల్చెను. కాని యా తొందరమీద గురితప్పియుండవచ్చును. యావ్యక్తు లిరువురు మాత్ర మట్టులే యాతనిపై కలియబడుచుండిరి. పద్మనాభరా వేమిచేయగలడు? యాతని పిష్టల్ లోగల గుండ్లయిపోయెను. ఇక పిష్టల్ నేమి యుపయోగము! తా నొంటరియగుటచే ఆ వ్యక్తులు వేయు దెబ్బలకు తాళజాలక నేలకొరిగెను. తోడనే యావ్యక్తు లిరువురు అదివరకే బండి యేర్పాటుచేసి యుంచు కొనిరి కాబోలు. ఆబండిపై బడవైచి గుడ్డతో కనులకు గంత కట్టిరి. ఆబండి యెచటకో పోయెను.

కొన్ని గంటలకు పద్మనాభరావుగారికి స్మృతి వచ్చెను. తా నప్పు డొక గదియందు నున్నానని తెలిసికొనెను. ఆ బందిఖానా నుండి విముక్తి యెట్లుకాగలదు? ఆగది యంతయు వెదకెను. ఆతని కొక 'పిన్' దొరికెను. దాని సహాయమున కిటికీ కమ్ముల మధ్య నుండు తాళ్ళసందున గల మట్టిని మెల్లగా గీరి, తాళ్ళను లాగివైచి కిటికీ యూడబెరికెను. దాని ద్వారా తానొక హాలు ప్రవేశించెను. అటునిటు తిరిగి చూచి తానిదివరకు చూచిన హంతకుల హాలని తలచెను. అన్ని గదులవలె లేదు. అం దొక్కొక్క గదిలో నొక్కొక్కరు గలరు. ఆ గదులలో

నిదురించు స్త్రీయును నొక్క పురుషుడును నిద్రించుచుండెనని తెలిసికొని యందు పురుషుని గదిమధ్యకేగి [illegible] మెల్లగా లేపెను. అనిద్రించుచున్న వ్యక్తి యదరిపడి లేచి ''ఎవరు పిల వచ్చితివిరా? దురాత్మా'' అని యనెను. పద్మనాభరావు 'అనుచరుడు' అని మెల్లగా పలికెను. ఆ మాటల [illegible] వలన శాంతమును గైకొని—

వ్యక్తి—అయ్యా! మీ రెవ్వరు. ఎల వచ్చితిరి?

పద్మ—నా సంగతి పిమ్మట [illegible]. నీ పేరేమి?

వ్యక్తి—అయ్యా! నా పేరు శంకరయ్య.

పద్మ—నీ వెందుల బంధింపబడితివి?

శం—నేను [illegible] నేనటికి [illegible] ప్రభువు చెప్ప, [illegible] దయయుంచి [illegible] నాభార్యను, పుత్రులను, [illegible] వారిప్పుడు [illegible] కష్టము [illegible] పోయెను, [illegible] సుండిన అయ్యా! [illegible]?

పద్మ—[illegible].

[illegible]

శ్రీలక్ష్మి యని గ్రహించెను. మరల గెంకవ గది వద్దకువెళ్ళి చూచెను. అకని మేను పరవశమయ్యెను. విమలను తనభార్య సంతోషమునట్లింటికి తీసికొని వెళ్ళవలయునని బుద్ధిపుట్టెను. కాని అట్లుచేసిన ముందు జరుగవలసిన పనికి అది విఘ్న మగు నని లేపి యొకముద్దు గొనవలయునని దగ్గరకు వెళ్ళి మీద చెయ్యవేసి, హఠాత్తుగా పైకెత్తి 'ఇపుడు లేపిన యింటికి వత్తు నని గోలచేయు' ననుకొని సుఖముగా నున్నందున సంతసించు చుండెను. హంతకులు వండ్లకు గంతగట్టినను, పద్మనాభరావు గారు గుహయొక్క సంగతి యిది వరకే తెలిసికొనియున్నాడు గావున అవలీలగా తలుపును తీసికొని వెలుపలకు వచ్చెను. అప్పటికి ఐదుగంట లయ్యెను, తూర్పు తెల్లవారుచుండెను. ఇంటికి పయనమైపోయెను.

13 డబ్బు అవసరము

చదువరులారా! మనము కేశవరావుగారిని చూచి చాలా దినములైనందున మరల నొకసారి వేపేరివెళ్ళి వారి యోగ క్షేమములు విచారింతము, కుమార్తె తస్కరింపబడుట వలన తనకుమార్తె నివ్వదలచిన శంకరరావు మరణించుట వలనను, కేశవరావుగారు అస్వస్థచిత్తులై యుండిరి. భార్యయు శోకాతురయై యుండెను, దంపతు లిరువురును విచారమువలన కృషించిన శరీరములుగలవారైరి. వారి కుమార్తె వారికిక దక్కదని కృత నిశ్చయులై మనుసుచెడి నిలువయున్న ధనమంతయు దాన ధర్మములక్రింద వినియోగముచేయుచుండిరి, ఆస్తిమాత్ర మప్పటి

కింకను అమ్మివేసు. బాగ్యము వంటచేసికొనుటకు దాసుడ్యము లేకుండుటవలన కేశవరావుగా రొక మసలమ్మను నెలకు అన్న ము పెట్టి పదిరూప్యముల నిచ్చుచు యామెచే వంట చేయించు కొనుచు, విచారమువలన సరియైన వేళకుమాత్ర మన్నము తిన కుండిరి.

కేశవరావుగా రొకదినమున ప్రాతఃకాలమున బాహ్య ప్రదే శమునకు వెళ్ళి, జందెము పేరుగా వేసికొని యుత్తరీయము వదులుగా తలకు చుట్టుకొని ఎడమచేత నొక రేకుచెంబు టూని వచ్చి, తమ వీధి యరుగుమీద కూర్చొనిరి. అట్లు కూర్చుండి తమ యాస్తియంతయు కుమారులు లేనందున వారసులకు పోవు నని ఇహమునందు కుమారితా వియోగమువలన సౌఖ్యము నొందుట కిచ్చలేనివారై, పరమునందైనను సౌఖ్యము నొంద వలయునని వారి యాస్తియంతయు పుణ్యకార్యముల కొరకు వినియోగించుట కాలోచింప మొదలిడిరి. ఆ గ్రామమునందు శివాలయము లేనందున యా కొరతను వారు తీర్చుటకును, ఆ యాలయము ప్రక్కన నొక కోనేరు త్రవ్వించియు, ముందు గాలిగోపురము గట్టించియు, మొదలు గాగల భక్తుల కొరకు సౌకర్యము లేర్పరచి, ఆ గుడికి యీనాముగా యిరువది యెకర ముల పల్లపు భూమియు, పదియెకరముల మెట్టభూమియు, దేవ వాహకులకు భజంత్రీలకు మొదలుగాగల స్వామి సేవకులకు తగినట్లు యీనామును వ్రాయించి యివ్వవలయునని యాలో చించుచుండిరి. మరియు ఆయనపే రాచంద్రార్కము మండునట్లు శాసన మొకటి వ్రాయించి ఆ గుడి ముందు వేయింపవలె ననియు

మిగిలిన డబ్బుతో ఆ సమీపముననే సత్రమొకటి కట్టించి అందు వలసినన్ని పాత్రసామగ్రిని తెప్పించి పెట్టి అటుగని వారి లోపముగా ఎప్పుడేపాత్ర గోరినను లేదనక యిచ్చునట్లు గను ఆ సత్రపు ఖర్చుక్రింద యిరువది యెకరముల మాగాణి యుండునట్లు నొకరును మొదలగువారు యీ సత్రములో నుండు నంతకాలము నిరభ్యంతరముగా యీ ద్రైవేజు ననుభవించు టకు మరి పది యెకరముల పల్లపు భూమియు వ్రాసి యిచ్చి మిగిలిన యాస్తి వారియుపుర యుత్తర క్రియ లెవ రాచ రింతురో వారికి చెందునట్లుగను వ్రాయుచు పాకోదించు చుండిరి.

ఇట్టి సమయమున నొక పురుషుడు వారి యెదుట వచ్చి "దణ్ణాలండీ!" అని తలను చుట్టబడియున్న యుత్తరీయము తీసి యొక మూల విప్పి యందుండి యొక కాగితమును తీసి "అయ్యా! ఇదిగోనండి!" అని వినయపూర్వకముగా నిచ్చెను. వారా యుత్తరము తీసికొని చదువుచుండ నోపురుషుడు నిలువబడి యుండెను గనుక దొడ్డిలోని వేగి చెంబు పట్టుకొని జందెము సవ్యముగా వేసికొని యింటిలోనికి వచ్చి తన యింటనున్న బిగువుండో యొక పీటను తీసి యందుంచిన సుప్రసిద్ధమగు గయికొని పన్నులను పెట్టుకొని తన చేతనున్న యుత్తరము చదువుకొని మరల ఆ పొట్లము ఉత్తరమును ... పెట్టి బిగువు వయిచి యొక ... కట్టి యుంచుకొని మరల పేర యుండిపోయిన పెద్ద మొలమునందే యుంచుచు చేయుచూ,

పే: పంతులు — అయ్యా! మీ పేరేమి?

అబ్బి—మాది కళింగనగరం.

కేశ—మీ రెవరు?

అబ్బి—మేము యాదవరాజులం.

కేశ—నీ పేరేమి?

అబ్బి—నా పేరు కట్టా సుబ్బయ్య.

కేశ—యాదవరాజు అనగా నాకర్థము కాలేదు.

సుబ్బ—గొల్లకులం.

కేశ—పద్మనాభరావుగారి నెరుగుదువా?

సుబ్బ—'ఎరుగుదువా' అని యడుగుచుంటిరా! మా తాతకాడ నుండి వారింట నౌకరి చేస్తున్నాము.

కేశ—నీవు నౌకరిలో ప్రవేశించి ఎన్నాళ్ళయినది?

సుబ్బ—సుమారు రెండుమూడు సంవత్సరములయినది.

కేశ—మీరు రాజులు గాదుగదా? యాదవరాజులని పేరెట్లు వచ్చినది మీకు తెలియునా?

సుబ్బ—మేము శ్రీకృష్ణుని చుట్టాలమట. ఆయనగారు మావోరి పిల్లలనె యివాహం ఆడారంట. అందుకని మా పెద్దోళ్ళు 'మీరు ఎవరు' అని ఎవరైనా నన్ను అడిగితే 'యాదవరాజులం' అని చెప్పమన్నారు.

కేశ—'నిన్ను ఒరా' అని పిలువవచ్చునా? ఒప్పు అనక నోచుకొని అన్న ఎగిరిపడుదువేమో?

సుబ్బ—'ఏమయ్యా' అని పిలువవలెను.

కేశ—ఇంత గౌరవముగా ప్రియుని బ్రతుకువాడవు నౌకరి ఎట్లా చేయుచున్నావు.

సుబ్బ—కూటికి లేకపోతే ఏమి చేయమంటావు ?

కేశ—కూటికి లేకపోయినపు డీ గోలంతా యెందుకు ?

సుబ్బ—కూటికి పేదవార మయినా కులమునకు పేదవార మగుదుమా !

కేశవరావుగారు వీని మూఢ సంభాషణకు కడు యాశ్చర్య మందుచు అది కలియుగ నవనాగరికతా మహాత్మ్య మను కొనిరి.

అట్లనుకొని వెలుపల గల సుబ్బయ్యను చూచి "అబ్బీ చద్దికూడు తినేవాడివి గాబోలు ! రా, తినెదవుగాని" యని లోనికి బిలుచుకొనిపోయి యొక యిత్తడి చెంబిచ్చి బావి చూపి కాలు చేతులు శుభ్రము చేసికొని రమ్మనిచెప్పి తాను వంట మనిషితో "విస్తరిలో అన్నము వడ్డించి సావిడిలో పెట్టుమని చెప్పి గదిలోని కేగెను.

ఆ యాదవరాజు కాళ్ళు కడుగుకొని ఆ బావినీరు మంచి నీరే యగుటచే త్రాగుటకు చెంబుతో మంచినీరును తీసికొని వచ్చి సావడిలో వడ్డింపబడియున్న విస్తరియొద్ద కూర్చొని అన్నము తినుచుండెను.

కేశవరావుగారు గదిలోనికి వెళ్ళి తన్ను చూచి భార్య క్రిందకు దిగి కూర్చొని యుండుట వలన మంచముపయి గూరుచుండి భార్యతో ఇట్లు మాట్లాడిరి.

కే—ఏమే ! నేటికిగదా మనము ధన్యులమైతిమి.

భార్య—ఎట్లు ?

కేశ—పద్మనాభరావుగారు ఉత్తరము వ్రాయుటవలన,

భార్య—ఏమని ?

కే—మన పిల్లను తస్కరించుకు పోయి నప్పటినుండి యు వారు మన పనిమీదనే యుండుటనుబట్టి ఐదారు రోజులక్రిందట హంతకులు వారివస్త్రావేజులు ప్రోనోట్లుగల పెట్టెయు పాపమా యన కొమారితను తస్కరించుకొని పోయిరట.

భార్య—పాపము ! మనగతియే వారికి సంభవించినందు వలన మనము ధన్యులమగుటెట్లు ?

కేశ—ఎవ్వరేమి చేయగలరు ? విధి యట్లున్నది.

భార్య—తదుపరి ?

కేశ—వారిపిల్లను మనపిల్లను యొక గుహయందు చూచిరట.

భార—ఆ ఏమీ ! పిల్ల సుఖముగా నున్నదిగదా ?

కేశ—ఆ ! సుఖముగనే యున్నారట.

భార్య—ఇంకేమి వ్రాసిరి ?

కేశ—హంతకులంబట్టి పిల్లలం దెచ్చుటకు కొన్ని ప్రయత్నములు చేయవలయునట. వాటికి డబ్బు అవసరమనియు ప్రస్తుతం తమవద్ద డబ్బు లేనందున మనలను వేయి రూపాయి లున్న పంపుడని వ్రాసిరి. ఇందు నీ యభిప్రాయమేమి ?

భార్య—నా యభిప్రాయ మెట్టులైనను మన పిల్ల మనకు దక్కుటయే.

కేశ—సరి యట్టులే బంపెదను.

భార్య—పిల్లనుమాత్ర మతి త్వరలో మనకు జేర్పవలయు నని జవాబులో వ్రాయుము.

కేశ—అట్టులే చేసెదను.

కేశవరావుగారు తన భార్య పలుకులు విని వెలుపలకు వచ్చు సరికి వచ్చినమనిషి భోజనముచేసి కూర్చొనియుండెను. తోడనే వేయిరూపాయిలును పెట్టెలోపెట్టి సీలువేసి బిగించి పద్మనాభ రావుగారి విలాసమును దానిపై వ్రాసి, కొన్నిచోట్ల లక్కతో సీళ్ళువేసి ఆమనుష్యునకిచ్చి, ఒకచీటివ్రాసి యందు "ఆ పెట్టె ముట్టినవెంటనే జవాబు వ్రాయవలసినది"గా కోరుచూ ఆయుత్తరము నామనుష్యున కిచ్చి పంపివేసెను.

పదిదినములు గడచినవి. వాడింకను నడుచుచుండెనుగాబోలు, ముట్టినట్లిప్పటికిని జవాబు రాలేదు. కేశవరావుగారు "పద్మనాభ రావుగారికి గల తొందరపనులమీద జవాబు వ్రాయుటకు మరచి రేమో" యని యూరకుండిరి. నిలువ డబ్బందున ? తలచియే వారు వేయిరూపాయిలు పంపుమని వ్రాసిరి. దేనికొరకల వారు వ్రాయుదురా ?

14 గుహ ముందు ముంటు

పద్మనాభరావుగారు గుహనుండి తప్పించుకొని పోయిన మరునాటిరాత్రి హంతకులందరు నొక సభ గావించిరి. ఆ సభయందు పదునందియు గలరు. వారి ముఖము లెంతో వాడియుండెను. నాయకుడయిన నరసింహారావు నిశ్చింతపోవుట నేదియూ దీర్ఘాలోచనా నిమగ్నుడై యుండెను. తక్కినవా రెంత రాని ముఖములతో యదేదోగా చూచుచుండిరి. కొంత సేపటికి నాయకుడు లేచి సభగా చెప్పెను.

నర — స్నేహితులారా! పద్మనాభరావు మన గుహనుండి తప్పించుకొనిపోయినను మీరు తెలిసియున్నట్లున్నారు! ఆ విశ్వాసఘాతుకు

టకు నాత డీ గుహాసంగతి యంతయు తెలిసికొని యుండెను గాబోలు?

దాదా—లేకున్న నత డెట్లుపోగలడు?

మౌ—అన్నట్లు నా కిప్పు డొక సంగతి స్ఫురణకు వచ్చు చున్నది. వెనుక నేను విమలను గొనితెచ్చునప్పుడు నావెన్నంటి యొకవ్యక్తి వచ్చుచున్నట్లు తోచగా వెనుకకుతిరిగి తిరిగి చూచు చునే వచ్చితిని. కాని నాకెవ్వరును గనుపింపలేదు. నాయనుమాన మును బలపరచుటకు నీత డిట్లిప్పు డాచరించుటవలన యా వ్యక్తి పద్మనాభరావే యని తోచుచున్నది.

నర—అట్లయిన తప్పక యాతడే గానవచ్చును. ఇంక యను మాన మెందులకు? కావున మన మీ ప్రదేశమును మార్చి వేపేరిసుండి వచ్చిన డబ్బుతో యొక భూగృహము నిర్మించు కొనవలయును. మీ యభిప్రాయ మేమి?

అందరు—అట్లే చేయుట యుచితము.

నర—అట్లయిన మన మొక యుపాయము చేయవలయును.

అంప—అదేది?

నర—మన మీ గుహాయందు పెట్టుబంది చేయవలయును.

అంప—అట్లేల చేయవలయును?

నర—మీకా సంగతి తరువాత చెప్పగలను. ప్రొద్దువాఱ వచ్చు చున్నది. మన మీ గ్రామములోనికి పోయి గృహనిర్మాణమునకు వలయు సామగ్రిని కొనితెత్తము. రండు.

అని యందఱు గలసి వెలుపలికి వచ్చి యెవరి త్రోవను వా రేగిరి.

11

ఆ మరుసటిదినమున రాత్రి పద్మనాభరావుగారు సమాప్తెను జూడ కుతూహలముగలవాడై భార్యను చూచి,

పద్మ—"ఏమే! నేను వెళ్ళి విమలను జూచివచ్చెదను" అన,

భార్య—మీరు చూచిన నేనుమాత్రము చూచుటకు నోచుకొనలేదా?

పద్మ—నీవు నావెంట వచ్చెదవా?

భార్య—అబల లెట్లురాగలరు?

పద్మ—లేకున్న నీ వెట్లు చూడగలవు?

భార్య—మీ రేగి విమలను వెంటబెట్టుకొనివచ్చిన.

పద్మ—ఓసి పిచ్చిదాన! విమలను నన్ను గొని రమ్మనియా పర్యవసానము తేల్చితివి? కొనితెచ్చుట యొక లెక్కలోనిది గాదు. వారు తస్కరులై గొంపోయినారని నన్నును తస్కరునివగిది గొనిరమ్మనుచుంటివా? అట్లైనట్టికిని నేఁ జేయువాడను కాను. వారల నంశర బట్టిన పిదప బహిరంగముగా తేవలయును.

భార్య—మీ యిచ్ఛ వచ్చిన ట్లొనరింపుడు. నే జెప్పినట్లు మీ రొనరింతురా?

పద్మ—నీ మాటల కేమిగాని నే నీ రాత్రి తప్పక వెళ్ళి చూచి వచ్చెదను.

అని భార్యచే త్వరితముగా వంట చేయించుకొని భోజన మాచరించి పయనమయి తొమ్మిది గంట లగు సరికి గుహ చేరిరి.

అట్లు గుహ వద్దకు చేరగనే అటు నిటు తిరిగి చూచి ఎవ్వరును లేరని నిశ్చయించుకొని తన చెవిని గుహ వైపునకు త్రిప్పి యాలకించెను. కాని యందుండి శబ్ద మేమియును వినిపింపనందున యచ్చట గల తీగెను లాగెను. కాని యా తలుపు రానందున లోన నెవ్వరైన గలరేమో యని సందేహించి తానే శబ్దము వినియుండలేదు. గావున మరల నొకసారి యా తీగను లాగ సులువుగా రావలసిన యా తలుపు బలవంతముగా తెరువ బడెను. వెంటనే యా గుహ నుండి పొగయు మంటలును వెలువడెను. ఆ యగ్ని జ్వాలలు చూచు సరికి పద్మనాభరావు గారు నిర్జీవు డయ్యెను. ఆ వేడిమిని గాబోలు యా తలుపు బిగిసికొని బలవంతముగా తెరువ బడెనని పద్మనాభరావు తలచెను. పాప మింకేమి చేయగలడు? లోనికి బోవ వీలుపడ దయ్యెను. ఆ హంతకులు తా నా గుహ సంగతి తెలిసి కొనెనని యాతనిపయి గల కోపముచే వారు బంధించిన బాలికలను యువకునియందే యుంచి మంట బెట్టిరేమో యని యనుమాన పడసాగెను. ఆ యనుమానమును నివృత్తి చేసికొనుట కయి మనుష్యులు కాలుచున్న వాస నేమయినను వచ్చు నేమో యని యా పొగను పలుమార్లాఘ్రాణింపఁ బొచ్చెను. అట్లు వాసన కొట్టలేదు. దానింబట్టి హంతకులు వారి స్థానములటి మార్చుకొని అందు గల బాలికలను యువకుని వెంట బెట్టుకొని పోయి యుందురని నిర్ధారణ చేసికొనెను. కాని పద్మనాభరావు గారికి గుహ యందు నిప్పు చేయుటకు కారణ మేదై నదియు బోధపడలేదు. పలుమార్లాలోచించి తుదకొక కారణ మిట్లని

యూహించెను. "హంతకులు తాను గుహ గుట్లన్నియు తెలిసి కొని యున్నాడని, తెలిసికొని యున్నారు గావున వారు స్థానములను మార్చుకొనుచు తా నెప్పుడైనను వచ్చి చూచునప్పుడు కన్పట్టు మంటలచే తమ కుమార్తె యందు మరణించె నని, అపార దుఃఖమునకు పాత్రుడు గా గలడని చేసి యుందురు" ఇక నేమి చేయగలడు? వెంటనే యటనుండి యింటికి బయలు దేరెను. తా నిదివర కనేక కష్టములపాలై హంతకుల రహస్య స్థానమును గనుగొన గలిగితి నని సంతసించుచుండ నేడు మరల వారు స్థానముల మార్చుకొని యుండుటవలన దా నికముం దెన్ని కష్టములకు లోనుగావలయునో యని విచారించుచూ నడచు చుండెను. ఆసంగతి అటుండ తా నిల్లుచేరగనే భార్య కేమి సమాధానము చెప్పుదునా? అను తలపు హెచ్చయ్యెను. ఆట జరిగిన సంగతి నిజముగాకపోయినను గుహ మండుచున్నదని చెప్పిన తనకుమార్తె యందే మడిసియుండునని నమ్మి దుఃఖించును అని పరిపరివిధముల తలచుచు దైవముపై భారము వైచి భార్య కేవో కుశలవార్తల జెప్పవచ్చు ననుకొని నడుచేయి అగు సరి కిల్లు చేరెను.

ఇల్లుచేరగనే తమ కొమార్తెను చూచివచ్చినారన్న సంభ్రమముచే యూబాల క్షేమము విచారించుటకై పద్మనాభరావుగారి భార్య వా రెదుట నిలువగనే యిరువురి కిట్లు సంభాషణ జరిగెను.

భార్య—ఏమిల కుశలమా?

పద్మ—కుశలమే.

భార్య—ఏమి చెప్పినది?

పద్మ—నేను దానిని నిద్రనుండి లేపినగదా ఏమైనను చెప్పుట ?

భార్య—అట్లయిన విమలను మీరు లేపలేదా ?

పద్మ—లేదు.

భార్య—ఏల అట్లు లేపలేదు ?

పద్మ—నా వెంట వచ్చునను భయముచే.

భార్య—పోనిండు. చిక్కిపోయినదా విమల ?

పద్మ—చిక్కక బలియు ననుకొంటివా ? దిగులువలన నీ వెట్లు చిక్కితివో అదియు నట్లె చిక్కినదనుకొనుము.

భార్య—అయ్యో ? దైవమా! దాని మనసెంత తపించు చున్నదో ?

పద్మ—మన మనసెంత వ్యాకులంగానున్నదో దాని మనసు నంతే వ్యాకులతగా నుండదా ?

అని యీవిధముగా విమల క్షేమమును గురించి మాట్లాడు కొనుచూ నిద్రింపబోవునరికి రెండు గంటల ప్రొద్దయ్యెను.

15 హంతకుడు బంధింపబడుట

పద్మనాభరావుగా రట్లు గుహ యందున్న సంగతి భార్యకు చెప్పక వారిపిల్ల క్షేమముగా యున్నదని చెప్పుచూ రెండు మూడు దినములు గడిపిరి. ఒకనా డాయన వాసుదేవరావు నింటనుండుమని సాయంకాలము మూడుగంటలకు తానాకు వెళ్ళివచ్చెదనని వెళ్ళెను.

ఆయూర నొక పెద్ద సొరంగమార్గము గలదు. ఎవ్వరైనను శ్రమపడి వానిని వెదకి లోనికి వెళ్ళిన నందుండు చిత్ర

ముల జూడవచ్చును. షాపు యజమానుడు గ్లాసులతో పోయు సారాయమును ద్రావుచుండిరి. కొంచ రొందరెరుగిక మత్తుచే పడిపోవుచుండిరి. కొందరకు దేవత యావహించి తూలు చుండిరి. పడిపోయినవారిని యజమానియు వాని నౌకరులును "చేసికొనినవారికి చేసికొనినయంత" అను సామెతగా కాళ్ళు తలయు బట్టి బయట కీడ్చుచూ ఒళ్ళు తెలియక యుండుటవలన వారిజేబులను బయట కత్తిరించుకొనుచుండిరి. వెలుపల కీడ్చ బడినవారు తెలివినొందుచూ వారి జేబులు కత్తిరించియుండుట వలన దుఃఖించుచూ డబ్బులు రేపెత్తుమని వెళ్ళుచుండ యజ మానిచే డబ్బు లియ్యవలసినందుకు పైబట్ట లాగించుకొనుచూ రణగొణధ్వనిగా యుండెను.

అట్టి సమయమున నొకవ్యక్తి యాషాపులో దూరి కడు దూరముగా కూర్చుండి వచ్చుచు బోవుచున్నవారలను చూచు చుండెను. అప్పటి కయిదుగంటలయ్యెను. వేరుబల్లపై యిరువ దేండ్ల యువకు డొకడును మహమ్మదీయు డొకడును మరియొక హిందువు డొకడును గూర్చుండియుండిరి. వీరింకను త్రాగలేదు. జనులందరు సర్దుమణగిరి. యజమానుడు షాపు మూయు సమయ మయినందున ముప్వురు కూరుచున్న బల్లవద్దకు వచ్చి "అయ్యా! మీరు వచ్చి చాలానేపైనది. మీపని గాలేదా?" అనెను. అందుకు వారు 'కాలేద' న యజమానుడు ఒక్కొ క్కనికి నాల్గు గ్లాసులు వంతునబోయ యిరువదేండ్ల యువకుడు తృప్తిజేయక మరినాల్గు గ్లాసులు త్రాగెను. అయిదు నిమిషము లకు వారిపనియై మత్తుచే పడిపోయిరి. వెంటనే యజమానియు

వాని నౌకరునూ ఆ ముద్వారను బయటకీడ్చి సంతరిగా కను దూరమున కూరుచున్న వ్యక్తివద్దకు వచ్చి "బాబ్బా! మీరు మాటాడరేమి?" అని యావ్యక్తికి రెండుగ్లాసులు పోయుటచే యాతను మత్తుడై పడిపోవ వానిని వెలుపలకు లాగి షాపునకు బీగమువైచుకొని వెడలిపోయిరి.

రెండు గ్లాసులు త్రాగుటచేగాబోలు యావ్యక్తికి త్వరితముగా తెలివివచ్చి లేచి బజారునకుపోయెను. పాఠక మహాశయులారా! ఈ పోయినదే పద్మనాభరావు. వీరు నిజముగా సారాయమును త్రావలేదు. గొంతుపద్దనున్న రబ్బరుగొట్టములో పోసికొనిరి. వీరట్లు లేచి ఠాణాకు వెళ్ళి పదిమంది పోలీసులను ఏసుకొని షాపువైపుకు వచ్చుచుండిరి. అప్పటి కేడుగంటలైనది. వీరికి దారిలో యిరువురు గలిసి యొక బరువును మోసుకొని పోవు చున్నట్లు కన్పట్టెను. సమీపించుతరి కొబరు వొక మనిషి యయ్యెను. తోడనే పద్మనాభరావు యా మోసుకపోవు వ్యక్తుల బంధింప యాజ్ఞాపించెను. వెంటనే వారు పదిమందియు వా రిరువురపై బడుసరికి వారు పలాయనమంత్రమును పఠించుచూ యా మోసుకపోవు వ్యక్తిని యట దారవైచిరి. పద్మనాభరావు తన కరదీపిక సహాయమున యావ్యక్తి మోము పరికింప ముందు సారాయిషాపులో ఎనిమిదిగ్లాసులు త్రావిన యిరువ దేండ్ల యువకునిగా తెలిసికొనుటవలన యాతని ఠాణాకు మోయించుకొనిపోయి యొక కొట్టునందు పెట్టి బీగమువైచి గంట కొకరివంతున రాత్రంతయు కావలియుండున ట్లేర్పాటు చేసి ఎనిమిదిన్నర గంట యగుసరికి కిల్లుచేరిరి.

ఈ బంధింపబడినది హంతకుల నాయకుడైన నరసింహా రావని మా పాఠక మహాశయులకు తెల్పుటకు నే నెంతయు సంతసించు చున్నాను. పారిపోయిన యిరువురు యాతని స్నేహితులు. వారు నాలుగేసి గ్లాసులు త్రావుటచే త్వరితముగా తెలివి నందిరి. నరసింహా రా వెనిమిది గ్లాసులు త్రావుటచే వారికి తెలివి వచ్చినప్పుడు తెలివి రాకపోవుటచే వా రిరువురును యాతని మోసికొని ఘూ గృహమున కేగుచుండ దారిలో నాయకుడు పట్టువడెను.

రాత్రి పంన్రెండు గంట లయ్యెను. నరసింహారావుకు తెలివి గలిగెను. తా నప్పు డొక గదిలో నున్నానని తెలిసి కొనెను. తాను పరుపుపై లేక కటిక నేల బరుండి యుండుటచే యా గది నాని గృహము లోనిది కాదని తలచెను. తాను బంధింప బడె నని మధ్య మధ్య "పారా హుషార్" అని కేకలు వేయబడుట వలన స్పష్టమయ్యెను. ఏమిచేయ గలడు ? తనయొద్ద కత్తియు తుపాకియు ఏమియును లేదు. ఘంట ఘంటకు పారావాళ్లు మారుచుండిరి. ఎట్లు తప్పించుకొని పో గలనా అని యాలోచించు కొనుచుండెను. ఏమియు తోచలేదు. ఇక తన యాటలకిక సమాప్తి యనుకొనెను. పద్మనాభరావుచే యవమానము పడుచుండుటకన్న యిపుడే యాత్మహత్య చేసుకొని మరణించ వలయునని కృతనిశ్చయుడయ్యెను. ఆత్మహత్య గావించు కొనుటకు కత్తియో, పిస్టలో, తాడో ఏదియో యొక వస్తువు కావలయును గదా! గాని యతని యొద్ద నేదియు లేదు. [illegible]

"హుషార్" అని పలుసార్లు కేకలు వేయుచుండిరి. రెండు గంటలు గడచెను. ఇరువురు కావలులు మారిపోయిరి. మూడు గంటలయ్యెను. ఆ గంట యొక ముసలమహమ్మదీయుని వంతయ్యెను. అతండు ముసలివాడగుటయు ఉపరిసల్లమం దలవాటుగలవా డగుట చేతను, గాఢనిద్రాసమయ మగుటవలనను నిద్రాదేవత మిక్కుటముగా యావహించుటచే యజమానుని యాజ్ఞ నెరవేర్చుటలో హనుమంతునితో సరిపోల్ప దగిన యీ ముసలమహమ్మదీయుడు యావహించిన దేవతను యావలకు నెట్టివైచుచు స్తంభమునకు జేరగిలబడి కూరుచుండి కునికిపాట్లు బడుచూ కావలి కాయుచుండెను. మధ్య మధ్య వెలుపలివారు "హారా హుషార్" అని వేయు కేకలను విని యుపరి పడుచూ సరిగా కూర్చుండుచు "అల్లా అల్లా" అని యూపిరివిడుచూ తన వంతెప్పుడు గడచి పోవునా? అని పరధ్యానముతో మరల కునికిపాట్లు పడుచుండెను. నిద్ర వేళయందున యుండుటను నిద్దుర పట్టినది. పాప మెంత సేపని ఓపిక సేయగలడు?

ఇట్టిసమయములో నొకవ్యక్తి గడపద్ద కావలియున్నవాని వద్దకు "భాయీ" అని నత్తడపరిపడి లేచి తన వంతు తీరి మరియొకని వంతు వచ్చెను గాబోలునని "హుష్యారము" అని లేచి పోవుచుండగ యాతని "భాయీ! ఎక్కడికి వెళ్లుచున్నావు? దప్పియగుచున్నది పోవుదు" అని యుక్క త్రోపు త్రోసి పెళ్లకెంబడవైచి గొంతును కత్తిరాడును. వెంటనే యీ వ్యక్తి గడపద్ద గోడను బిగింపబడిన మేకుకుంటుకొని తాళ్ళు ముడిచి సరసంబారొప్పుడు సేగను. సంసిపంరాపొబసు బాపుదు.

ఇరువురికి సంతోషము మేరలేకుండెను. ఇరువురు గొందొరలు కౌగలించుకొనిరి. అట్లు సంతోషముతో దేవుని మొప్పుచు బోయిన సాహేబువద్దకు వచ్చి యాతని తలపైగల టోపీనిలాగి యది తెల్లనిగుడ్డటోపీ యగుటవలన దానిపై యాసాహేబు నెత్తురు సహాయమున "Take care Mr. Padmam" అని యాంగ్లమున పెద్ద యక్షరములతో వ్రాసి మరల యాసాహేబు నెత్తిపై బెట్టి యిరువురు నదృశ్యులైరి.

ఇంతలో వెలుపల పరున్నవారిలో నొకనికి మెలుకువరాగా 'సారాహుషార్' అని రెండుమూడు మార్లరచెను. జబాబురాలేదు. తోడనే వాడు ప్రక్కనున్నవారలను లేపి "ఒరేయి లోపల పరున్నవాడు బాగా నిద్రపోతున్నాడురా?" అన వారందరు కలిసి యొక్కసారి యరచిరి. అంత పెద్దయరపునకు లోనివానికి మెలుకువ రానందున యందరు గలిసి లోనికేగి మెల్లగా యా నిద్రించుచున్న సాహేబుదాడి పట్టుకొని లాగిరి. అప్పటికి మెలుకువ రానందున కొట్టువైపుకు చూచుసరికి తలుపు తెరచి యుండెను. ఆసాహేబును నిదానించి చూచి మరణించెనని తెలిసికొని గుండెపగిలిపోయి హంతకుడు మోసము చేసెనని యనుకొనుచు పద్మనాభరావుగారి కావార్త తెల్పుట కిరువురు పరువిడిరి.

కొంతసేపటికి పద్మనాభరావుగారును యినస్పెక్టరుగారును వచ్చి చూచి యాశ్చర్యపడుచూ వారెట్లు తప్పించుకొనిపోయిరా యని యింటిచుట్టు వెదకుచుండ ప్రహరీ గోడ దూకి పోయినట్లు వారికి పదచిహ్నములు కన్పట్టెను. చేజిక్కిన హంతకుల నాయ్య

కుడు తప్పించుకు పోయినందుకు విచారపడుచూ చనిపోయి.. సాహేబు తలపైగల టోపీమీద వ్రాసియున్న యూంగ్లమును చదువుకొని యది హంతకునిచే వ్రాసియుంత బడవచ్చునని యాటోపీని జాగ్రత్తపరచిరి. ఇక ఎవ్వరేమి చేయగలరు? వలలో పడిన చేప తప్పించుకొని పోయినరీతి యయ్యెను.

16 వి చా ర ణ

హంతకులందరును నల్లదుస్తులు వేసుకొని మేజాపట్టు గల కుర్చీలపై నాసీనులైరి. నాయకుడగు నరసింహరావు మేజా ముందున్న పడకకుర్చీలో నల్లదుస్తులతోనే కూర్చొనియుండెను. ఆసభ యమసభవలె కన్పట్టుచుండెను. మేజాపై గజమెత్తున గ్యాసులైటు అధికప్రకాశముగా వెలుగుచు వ్రేలాడబడు చుండెను. కొన్ని కాగితము లేవియో మేజాపయిగలవు.

నర—మౌలీ! దామోదరయ్య నిటు తీసుకొనిరమ్ము.

అనిన తోడనే యతడు వెళ్ళి అయిదు నిమిషముల కొక నలుబదేండ్ల వ్యక్తి ప్రవేశబెట్టి మేజా ప్రక్కన నిలువ నియమించెను.

నర—దామోదరుడా! నీకు నీ ప్రాణముల పయి నాశ గలదా?

దామో—కలిగిన నే మందువు?

నర—నీ యాస్తి యంతయు నాకు వ్రాసి యిచ్చెదవా?

దామో—నీవు నన్ను చంపించినను సరే. కాగితము మీద కలముపెట్టి యొక యక్షరమైనను వ్రాయను,

–హాస్సేనూ ! వీని భార్య నిటకు తీసుకొని రమ్ము.

హాస్సేను యొక యిరువ దేండ్లు గల చక్కని స్త్రీతో ప్రవేశించెను.

నర—రాధా ! కృష్ణమూర్తిని పెండ్లియాడెదవా ? నీ ప్రాణములు వీడెదవా ? చక్కగ నాలోచించు కొనుము.

ఆ మాటలు వినగనే రాధ నిర్జీవురా లయ్యెను. నోట మాట రాకుండెను. కదలక మెదలక తన భర్తయైన దామోదరరావు వైపునకు చూచుచుండెను.

నర—పలుకవేమి ! సమ్మతించితివా ?

రాధ—ఓరి హంతకా ? కారుకూతలు కూయకుము. నీకు కాల మాసన్న మయి యీ పనులు చేయుచూ నిట్లు పలుకుచుంటివి ?

నర—రాధా కృష్ణుల పరిణయము నేత్రము లార చూచిన వెనుక చచ్చినను నాకు కడు సమ్మతమే. నే జెప్పి నందులకు నీ వియ్యకొనవేని నీ సమక్షముననే నీ భర్తను యమునకతిథినిగా బంపుదును. నీ యభిప్రాయ మేమో సత్వర మెరిగింపుము.

ఆ మాటలు వినగనే ఆ యువతి మూర్ఛితురాలై నేల కొరగెను. యామెను చూచి,

నర—హాస్సేనూ ! ఈమె వచ్చి పది దినము లయినది. ఇంకను ఈమె బుద్ధి మారినట్లు తోచదు. మరి పది దినములకు ఈమెను మరల పిలిపించి విచారించి యప్పటికిని బుద్ధి మారనట్లు తోచిన బలవంతము చేయుదుము. ఈమె నిప్పటికి లోనికిం గొంపోయి సేదదీరునట్లు చేయుము.

అన హూన్సేను ఆమెను లోనికిం గొంపోయి మరల యర గంటకు వచ్చి తన నిజస్థాన మలంకరించెను.

నర—దామోదరా ! నీ భార్య నీ కిక దక్కదు. భార్య మా పాలయిన దను దుఃఖమును నీవు భరించుట కంటె చచ్చిన కడు మేలు గావున నీ కిప్పుడే శిరచ్ఛేదన కాజ్ఞ యీయ బడినది. నీ ప్రాణమును నీవు వాంఛింతు వేని నీ యాస్తియైనను వ్రాసి యివ్వుము.

దామో నాభార్యయు నాస్తియు గోల్పోయిన వెనుక నా ప్రాణ మున్నను లాభములేదు. న్యాయాన్యాయ విచక్షణుడైన శ్రీమన్నారాయణమూర్తి నాకు సాయపడక మానునా. నేనే మపకార మాచరించితిని ? కావున నీ యిచ్చవచ్చినట్లు చేయుము. మరణయోగమున్న తప్పించునా రెవ్వరు ? నా నుదుట వ్రాసిన యట్లు జరుగక మానునా ?

నర—ఈ శ్రీరంగనీతులు చెప్పినంత మాత్రమున వెరచి నిన్ను విడుతు మనుకుంటివిగాబోలు పాపము పిచ్చివాడా : మాళీ వీనిం దీసికొనిపోయి, ఈ యూరివెలుపల గలపాడు దేవాలయములో దేవతా సన్నిధానమున బలిపూర్ప్రరమ్ము.

అన మాళి దామోదరుని కాలుచేతులు బంధించి విచారణ పూర్తియైన తదుపరి వెళ్ళునప్పసని మరల నాసీనుడయ్యెను.

నర-—మధుసూధనా ! ఆ భోగములంజ నిటకు తీసుకొని రమ్ము.

అన మధుసూదనుడు యొక యిరువది రెండేండ్ల యీడుగల అప్సరసవంటి స్త్రీతో ప్రవేశించెను.

నర—ఏమే? నేను వ్రాసిన ఉత్తరము నెందులకు తిరస్క-రించితివి?

బోగ—నీవు త్రాగుబోతువనియు, జూదరి వనియు, హంత కుఁడ వనియు.

నర—అయిన!

బోగ—నీస్నేహము నే నిచ్చగింపలేదు.

నర—ఇప్పుడు?

బోగ—ఇప్పుడు నిచ్చగింపను. ఇకముం దిచ్చగింప బోను.

నర—నీకు ధనమా ప్రధానము? లేక విటుని రూపగుణ ములా?

బోగ—నా మనస్సునకు రూపగుణములే ప్రధానములు.

నర—నేను రూపవంతుడనుగానా?

బోగ—దుర్గుణము లేగంగలో గల్పితివి?

నర—నాకు దుర్గుణములు గలవని నీకెట్లు తెలిసెను?

బోగ—దేవుడు చెప్పెను. ఆ సంగతి యంతయు నీ కెందు లకు?

నర—మంచిది. నీ తాతలవంటివా రనేకమంది నాకు కలరు. నీ ధనమున కాసించి నీ యింట బ్రవేశింపవలయునని లేఖ బంపి తిని కాని నీ స్నేహము మాకుక్కరైనను వలదు. నీ చరాస్తి నా కిత్తువా లేదా?

బోగ—నా మేనున ప్రాణ మున్నంతవరకు నాస్వాధీనములో నుండు ఏవస్తువులైనను నీ కివ్వను.

నర—ఛీ! నోరుమూయుము, మధుసూదనా దీనిం తీసికొని పోయి పూర్వమిచ్చు యాహారములో సగము తగ్గించుము. దాదా! మన ముగ్గురుపీనుగులను యిటు తీసికొని రమ్ము.

అన దాదా వెడలి శంకరరావుశ్రీలక్ష్మివిమలలతో ప్రవేశించెను.

నర—శంకరం! నీకీ యవస్థ యంతయు ఎందులకు? 'నేను శ్రీలక్ష్మని పెండ్లియాడ' నని యొకలేఖ వ్రాసి యిచ్చిన నిన్ను విడుతుమే?

శంక—ఎందులకు?

నర—ఎందులకా! నేఁ జేయు ప్రయత్నము లన్నియు దానిని బెండ్లియాడుటకు గాక మరెందు కనుకొంటివి?

ఆ మాట వినగనే శంకరరావునకు క్రోధము హెచ్చెనుగాని యా క్రోధమును వెల్లడించిన వారివలన దండన యనుభవింప వలసి వచ్చుననుకొని మాటలాడక యూరకుండెను.

నర—నీ మౌనము చూడ సమ్మతించినట్లే తెలియుచున్నది. ఇదిగో కలము కాగిత మందుకొనుము.

శంక—నేను వ్రాసియిత్తునని కలలోనైనను తలంపఁ బోకుము. నీవు నన్నేమి జేయగలవు? ప్రాణములు తీతువని నాకు భయములేదు. నీవు భయపెట్టిన జడియుటకు నేను బాలుడ ననుకొంటివా! యువకుడనే! నిరాయుధుడ నగుటచే మీరిట్లు ప్రేలుచుంటిరి. ఇంత ఘోర కృత్యము చేయుచున్న నిన్ను సర్వేశ్వరుండు దండింపక విడుచునా? నీవు చేయు దుష్కృత్యములు సర్వాంతరవ్యాప్తుఁడైన పరమేశ్వరుడు వీక్షించుచుండుటలేదా?

నర — ఈ మెట్టవేదాంతముల కేమిగాని నే నడిగిన పని ఏమిచేసితివి ?

శంక — క్రూరుడా! యింకను నాతలపు మానవైతివా? నా చేత ఆయుధ మేమియును లేదు. లేకున్న నిన్నిప్పుడే యమపురి కంపియుందును.

నర — నారాయణ! ఈ నరపశువున కింకను బుద్ధిరాలేదు. వీనిని బోడ్కొనిపోయి వంగునట్లు చేసి వీపుపై రాతిని ఎత్తుడు.

అని వానిని బంపివేసెను. మరల, లక్ష్మిని జూచి

నర — ఇప్పటికైనను నన్ను బెండ్లియాడెదవా శ్రీలక్ష్మీ?

శ్రీల — నే నిప్పుడు సమ్మతించితిని. నాకొక కోర్కె గలదు. దానిని నెరవేర్చిన నీ యభీష్టము తీర్తును.

నర — ఆహా! నాభాగ్యదేవత! ఏదీ! ఆకోర్కె కర్ణరసాయనంబుగా వినుపించి నన్ను ధన్యుని జేయుము.

శ్రీల — నే నొక వ్రత మాచరింపవలయును. మున్నొకమహాయోగిపుంగవుడు మాయింట విడిసి నే జేయు శుశ్రూషకు సంతసించి నాకొక మహామంత్రము నుపదేశించెను. దానిని వివాహమునకు ముందు నెలదినములు శుచినై జపించి నిత్యము నిరువురు బ్రాహ్మణులకు సంతృప్తిగా భోజనము పెట్టించి వివాహమాడవలెను. అట్లు గావించుడల వివాహమాడు పురుషుడు తల సహస్రాభిషిక్తుడై [illegible] చెప్పెను. ఆ మంత్రప్రభావ మేమనిన దంపతుల నిరువుర దీర్ఘాయుష్కులను జేయును. జీవించియున్నంతకాలము రాజువలె సుఖపడజేయును. తనువిడిచిన [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]

గలదో యావస్తువును తనయొద్దకు రప్పించును. ఇట్టి యీ మంత్రమును జపింపనిదే యెట్లు నిన్ను పెండ్లియాడుదును? పోనీ! వివాహమాడిన నీకొంపయేగదా మునుగునది!

అని పలికినమాటలు విని సంతసించి అంతకన్న తనకు కావలసినది వేరులేదు గనుక అటులనే యామెను నెలదినములం గడువిచ్చి యామెను నాటినుండియు మిక్కిలి ప్రేమతో కోరిన వన్నియు దెచ్చి యిచ్చుచుండుడని యాతని స్నేహితులను జెప్పి యొక మనోహరమైన గదియందు విడిదిచేయ నియమించెను.

చదువరులారా! ముందు తొలుదొల్త పద్మనాభరావుగారు గుహ ప్రవేశించినప్పుడు శ్రీలక్ష్మిని చూచి యామె కేవరా రహస్యము చెప్పలేదా? ఆ రహస్యమే యిప్పుడు శ్రీలక్ష్మి నరసింహారావుతో పలికెను. వారు చెప్పినట్లిప్పుడు చెప్పుటచేతనే హంతకులను సంతోషపరుపగలిగెనది.

నర—విమలా! నీసంగతియేమి? అప్పుడు నీవల్లభుని [illegible] పోయినపక్షమున ఆకోటీశ్వరుని యింట సుఖముగా నుండుటకు దానవుగదా? నీ చేతులారా చెడగొట్టుకొంటివి. ఇప్పటికైనను సంతోషములో వాని యింటికేగుదువా? మరి [illegible] బాములు బడవలయును?

విమ—[illegible] మనసు. నా మనస్సునందు [illegible] హాయి గలదు. [illegible] గాంచును. [illegible] గనుక [illegible].

నరసింహరావు బాలిక పలుకులు విని "అటులే" యని యా బాలిక శ్రీలక్ష్మికి తోడుగా నుండునని యెంచి యామెను లక్ష్మి గదియందు దిగ విడిపించెను. శ్రీ లక్ష్మి విమలలు అన్యోన్య మైత్రితో మెలగుచుండిరి. విచారణ పూర్తి యయ్యెను. నిర్దోషుల కందరకు వారి వారి జాతక లిఖితముగా శిక్షలు విధింప బడినవి.

నర—సభికులారా! శ్రీ లక్ష్మి నన్ను బెండ్లియాడుట కొప్పు కొని యున్నదని మీకు తెలిసియే యున్నది. నా ప్రయత్న మంతయు అందులకే యనియూ తెలియును. కాని మన మిక పద్మనాభ వాసుదేవ కేశవరావుల వధల గురించి విచారింప వలయును. ఈ వేళకు ప్రొద్దు గ్రుంకిన ట్లున్నది. నేటికీ సభ చాలింతము. మౌలీ! దామోదరుని తీసుకొని పొమ్ము.

ఆతని మాటలు విని అందఱును లేచిరి. భోజనములకు వేళ యయ్యెను. షుమారు యెనిమిది గంటలు కావచ్చు చున్నది. మౌలీ దామోదరుని చంపు నిమిత్తమై శిథిలాలయము నకు దీసికొని పోవుచూ త్రోవ పొడుగునను నానావిధములైన దుర్భాషలాడుచు అరగంట యగు సరికి యిరువురు గుడిచేరిరి. వెంటనే మౌలీ యాతని దేవతా సన్నిధానమున నిల్పి యా దేవ తను నుద్దేశించి "దేవీ! కాళీ! నీ వెన్ని నాళ్ళనుండి ఆకలి గొనియుంటివో నేడు నీ కడుపార యీ నరుని భుజించి నీ యాకలి దీర్చుకొమ్ము. మమ్ముల నెల్లప్పుడు సంతోష పరచు చుండుము. నీ కిటులనే అప్పుడప్పుడు నరబలి యిచ్చుచుం దుము" అని పెద్ద గొంతుకతో పలికి ఖడ్గమునెత్తి యొక్క-

వ్రేటున తల తెగవలయునను యుద్దేశముతో నరుకబోవు సమయ మున అది శిథిలమగుచున్న దేవాలయము గావున పయినుండి యొక పెద్ద నల్లరాతిబండ యొకటి దొర్లి మాలీపై బడెను. ఆ దెబ్బతో మాలీ రాతిక్రింద పడిపోయెను. చూచితిరా! దైవము నిరపరాధి నెట్లు గాపాడెనో? తోడనే యా దామోదర రావు "బ్రతుకు జీవుడా!" అనుకొని కాలికి బుద్ధిచెప్పెను.

దామోదరరా వట్లు "చావు దప్పి కన్ను లొట్టపోయిన" దన్న సామెతగా మరల తనకు అది పునర్జన్మయే అనుకొని భయముతో పరుగెత్తుచుండ వెనుకనుండి "ఓయీ ఆగుము. ఆగుము" అని కేకలు వినబడుచుండ ఆ కేకలు వేయువైపుకు తిరిగి చూడకయే మరల మాలీ రాతిక్రిందనుండి తప్పించుకొని వచ్చి తన్ను వెన్నాడుచున్నా డనుకొని ప్రాణములపై యాశ వదలుకొని ఆదుష్టుని చేబడక యెందేని ఆత్మహత్య గావించు కొన వలయునని తన ప్రాణము తీయగలడని యెంచి ఆవైపుకు పరుగెత్తుచుండ చీకటియగుటచే కాలి కేదియో అడ్డముతగిలి ముందరకు పడ మోమున బలమైన గాయము తగులుటచే స్మృతి తప్పెను.

వెనుకనుండి యావ్యక్తి అట్లు 'ఆగుమాగుమని' కేకలు వేయుచూ కొంతసేపటికి డామోదరరావువద్దకు చేరి యాతడు స్మృతి తప్పి పడియున్నాడనుకొని తెలుసుకొని గాబోలు యాతనిని వీపుపై వైచుకొని గ్రామములోనికి తీసుకొని పోయెను.

మఱునాడు రాత్రి మాలీ దామోదరునిఁ జంపెనా! లేదా అను సంగతి తెలియకపోవుటచే కారణ మరయుటకు నరసింహా

రావును మరియిద్దరు సహాయులునుగలిసి గుడియొద్దకువచ్చి అచ్చట పెద్దరాతిక్రింద కదలుటకు వీలులేక పడియున్న మౌలీని చూచి అతనివలన సంగతి యంతయు తెలిసికొని ఆరాతిని ముగ్గురుబట్టి బలవంతముగా యావలకు నెట్టి యాతనిని నిలువబెట్టినాడు నిలుచుటకు బలములేక పడిపోవుచుండ ముగ్గురు గలసి యాతనిని భూగృహమునకు మోసుకొని పోయిరి. అచ్చట వారిలో నొకడు వైద్యుడగుట వలన నాల్గయిదు రోజులు కాళ్ళు నడచుటకు శక్తి వచ్చునట్లు అనేక విధము లయిన మందులు వేసిరి. ఎట్టకేలకు పదిరోజులకు మౌలీ కాళ్ళు యథాప్రకారమునకు భిన్నము లేకుండునట్లు పనిచేయు చుండెను. మౌలీ మరల నడవసాగి తన ఉద్యోగ మందు ప్రవేశించెను.

17 దుఃఖము

కళింగనగరమున నొక సుందర మయిన విష్ణ్వాలయము గలదని మనకు తెలియును. అది గ్రామ మధ్య భాగమం దుండు టచే గ్రామములోని వారి కందరకును ప్రతి దినము వచ్చుట కందుబాటుగా నుండెను. ప్రతి దినము గుడివద్ద హరిభజనలు జరుగుచుండును. అచ్చటనే యెవ్వరైనను పుణ్యాత్ములు హరి కథలు చెప్పించు నాచారము గలదు. అపు డూరనున్న జను లందఱు కిక్కిరిసి ప్రాకారమం దంతటను నిండి యుందురు. పురాణము మాత్రము ప్రతినిత్యము చెప్పుచుందురు. వాసుదేవు నకు పురాణమన్న అపేక్షమెండు. అందువలన హరికథలకు రాకపోయినను పురాణమునకు తప్పక వచ్చునాడు.

ఒక దినమున నొక గొప్ప శాస్త్రులుగారు వచ్చిరనియు. నాటిరాత్రి పురాణ మాలయములో జెప్పుదు రనియు గ్రామ మంతయు జెప్పుకొను చుండిరి. దూరపుకొండలు నునుపు అన్నట్లు గ్రామస్థు లందఱును ఆయన పురాణ మెట్లుండునో యని పెద్దలకడనే పోవుటకు నిశ్చయించుకొనుచుండిరి. సాయంకాల మైదుగంట లగునప్పటికి జనులచే స్థలమంతయు నాక్రమింప బడియున్నందున వాసుదేవరావు వచ్చి ప్రాకార మున కానుకొని నిలువబడి కొంచెము సేపుండి పోవుటకు నిశ్చ యించు కొనెను.

ఇంతలో శాస్త్రుల్లువారు పీఠమయి చిరిగిపోయిన శాలువను మడతపెట్టి పల్లెవాటుగా వేసికొని బరువగుచుండె పుస్తక సంపుట ముల జోడుయ్యాలాగ. కన్నులకు సులోచనములు పెట్టుకొని వచ్చి సభా మధ్యమున కూర్చుండెను. శాస్త్రుల్లువారు లోగానే ఆ పుర వాసియయిన మరియొక శాస్త్రులు భాగవత పుస్తక మును విప్పి "తుండము నేక దంతమును" అను విఘ్నేశ్వర స్తుతి గావించి, దశమస్కంధములో పూర్వభాగము తీసి అందు బ్రహ్మాది దేవతలు దేవకీ గర్భస్థుండగు శ్రీకృష్ణుని స్తుతించు అధ్యాయమును దీసి "సత్యవ్రతుని సత్య పరప్రాప్తి యోవను.........నిఖిలమూర్తుల్లెల్ల నీవ యగుదు" అని చదివెను అప్పుడు శాస్త్రుల్లవారా పద్యము నందుకొని. పద్యములో నున్నవి కొన్నియు లేనివి కొన్నియు నున్నది యున్నట్లుగా దీర్ఘములు తీయుచు నర్థము చెప్ప మొదలిడెను. అయిన యర్థమాహాత్మ్య మును సభలు లెక్కపగా గ్రాహ్యముగ నుండెను వారిలో

మొనగాడొకడు "అయ్యా! ఈపాటికి చాలించండి" అని యన నంద రొక్కపర్యాయముగా నవ్వి శాస్త్రుల్లుగారు దీర్ఘము లాపక పోయినను గోలచేయుచు బోవుచుండిరి.

పద్మనాభరావుగారీ పురాణమునకు రాక యినస్పెక్టరు గారిని దోడ్కొని యూరువెలుపలకు షికారునకుఁ బోయిరి. వీరట్లు షికారునకుబోయి కొలది ప్రొద్దుపోవు నరకు మాట్లాడుచు గూర్చుండి ఆవల పయనమై గ్రామములోనికి వచ్చుచుండిరి. కొంతదూరము వచ్చునరికి పద్మనాభరావుగారేలకో వెనుకకు తిరిగి చూచునరికి నొక చప్పుడు వినుపించెను.

వెంటనే యినస్పెక్టరుగారితో "అయ్యా! మీరు నడచు చుండుడు. దూరమున నేదో చప్పుడు అగుచున్నది. కనుగొని వచ్చెదను. నేను వచ్చుట యాలస్యమయ్యెనేని ఆ సంగతి మీకు రేపుదయమున విన్నవింతును" అని వారిని బంపివేసి ఆ యలికిడివైపునకు నడచుచుండెను. కొంతసేపట్లు నడచి, కొలది దూరమున కొందరు మనుష్యులు ఎవ్వనినో నడిపించుకొని పోవుచున్నట్లు తోఁచినందున 'ఎవ్వరో! ఎచ్చటికో!' అని పలుసార్లనుకొనుచూ వారికంట బడక నడచుచునే యుండెను. వారొక యడవి ప్రవేశించి యందొక పెద్ద చెట్టు మొదట నిలిచిరి.

వారట్లు నిలిచి యందొక వ్యక్తి యొక కొమ్మనెక్కి అచట వ్రేలాడుచున్న యొక ఇనుపతీగెను పట్టుకొని క్రిందికి దుమికెను. వెంటనే యా తీగ పదిగజముల పొడవున సాగెను. పద్మనాభరావుగారి కాశ్చర్యము గలిగించునట్లు ఆ చెట్టుమొదట నొక

చిన్నద్వారము కన్పట్టెను. తోశనే యూనడిపించుకొనివచ్చిన వ్యక్తిని మరియొక బరువును ఆద్వారముగుండా వారు లోనికి దీసికొనిపోయిరి. మరల తల్పు మూయబడెను.

చెట్టుచాటుననుం డీవలకువచ్చి పద్మనాభరావుగారు చెట్టు మొదట పరీక్షించెను. గాని వారి కేమియు గాన్పింపలేదు. వెంటనే యటనుండి బయలుదేరి యింటికి వచ్చుచుండెను. వారి మనసు సంతోషము నందును, దుఃఖమునందును నిమగ్నమై పోయెను. తలవని తలంపుగా తనకు హంతకుల భూగృహము చూపినందులకు దేవుని ననేకవిధముల గీర్తించుచుండెను. గాని ఆ బంధింపబడినవ్యక్తి 'ఎవ్వరా' అని యనుమానపడుచూ యింటికి నడచుచుండెను.

ఇల్లు చేరగనే వారిభార్య పెద్దపెట్టున రోదనము చేయ నారంభించెను. అంత పద్మనాభరావుగా రామెను కారణమడుగ "వాసుదేవరావు పురాణమునకు వెళ్ళి రాకుండుటయు, కుమారుడు స్కూలునకు వెళ్ళి రాకుండుటయు మొదలగు సంగతులు చెప్పెను. ఆ మాటలు వినగనే తానదివరకు జూచిన బంధితుడు వాసుదేవరావే యని గ్రహించి యా సంగతి చెప్పక "వారిరువురును రాని కారణము గనుగొని వచ్చెదను" అని బయలువెడిలి వారింటి సమీపమున గల వీధి బడిపంతు లింటి కేగి వారిం బిలిచి యిట్లు సంభాషించెను.

పద్మ—ఈ దినమున బడియున్నదా?

పంతులు—లేకేమి!

పద్మ—ఎన్ని గంటలవరకు పెట్టితిరి?

పంతు—రాత్రి యేడుగంటలవరకు.

పద్మ—ప్రతిదిన మట్లులే చేయుచుంటిరా?

పంతు—లేదు.

పద్మ—నేడేల యట్లొనరించితిరి?

పంతు—ఈవేళ మా యినస్పెక్టరుగారు తనిఖీకి విచ్చేయుట వలన.

పద్మ—విచ్చేసిన?

పంతు—వచ్చి పిల్లల నందర తనిఖీ చేయుచూ, వారి సంతోషణార్థము పిల్లలకు బహుమతుల నిచ్చియుండుటవలన నేడు కొంచెము ప్రొద్దుపోయినది.

పద్మ—మా పిల్లవాడు మీ బడి కీవేళ వచ్చియుండెనా?

పంతు—అయ్యా! ఎన్నడు నన్ను పలుకరించి యైనను ఎరుగని మీరు నేడు నన్నిన్ని ప్రశ్నల వేయుటకు కారణ మేమో యడుగ వచ్చునా?

పద్మ—కారణమును మీరు కొలది దినములలోనే తెలిసికొన గలరు. ముందు నా ప్రశ్నలకు జవాబీయుడు.

పంతు—మీ రడిగిన చొప్పున మీ పిల్లవాడు నేడు బడికి వచ్చినాడే!

పద్మ—మీకు సరిగా జ్ఞప్తియున్నదా?

పంతు—ఆ: నాకు సరిగనే జ్ఞప్తియున్నది.

ఆమాటలు వినగనే వాసుదేవరాయను తన కుమారుని హంతక స్నేహితులే గొంపోయి యుందురని తలచి, ఇంటికి మరలవచ్చి భార్యతో యావత్సంగతియు చెప్పెను. భర్త

మాటలు వినిన యామెకు "గోరుచుట్టుపై రోకటిపో టన్నట్లు" పూర్వము గల కుమారికా వియోగదుఃఖ మట్లుండ, నేడు గల్గిన కుమార వియోగదుఃఖ మామెను దహించి వైచుచుండె ననుటకు సందియమేమి?

కుమార్తెను, కుమారుని, అల్లుని, కొన్ని దినములను గోల్పోవుటచే పంచప్రాణములు వారిపైననే పెట్టుకొనియున్న పద్మనాభరావుగారి భార్య యామెకు గలిగిన పెనుదుఃఖముచే మంచము పట్టెను. జ్వరము నానాటికి హెచ్చుచుండెను. అందులకు పద్మనాభరావుగారు చేయు నారగాయ వైద్యములకు లొంగక జ్వరము తీవ్రముగా ప్రచండముగ వచ్చుచుండెను. ఒకనా డామె యొత్తిగా శుష్కించి సంధున స్మృతితప్పి పడిపోయెను. వెంటనే పద్మనాభరావుగా రాయూరి పేరు పొందిన డాక్టరు నొకనిని తమ యింటికి గొనివచ్చిరి. డాక్టరు రోగి కడకు వచ్చి తన రెండు చెవుల కేసియున్న రెండు గొట్టములను తగిలించుకొని, తుదకారెండు గొట్టము లొకటిగా గలిసిన యొక కొన నామె హృదయముపైనుంచుచు, శరీరమంతయు, మరికొన్ని చోట్లను పరీక్షించెను. పరీక్ష ముగిసిన పిదప కొంత మందు సీసాలో బోసి, ఆసీసానుండి సూది వలెనున్న [illegible] యొక గొట్టము ద్వారా నామందు నామె శరీరములోనికి ప్రవేశింప జేసెను. (ఇంజెక్షన్) అను [illegible] ఉపకార్యములు పరలో [illegible] వెడలిపోయెను. నాటినుండి యామె శరీరము కొంచెము లఘుదశయందుండెను. పద్మనాభరావుగారికి గలిగిన సంతోషమునకు మేరలేదు. ఒకపక్క యామె కుమారు లెన

ములు జ్వరము తగ్గు దశయందుండి. మరల నాల్గవనాడు జ్వరము తీవ్రముగా వచ్చెను. పాఠకులారా! ఇప్పుడు పద్మనాభరావుగారి మన సెట్లుండునో మీరేయూహించుకొనుడు. పాపము పద్మనాభరావుగారు స్వయముగా వంటచేసుకొనుట యటుండగా రోగికి ఉపచారములు చేయుటకు కడు శ్రమనొంద వలసినవారైరి. మరల నొకసారి డాక్టరుగారిపద్దకేగ నాతడు మరల నొక మందును పూర్వమువలెనే రెండుమూడుసార్లు లోన ప్రవేశింపజేయవలయు ననియు నందులకు ముప్పదిరూప్యములు వ్యయమగుననియు చెప్ప మందుఖర్చునకుగాను ఇరువదిరూప్యముల నప్పుడెపుచ్చుకొని సాయంకాలము వచ్చెదనని వారిం బంపివేసెను.

సాయంకాలమున డాక్టరుగారు వచ్చి డాబుసరి పను లనేకములు చేసిరి కాని ఆ జ్వరము నాల్గుదినములకైనను నివ్మళింపదయ్యె. గాన పద్మనాభరావుగారు నాటనుండియు వారివైద్యము మాని, గాలిచేష్ట యయ్యెనేమో యని విభూతులు రక్షరేకులు వేయించిరి. కాని వాటికిని లొంగదయ్యె. డాక్టర్లవలన తాత్కాలికోపశాంతి చేయును. గాని, యంకురము జావదని నిశ్చయించి, ఆయూరనున్న నంబి రాఘవాచార్యులచే నాటుమం దిప్పింప నిశ్చయించుకొని, వారి దోడ్కొని రోగిని చూచుటకు వారింటికి వచ్చిరి. రాఘవాచార్యులుగారు చేతినందుకొని నాడిని సరిగా పరీక్షించి, డాక్టర్లు ఆరోగము వారుత్రాగు నీటియందు గలదని చెప్పినట్లు చెప్పక ఆజబ్బు బలహీనతవలన గలిగెనని చెప్పి నాటనుండియు మందివ్వసాగెను. దైవానుగ్రహమువలన నాటి

నుండియు జ్వరము తగ్గి పది దినము లగునరికి సంపూర్ణారోగ్య మును బడసెను. పదిమైదవదినమున ఆరోగ్యస్నానము చేయిం చిరి. పద్మనాభరావుగారి భార్య మరల నొకసారి పునర్జన్మనొంది ప్రపంచములో కాలుపెట్టెను. అప్పటినుండియు ఆచార్లుగారు బలమువచ్చుట కామెకు రెండునెలలు మందిచ్చుట కొప్పుకొని మొదలుపెట్టిరి. పద్మనాభరావుగా రాయనకు నూటపదియారులు బహుమతి చేసిరి.

18 పద్మనాభరావుగారి మరణము

కుమారుని గోల్పోయిన నప్పటి నుండియు పద్మనాభరావు గారి భార్య దిగు[illegible] మెక్కి దైవానుగ్రహము వలన స్వస్థురా[illegible] విచారముమాత్రము మానకుండెను. పద్మనాభరావుగారును దిగులొందుచుండిరి [illegible] భార్యవలె తానునూ దుఃఖించిన యామె పడిచేచిన మానిసి యగుట వలన జబ్బు దుఃఖమువలన మరల తిరుగ బెట్టునేమో యనుకొని పైకి ధైర్యము నటించుచూ భార్యకు ధైర్యవచనంబులు చెప్పు చుండిరి.

ఒకనాడు వారి భార్య కంటతడి పెట్టుకొనుచూ బిగ్గరగా నేడ్చిన తన భర్త కోపపడు నని గ్రుడ్లనీరు గ్రుడ్ల గ్రుక్కు కొనుచూ కూర్చుండి యుండ పద్మనాభరావుగా రామెను చూచి.

పద—ఎందులకే? నీ విప్పుడు దిగులొందు చుందువు

భార—దిగులొందక ఏమిచేయు మందురు?

పద్మ—చేయునదేమి? దిగులొందు చుండిన గోల్పోయిన వారు వత్తురా?

భార్య—ప్రపంచమం దందరును గోల్పోయినవారు వత్తురని యేనా ఏడ్చుట? ఈ ప్రపంచ ధర్మమిది. మనసు ఎట్లు నిలుచును? నా ముఖముననే ప్రొద్దుపొడిచెనా ఏమి?

పద్మ—నీకుగల దుఃఖము నాకు మాత్రము లేదా? అయినను నే నెట్లు ధైర్య మవలంబించితినో చూచితివా? ధైర్యమే బలము. నీవు యబల వగుటంజేసి నీ కేమియును తెలియక యున్నది. ఏదేని దైవిక సంబంధమైన గ్రంథమును పఠియించుము. నీ విచారము శమియింపగల[illegible]

భార్య—మీ కేమి మాటలు చెప్పగలరు[illegible] నవమాసములు మోసి [illegible]కష్టములు అనుభవించి పెంచి పెద్దవా[illegible]నిచేయ దైవము న న్నన్యాయము చేసెను. నే నెట్లు విచారమును మానగలను?

పద్మ—నీవు విచారింపవలసిన పనిలేదు. [illegible]త్వరితముననే మనవారు మనకు దక్కగలరు. మంచి కీర్తియు మనకు రాగలదు. కష్టముల వెనుక సుఖములు కలుగకమానునా? కష్టముల భరింపజాలనివారు సుఖముల మాత్ర మెట్లు భరింపగలరు?

అని పద్మనాభరావుగా రెన్ని విధముల ధైర్యవచనములు పలికినను భార్య ఏడ్పు మానకుండుటచే వారామె రోదనము వినజాలక యటనుండి వెడలిపోయిరి.

హంతకుల రహస్య భవన మయిన యా గృహాం[illegible]తా ముదెవర లెన్నడు చూచియుండని సమయమున మా[illegible]

కయుల నొకసారి యటను గొంపోవుచున్నాను. పంచపలందరు సభ నలంకరించిరి. నాయకుని ముందు మేజాపయి కొన్ని గాజు గ్లాసులును జాడీలును పళ్ళెములును మరి యనేక వస్తువులును ఉండెను. ఆ యట్టహాసము జూడ వారేదియో విందుచేసికొని యుండిరి అని యనుకొనకమానరు. మా వారలు ఇదివరకు చూచిన గృహముకన్న యీ భూగృహము వేయిరెట్లు సుందరముగా నున్నదని యిప్పుడు వారనుకొనక మానుదురా ?

సర—దాసూ ! వాసుదేవరావు నిటుల బిలువుము.

అన దాసువెళ్ళి వాసుదేవరావుతో వచ్చి వారి నట నిలిపి తన నిజస్థలంబున కరిగి కూర్చుండెను. నరసింహారావు వాసుదేవ రావును వీక్షించుచు చిరునగవుతో !

సర—వాసూ ! విమల నింక పెండ్లియాడుదునని నీకు యాశగలదా ?

వాసు—లేకేమి ?

సర—ఎట్లుకలదు ? ఎప్పుడు ?

వాసు—ఎట్లుకలదా ? భగవంతుని యనుగ్రహమువలన. ఎప్పుడనిన మిమ్ముల నందరి హతమొనర్చిన తరువాత.

సర—నన్నిప్పుడు హతమొనర్చిన పిమ్మటనేనా ?

అందులకు జవాబు చెప్పుచున్న వాసుదేవరావు వదనము తేట నలుపున పలుకకుండెను.

సర—సరే ! విమలను నీవే పెండ్లియాడెదవుగాక, నీకదియు చింతలపాలులో కొంతయాస్తి యుండవలయునుగదా ? దాని వైనము నాకు వ్రాసి యిచ్చెదవా ?

వాసు—అట్లొనర్చిన?

నర—నిన్ను కారాగృహవిముక్తి యొనరింతును.

వాసు—అట్లొనర్పకున్న?

నర—అట్లు నేను విముక్తి యొనర్పకున్ననా?

వాసు—కాదు. నేను వ్రాసియివ్వకున్న.

నర—విమలను నిన్ను ఏకత్రాటన బంధించి తైలమునం దడిపి యగ్గిడుదుము.

వాసు—ఓరి హంతకా? ఎంతపని చేయదలచితివి! నాచేత నేమియు ఆయుధము లేకున్నయది. లేకున్న నిన్నిప్పుడే యముని కతిథిగా బంపియుందును.

నర—నీవు మాత్రము పోకుండునట్లు యాలోచించుకొనుము.

వాసు—నేను పోనని నాకు దృఢనమ్మకము గలదు.

నర—అటులే యనుకొనుము. రేపు మీ బావను గూడ బంధించుకొని రాగలము. అప్పుడు మీపాట్లు వీధుల వెంట తిరుగు చెడు కుక్కలు గూడా పడవు.

వాసు—నీవు పొరబడుచున్నావు. నీకా ఆయన చిక్కుట!

నర—చిక్క కేమిచేయును? మొన్న బంధించుకొని రాలేదా? ఆతడు తప్పించుకొని పోవుటచేగదా గుహనుండి యిటకు వచ్చినది.

వాసు—ఈతూరి ఆయన మీచేజిక్కడు. చిక్కిననూ మరల మీకండ్ల కారముగొట్టి పారిపోగలశక్తి ఆయనయొద్ద గలదు. ఆయన శక్తి మీ రేమెరుగుదురూ?

నర—పూర్వ మెవ్వరము కావలి లేకపోవుటచే పారిపోయి నాడు. ఈతడవ అట్లు పోనిత్తుమా? ఒక్కపర్యాయము మోస

పోతిమని యెల్లప్పుడక్లే జరుగునని తలంచుచుంటివి గాబోలు పాపము! శింగూ! వీని పిచ్చిమాటలతో నేమి ప్రయోజనము. గాన వీనిని జంపివేసి విమల నౌక పర్యాయ మిటు తీసుకొని రమ్ము.

అన శింగు వాసుదేవరావుసు పిలుచుకొనిపోయి కొంత సేపటికి విమలతో బ్రవేశించెను.

నర—విమలా! నీ సందేహనివృత్తియైనదా?

విమ—దేవరయాజ్ఞ చొప్పున యింకను యిరువది దినములు పూర్తిగాలేదుగదా! ఈవేళ కారుదినములే గదా! పూర్తి దినములు గడువవలయును.

నర— పూర్తిదినములు కాలేదనుకొనుము. కాల మధికముగా జరుగగూడదు. మాకిప్పుడు ధన మావశ్యకము. ఎటుల నైనను చివరకు నీవు పోదలచియే యుంటివిగదా? కావున మా అవస రము దీర్పుము.

విమ—పోనిండు. ఇంక పదిదినములు గడు విప్పింపుడు. ఏమయినను నేను పోదలచియే యుంటినని ఘంటాపథముగా బలుకుచున్నాను. ఏమందురు?

నర—పదిదినములు వీలుపడదు. గావున నింక నారు దినములు గడువిచ్చితిని. ఈ లోపుగా నివృత్తి గావించుకొని మా కోర్కె నెరవేర్పుము.

విమ—చిత్తము. మీమాట కెదు రెన్నడైనను జెప్పి యుంటినా ఇప్పుడు జెప్పుటకు?

హంస్సే—అగ్రాసనాధిపా! ఇక నీమెను బంపి మన యవస రాలోచన చేయుదమా?

నర—అటులే.

అని హుస్సేను విమలను గమ్యస్థానమున కంపి మరల సభ నలంకరించెను.

నర—సభికులారా! ప్రథమమున మన మాలోచింపవలసిన విషయము పద్మనాభరావు వధనుగురించి, గావున యాతని హత మొనర్చు నుపాయము మీలో నెవ్వరికైనను తోచిన త్వరితముగా తెలుపుడు.

అను మాటలు విని సభికులందరును మోరలు పైకెత్తుకొని దీర్ఘాలోచన చేయుచుండిరి. పదినిమిషములు గడచిన తదుపరి కృష్ణమూర్తి లేచి నిలువబడి.

కృష్ణ—అయ్యా! నాకొక యుపాయము తోచినది.

నర—ఎట్లు? చెప్పుము.

కృష్ణ—మన మీ దానుచే విష్ణ్వాలయమున హరికథ యొకటి పెట్టింతము. అట్లు హరికథ జరుగబడునని యాగ్రామమునందు గల పెద్దల నందర నాహ్వానింతము. వారిలో పద్మనాభరావును రాగలడు. పూర్తియైనపిదప అందరిండ్లకు పోవుసమయమున వాని యింటి దారిలోగల తోటలయందు కాపుండి వానిం బట్టుకొనవచ్చునని నాకు తోచినది. దానిని విని కృష్ణమూర్తి శ్రమనొందఁ జేయదలచిన దానుతప్ప మిగిలిన యుపాయమందుగు డును మంచి యభిప్రాయమని సంక్షేపముగా బల్కి అగ్రాసనాధిపతి సంతసించెను.

నర—సభికులారా! సంతసించుఁడు. ఇప్పుడు పూర్తైన కుమారుని బాపమెరిగిని దొంగతనములను గోల్పోయిన దుఃఖము

వలన ఆహారికఫకు యెట్లువచ్చును? అట్లు రాకపోయిన మన ప్రయత్నము వ్యర్థమగును గాదా?

అని విని సభికులు తమ కంత యూహలేక ముందు 'మంచి అభిప్రాయమే' అన్నందులకు లజ్జచే నిపుడు 'నిజమే' అని మెల్లగా బల్కిరి. మరల అయిదు నిమిషములకు మధుసూధనుడు,

మధు—అగ్రాసనాధిపా! నాకు తోచిన యుపాయము నే జెప్పెద నాకర్ణింపుడు.

నర—వినుట కభ్యంతరమేమి?

మధు—మన వూరి దాదా హుస్సేనులు గారడీ చేయుట యందు బహు నేర్పరులని మనకు తెలిసిన విషయమేగదా? వారిచే గారడీ యొకటి పద్మనాభరావు వారికి నేర్పాటుచేసి చీకటి పడువరకు గారడీ చేయించి పిదప నొకని ప్రేళ్ళకు విషపూరితము లైన గోళ్ళను తగిలించుకొని పద్మనాభరావు వద్దకు యాచనార్థము వెళ్ళి నత డేమైన ధనమియ వచ్చునపు డీవిషపూరితములయిన గోళ్ళతో రక్కి పరారైన పక్షమున నతడా విషమువలన మరణించగలడని నాకు తోచెను.

ఆ యుపాయమునకు సభికు లందరు సంతసించిరి. నరసింహా రావుగారు వలయూచి "ఈ యుపాయమును యాలోచించుటకన్న దీనికన్న మరియొక యుపాయ మేదియునులేదా?" అన నారాయణుడులేచి యిట్లు పలికెను.

నారా— పలుమారికి నేనుగూడ యొక యుపాయము విన్నవించ దలచితిని. అదేదియన మన సింగంపు పెద్దగస్తీలు మనముల్లు

గలవుగదా? యోగివేషము వేసిన చూచువారలకు నిజమైన యోగివలె నుండును. అట్లు యోగివేషము వేసి కళింగనగరమున నుంచి మనలో కొందరమా యని శిష్యులవేషము ధరించి ఆ యోగికడ పోవిడుచుకొన్న వస్తువులు తస్కరింపబడిన వస్తువులు తెప్పించు పసరును ఇంకా అనేకములైన మంచులు కలవని జనులకు శిష్యులమగు మనము చెప్పుదము. అమాటలు గ్రామమంతయు ప్రాక పద్మనాభరావు విని తన కొన్నివస్తువులు తస్కరింపబడినవి గావున వాటిని మరల దొందవచ్చునను నాశచే మనకడకు రాగలడు. రాగానే మనయోగిచే నాటి నడిరేయి వచ్చి యొక పసరు తానుచేసి పూజించిన పిండిబొమ్మపై పిండిన లాతడు పోనడచికొనిన వస్తువులు ప్రత్యక్షమౌనని చెప్పింతము. వారలపైగల ప్రేమచే ఆత డందుల కియ్యకొని నడురేయి రాగలడు. అట్లు రాగనే వానిని వంటయిల్లు జొచ్చిన కుందేలు పగిది చేయవచ్చును. అని నారాయణుడు పలుక విని సభికు లందరును ''మంచి యుపాయము చేసితివి'' అని వానిని బహువిధముల శ్లాఘించిరి. అంత,

నర—నాకును కడుసమ్మతముగనే యున్నది. కావున మధుసూధనుడు చెప్పిన యుపాయమును త్రోసివేయుచున్నాను. ఏలయన విషపూరితములగు గోళ్ళచే అట్లు రక్కిన యాతడు వెన్నంటి రక్కిన వానిని బంధింపకుండునా? అట్లు యాతడు జచ్చినను మనము పట్టుబడుదుముగదా? కావుననే త్రోసివేసితిని. ఇంకేమైనను ఎవరైనను చెప్పగలరా?

అన వీరాస్వామి అనునాతడు లేచి.

వీరా—మనలో కృష్ణమూర్తి వైద్యుడుగదా! అతనిచే గొప్ప సభయొకటి గావించి ఆసభకు పద్మనాభరావును అధ్యక్షునిగా నాహ్వానింతము. ఆసభయందు కృష్ణమూర్తిచేతను బీదల కుచిత వైద్యశాల స్థాపింప ప్రయత్నము చేయుచున్నట్లును, తానే డాక్టరుగా నుండవలచినట్లును, ఆసభికులలోగల పుణ్యాత్ములను గూడా కొంతద్రవ్యసహాయము చేయకోరుచున్నట్లునూ మొదలుగా గలవి హంతకులచే చెప్పించి పొద్దుజరిపిన పిమ్మట పద్మనాభరావింటికి పోవు దారిలో బంధింపవచ్చును.

అని చెప్ప నరసింహరావు మందహాసము చేయుచూ,

నర—పిచ్చివాడా! అతనికి గలిగిన దిగులువలన యాతడగ్రాసనాధిపత్యము వహింప నియ్యకొనునా? ఎంత చక్కని యాలోచన చేసితివి! నీయుపాయము సమంజసముగా నుండలేదు. నీవు కూర్చొనుము. అన నందరు తలయూచి పకపక నవ్విరి. అంత నరసింహరావు లేచి,

నర—సభికులారా! మన నారాయణుడు చెప్పిన యుపాయము నే విశ్వసించితిని. దానినే యాచరణలోనికి గొనిరావలయునని నాయూహ. మీ అభిప్రాయమేమి?

అన నందరును "మీ యిష్టమే మా యిష్ట" మనిరి. మరల,

నర—సహోదరులారా! మన మిపుడు పద్మనాభరావును బంధింపతగిన తంతును విచారించితిమి. ఇక కేశవరావు నెటుల బంధించుట?

కృష్ణ—అయ్యో! అతడు మనల కేమి యపకార మొనరించినాడు? మనకు కావలసిన పని మనము చేసితిమిగదా?

నర——అట్లు తలపకుము. తేలుకు కొండి విడిచి విడిచిన మరల కొండి మొలచునని, జీవహింసకు లోనై పండితులు సహితము తేలును చంపి ఫర్లాంగు దూరముగా బారవేయుదురు. అటువలెనే మనము పద్మనాభరావును బంధించితిమి గదా యని యాతని విడిచిన మరల నొక పత్తేదారుని మనల పైకి పంపకము చేయును. కావున వానిని సంహరించుటకు యాలోచన యవశ్యము.

కృష్ణ——మీ యిచ్చవచ్చినట్లు చేయవచ్చును.

నర——నా కొక యుపాయము దోచుచున్నది. అదేమన కేశవరావింట వంటబ్రాహ్మణుడు మొన్న చాలించుకొని వెళ్ళి నాడనియు, మరల నొకని కొరకు ప్రయత్నము చేయుచున్నాడనియు నాకు తెలియవచ్చినది. గావున మన నారాయణుని వాని యింటి వంటబ్రాహ్మణునిగా ఉంచి వానిచే నొక నాడు విషము అన్నములో పెట్టించి తినిపించిన వాడు చావగలడు.

ఆ మాటలు విని ఆతని యాలోచన కొప్పుకొని యందరును సంతసించిరి.

నర——ఇక మనము ఈ యాలోచన లాపి అల్పాహారము సేవించుదము. మరచితిని మౌళీ! మన కంపిన పేర నుత్తరము లెవ్వియైన వచ్చిన వేమో గనుగొని వార్తాపత్రికను పట్టుకొని రమ్ము.

అన మౌళి పయనమయి వెలుపటికి వెడలి పోయెను.

మరల,

నర—మన ఫలము పరిపక్వదశకు వచ్చినది.

కృష్ణ---నిశ్శంకగా.

అని యందరు కలిసి అదివరకు వారు చేసికొనిన యాలోచనను గుఱించి చెప్పుకొనుచు నవ్వుకొను చుండిరి. అరగంట జరుగు సరికి పూలే ఉత్తరము లెవ్వియు రాక పోవుటచే గాబోలు ఒక్క పేపరును మాత్రమే గొనివచ్చి మేజాపయి నుంచెను. నరసింహరావు వార్తాపత్రికకు చుట్టుండి యున్న విలాసముగల కాగితమును పెరికివైచి యా పత్రికను విప్పి వార్తల నిట్లు చదువ మొదలిడెను. అందరును నిశ్శబ్దముగా వినుచుండిరి.

నర—వజ్రదంత చూర్ణము.

కృష్ణ—వైద్యుడ నగు నేనుండ మనకు మందులు తెప్పింప వలసిన పని ఏమి?

నర—బాల్యవివాహ నిషేధక చట్టము

దాసు—మనలకు దానితో నేమియు పని లేదు. లోకము లెట్లు వచ్చిన మన కెందులకు. ఆ సంగతి వదులుము.

నర—కీర్తిశేషులగు పండిత పి. వెంకయ్యగారు.

మధు—అయ్యో! అవి యన్ని మనకేల! ముందు విశేష వార్తలను జాబులను చదువుము. తరువాత సావధానముగా వివరి యిష్ట వచ్చినట్లు వారు చదువుకొన గలరు.

నర—మంచిది. మన మందరి మున్ముందు కావలసినవి యీ సంగతులే.

మోటారుప్రమాదము. మే 21 — నే డుదయమున పోలీసు రోడ్డుపై నొక వ్యక్తి మోటారుక్రిందపడెను. బలమగు గాయములు తగిలెను. ఆస్పత్రిలో మరణించెను.

పాటకచేరీ జూన్ 4 వ తేదీని నెల్లూరిలో శ్రీరంగనాథస్వామి వారి కోవెలవద్ద సుప్రసిద్ధులగు గాయకులచేతను. పేరెక్కిన తదితర వాయిద్యముల వారిచేతను చేయబడును.

నరసింహారావు మరల నయిదునిమిషములు తన మనసులోనేమో చదువుకొని యపరిమిత సంతోషభరితుడై "కాగల కార్యము గంధర్వులే తీర్చిరి. అని నుడువ శ్రోతలందరును ఏమది అని ఆతురతతో బల్కవిని నరసింహారావు మిక్కిలి మందహాసముతో మన యాలోచనలు యనవసరములు అని యిట్లు చదువమొదలిడెను.

ఘోరమరణము. కళింగనగరము మే 28 నేడు మాయూర పద్మనాభరావను సుప్రసిద్ధ పత్తేదారుడు మాయూరిసమీపమునం గల కొందరు హంతకులవలన తన పుత్రికయు కుమారుడు భావమరిదియు కొన్ని కాగితములును తస్కరింపబడినందున మరల బొందుట కనేక ప్రయత్నము లాచరించి విఫలుడై దిగులందియధైర్యపడి మంచమెక్కి యాశ వదలుకొని ప్రాణములపై విరక్తిజెంది పదిగంటల వేళ పెరటి నూతింబడి కాలధర్మమునొందెను. కావున ప్రభుత్వమువారా హంతకులను బట్టుకొనకున్న యా దుర్మార్గు లనేకప్రాణముల నిటులనే తీయుదురని భీతినగుచున్నది.

ఇట్లు
ఒక పురవాసి

ఈవార్త వినగానే హంతకు లందరును సంతోషబాష్పములు రాల్చుచు నొకరిమొగ మొకరు చూచుకొనుచు నవ్వుచుండిరి. అందరును సంతోషభరితులై పోయిరి.

నర—సభికులారా! ఇక మన ప్రయత్నము లనవసర ములుగదా?

కృష్ణ—ఆ సంగతి తరువాత యాలోచింతము. ముందు పత్రిక చదువుడు.

బెజవాడ మే 26. మా యూర ఎండలు మిక్కుటముగా నున్నవి. శిశువు లనేకులు మరణించిరి. ఇటులనే నాల్గురోజు లున్న పెద్దలు గూడా చనిపోగలరని భీతిల్లుచున్నాము.

మహాయోగి

మా యూర నాల్గుదినములు క్రిందట నొక యోగిపుంగవుడు విచ్చేసియున్నాడు. వారు పదిదినములు మాత్రమే ఈ గ్రామమున నుందురు. వారు కోరినవారికి అనేక ఓషధక్రియలు గ్రహణమునాడు మహామంత్రము మొదలగు అనేకములను కొలది గురుదక్షిణమాత్రమే గ్రహించి యుపదేశించెదరు. ముఖము చూచినంతమాత్రముననే వారివారి జాతకములు వ్రాయగలరు. అనేకవిధములైన ప్రశ్నలకు జవాబియ్యగలరు. ఇవి యని యననేల! అనేక సంగతులు గలవు. కాగిత విస్తరభీతిచే వ్రాయలేదు. అన్నిసంగతులును వారిని స్వయముగా దర్శించి సఫలమనోరథులు కావచ్చును.

ఇట్లు

ఒక పురవాసి, కళింగనగరం

తదుపరి నరసింహరా వనేకసంగతుల జదివెను. అందు కొన్నిటి కానందించిరి. కొన్నిటికి విచారించిరి. చదువు పూర్తి

యైనది. నరసింహరావు పేపరును మేజాపై వైచి, దాదా! వాసుదేవరావును, విమలను యిటకు తోడితెమ్ము. వారలకు చల్లని వార్త తెల్పెదము.

అన దాదా వెళ్ళి వారితో ప్రవేశించి వారి నట నిల్పెను.

నర—వాసూ! వింటివా? పాపము మీబావ మరణించెనట. మీ రిరువు రిక నిర్భాగ్యులే. దైవవిధి నెవ్వరు తప్పింపగలరు?

ఆమాటలు వినగనే విమల ఘోరున రోదనము చేయసాగెను. వాసుదేవరావు మాత్రము ధైర్యముతోనుండి

వాసు—ఓరీ! క్రూరా! నే భీతిచెందుదునని అసత్యమ్ములు ప్రేలుచుంటివా? అట్లెన్నటికిని జరుగదని తెలిసికొనుము.

నర—నీవు నన్ను నిందించిన నీపై నాకు జాలియగుచున్నది. నా మాటలయందు నీకు నమ్మకము లేదేని యీ వార్తాపత్రిక చూడుము.

అని యాతనిచేతి కందియ్య వాసుదేవరావు పేపరు చూచి చదువుకొని అతడు చెప్పినది నిజమేయని యెంచి 'మామా' పెద్దకేకవైచి నేలపై బడెను. ఆ మేనునందు ప్రాణము లుండెనో లేదోయని మా పాఠకులు చూచిన అనుమానపడక మానరు. అతనిపై విమలయు పడి ఏడ్వసాగెను.

అంతట వారియుపురుషు లోనకు గొంపోబడి యుపచారములను బొందిరి.

నర—మన మిక యోగసంగతి విచారింప వలయును. అయిన యెడల మన మనేక విషయములు తెలిసికొనవలసి యున్నది. నీవు నీ యోగి సంగతి కనుగొని వచ్చితివా. ఉత్సాహముతో కథ చెప్పుము.

అని యందరును అదివరకే మేజాపై నుంచబడిన సారాయి మును గ్లాసులలో పోసుకొని త్రాగుచూ మధ్యమధ్య కొన్ని చిరుతిండ్లు తినుచూ, అందుచే కలిగిన కైపువలన వికటముగా నవ్వుకొనుచూ కళింగనగరము ప్రవేశింప పయనమైరి.

15 యోగి

కళింగ నగరమున నొక సుందర మగు విద్యాలయము కలదని మనకు తెలియును. ఆ యాలయము వద్ద నొక మఠము గలదు. అందు పెక్కుమంది వైరాగులును సన్యాసులును విడిసి యుండిరి. అం దొకనా డొక యోగిపుంగవుడు విడిసి యుండెను. జను లందరు చేత కొన్ని ఫలముల నుంచుకొని ప్రతి ఘడియ యందును వేలకొలది వచ్చుచు, నేవో కొన్ని వేరు ముక్కల నుంచుకొని పోవుచుండిరి. వైరాగి యిరువది సంవత్సరముల ప్రాయమువాడు. అంత స్వల్ప ప్రాయమునకే యనేకవిద్యల నేర్చినందున యతని జనులందరును బహువిధముల శ్లాఘించుచుండిరి. ఆ యోగి శిష్యులు కొంద రాతనిని [illegible] [illegible] చేయుచుండిరి. మరి కొందరు [illegible] [illegible]గా [illegible]చుండిరి. మధ్యమధ్య గంజాయి గుమ్ము [illegible] 'జై సీతారాం' అని కేకలు వేయుచు [illegible]చుండిరి. [illegible] జనులందరు వద్ద [illegible].

[illegible]

సలామలేకం' అని పంతు నొసగెను. అత డాపంతు గైకొని 'అచ్చా, బైటో'' అని యతనిని గూర్చుండ నొప్పి యిరువురును గలసి యిట్లు మాట్లాడిరి.

బావా—జైశంకర్! నీవు వచ్చినపనియేమి?

యువ—బావాజీ! లోకములో పసరుశక్తి వలన జనులు తలచినచోటికి పోవు టెచ్చటనైనను గలదా?

అని వేసిన ప్రశ్నను యోగి విని ఆ యువకుని నఖశిఖ పర్యంతము నిదానించి పదినిమిషములు చూచి ఏమో యాలో చించుకొని యిట్లు పలికెను.

బావా—వానిసంగతి తదుపరి చెప్పెదను. నీ ముఖ చిహ్నములు జూడ నీవు చేయుచున్న ప్రయత్నము సఫలమౌనని జైశంకర్ నొక్కి చెప్పుచున్నాడు.

యువ—బావాజీ! నేజేయుచున్న ప్రయత్నమేమో చెప్ప గలవా!

బావా—నే జెప్పినట్లయిన నీవేమిచ్చెదవు?

యువ—సర్వమును పరిత్యజించి జనుల నుద్ధరింప నెంచి యిటు దేశాటనము జేయుచూ, రోగవిషజంతువులబాధ మున్నగు వాటినుండి జనుల విముక్తిజేయు మహానుభావులకు నే నేమివ్వ గలను? ఇచ్చినను మీరు పుచ్చుకొందురా?

బావా—అచ్చా! నీవు వివాహమాడవలంచిన కన్య నీచే జిక్కియున్నది. నీవామెను తప్పక వివాహ మాడతావని భగవాన్ చెప్పుచున్నాడు.

యువ—నే నొకపని నేయదలచితిని, అదిసఫలమగు నా బావాజీ!

బావా—శంకర్! అనృతుంగి. కేశవరావ్ అను నతడు నీకు విరోధి వేపేరిలో గలడు. అతడు నీచేత తప్పక చచ్చును.

ఆమాటలు వినగనే యువకుడు భయమంద నొచ్చెను. కాని యాతడు యోగియగుటవలన అతనికిం గల మంత్రప్రభావముచే తన గుట్టుతెలిసికొనెనని. మున్నుకంటె నెక్కుడు శ్రద్ధాభక్తులతో నుండెను.

యువ—బావాజీ! మీమాటలు యథార్థము లయ్యెనేని మీకు వెయ్యిన్నూట పవహోరులు బహుమతిగా నిత్తునని వాగ్దానము చేయుచున్నాను. మీకు సమ్మతమేనా?

బావా—పిచ్చివాడా! నాకు డబ్బుతో అవసర మేమి? కంద మూలముల భుజించుచు జీవించువానికి ధన మెందులకు? గావున నీవు నా కివ్వదలచిన ధనమును లోకోపకార్థమై నుపయోగ పరుపుము.

యువ—మీరు చెప్పిన ట్లొనరించెదను. గాని యీ సంగతు లెవ్వరికిని జెప్పకుడు.

బావా—జై శంఖర్! చెప్పిన నాకేమి లాభము? నే నేమైనను లాభముల కాశింతునా? ముమ్మాటికిని చెప్పను.

యువ—మంచిది. బావాజీ! మొదట నే నడిగిన ప్రశ్నకు జవా బియ్యగలరా?

బావా—సీతారాం! సీతారాం! ఇస్తా కొంచెము నిదా నించుము.

అని లోనికేగి యొక విధమగు ఆకును రసముపిండి సీసాలో పోసికొని వెలుపలకువచ్చి ఆ సీసా యువకున కిచ్చి.

బావా—జై శంఖర్! ఇరువది రోజులీ సీసాను ఆవుపాలలో నుంచి ఏ రోజుపా లారోజు పారపోయు చుండ వలయును.

అన యువకు డాయోగిచే యివ్వబడిన సీసాను కండ్ల కద్దుకొని జేబులో పెట్టుకొనెను. మరల.

యువ—బావాజీ! దీని నుపయోగించుపద్ధతి సెల వియ్యరా!

బావా—అట్లిరువది రోజులు చేసిన తదుపరి యీ పసరును అరికాలుకు పూసుకొని యెచ్చటికి వెళ్ళవలెనని మనసున తలతురో అచటికి నడువకన్నే బో విడుచును.

యువ—బావాజీ! ఈ వేళకు ప్రొద్దుపోయినది. మరల రేపు దర్శనము చేయుదును. మీ రింక యనేక విద్యలునేర్పి నన్ను ధన్యుని జేయవలయునని ప్రార్థన. ఈ వేళకు సెల విప్పింతురా?

బావా—అచ్ఛా! వెళ్ళు శంకర్.

అన యువకుడు దచ్చోటు వీడెను.... ఈ యువకుడు హంతకుల నాయకుడేమో అని యనుమాన పడుచున్న మా పాఠక మహాశయులకు నరసింహరావే యని చెప్పుటకు నే సాహసించితిని. అప్పటి కెనిమిది గంటలయ్యెను.

మరునాడు జను లందరును యథాప్రకారముగా రాకపోకలు సల్పుచుండిరి. పండ్రెండు గంట లగుసరికి జను లందరును సద్దుమణగిరి. అప్పుడు మరల నరసింహరావు యోగి కడకు వచ్చి కూర్చుండి వినయ విధేయతలతో నిట్లు సంభాషించెను.

యువ—బావాజీ! మనుష్యుని మాయముచేయుట, మనుష్యుని రప్పించుట, వలసినయంత ధనమును చేయుట మొదలగు

విద్యలు మీరు తెలిసిన నాకు నేర్పి తమ శిష్యునిగా గైకొనుడని ప్రార్థించుచున్నాను.

బావా—ఇవి మందులవల్ల నగు కార్యములుగావు. మంత్రములవలన గావలయును. సీతారాం! రేపు గ్రహణము గనుక రేపు గ్రహణము పట్టినప్పుడు నాయొద్దకు వచ్చిన యటులనే చెప్పెదను.

యువ—గురుదక్షిణ యేమి బావాజీ?

బావా—శంకర్! రెండుకానుల దమ్మిడి.

యువ—నన్నొక్కనినే రమ్మనెదరా?

బావా—ఒక్కనికే చెప్పకూడదని గురువాజ్ఞ. పదిమందికి తక్కువ యుండరాదు.

నరసింహారావు తన తొమ్మిదిమంది మిత్రులు కూడా నేర్చుకొనవచ్చునని సంతసించుచు బావాజీ! నాతో పదిమందిని నేనే తీసికొనివచ్చెదను, మరి యెవ్వరికైనను నేర్పెదనని మాట యివ్వకుడు.

బావా—శంకర్. అట్లు రేపు గ్రహణమువేళ [illegible] కొనరమ్ము.

అని నరసింహారావు బావాజీయొద్ద సెలవు తీసికొని [illegible] రేపు మంత్రసహాయముచే [illegible] [illegible] [illegible] యనుకొని సంతసించుచు [illegible]. [illegible] లయ్యెను. [illegible] మాత్రము [illegible] గైకొను[illegible]. [illegible] [illegible] [illegible] [illegible]

అందరు సద్దుమణగిరి. రాత్రి గడచెను. తెల్లవారెను. గ్రహణము గం॥ 10-30 నిముసములకు పట్టును. గం॥ 2-40 వరకును ఉండునట. ముప్పాతిక వరాదుపీసులు పట్టును. గ్రహణము.

అప్పటికి 10 గంట లాయెను. ఆయూరు కొండసమీప మునం దున్నందున ఆయూరు సమీపముగా పెద్ద వాగొకటి ప్రవహించుచుండును. ఆ వాగునుండి ఊరిమధ్యగల పది యకరముల చదరము గల పెద్ద చెరువునకు కాల్వ త్రవ్వి యున్నారు. వర్షములు కురియగనే వాగు వచ్చును. గావున యానీటితో చెరువు సముద్రమువలె నిండిపోవును. అది వేసవి కాలమగుటచే నిస్తారముగా నీరులేదు. మరి ఇరువది నిముస ములు గడచెను. మరి పది నిముసములు గడచెను. గ్రహణము పట్టెను.

అప్పుడు జనులందరు చెరువునకేగి పట్టుస్నానము చేసి తమతమ పితృదేవతలకు తర్పణముల నిచ్చుచుండిరి, ఎల్ల రును భోజనపదార్థము లుండు పాత్రలలో దర్భగడ్డిని వేయు చుండిరి. గర్భిణీస్త్రీలు వెలుపలకు వచ్చిన అంగవిహీనులగు పిల్లలు పుట్టుదురని కదలక మెదలక పరుండియుండిరి. కొందరు గ్రహణకాలమున భోజనముచేసిన దీర్ఘజాడ్యములు పోవునని అవిగలవా రట్లు చేయుచుండిరి. మరికొంద రట్టికాలమున జీర్ణముకాని పదార్థములు తమ కుక్షిలోనున్న దోసమని దానికి ముందు నాల్గు ఝాములనుండి యుపవాసములు చేయుచుండిరి.

అట్టి సమయమున మన యోగియు కొంతమంది పురుషులతో చెరువుయొద్దకు ప్రవేశించెను. అందరును పట్టుస్నానము జేసిరి.

యోగియు, పదిమంది పురుషులను రామమ్మదంటి సిడిగోనికి తీసికొనిపోయి తన చుట్టును వారిని జేర్చి ఏదియో ఉపదేశింప మొదలిడెను. వారును పెదవులను మాత్రము గదలించు చుండిరి గాని, బిగ్గఱగా పలుకుటలేదు. ఇట్లొక యరగంటవరకు వారి కుపదేశించి మగిడి యొడ్డునకు వచ్చి వారితో నేదియో సంభాషించు చుండెను. ఈ పదిమందియే హంతకమాల యని మా పాఠకమహాశయుల కిదివరకే తెలిసియుండును. రెండు గంటల ముప్పదియైదు నిముసములైనది. అందరును విడుపు స్నానము చేయుటకయి మరల తటాకము జొచ్చిరి. యోగియు హంతకులతో నీటబడి జలకంబు లాడుచుండెను. స్నానము పూర్తియగుసరికి గ్రహణము విడిచి పది నిముసములు గడచెను. అందరును తమ తమ గృహంబుల కరిగి, అప్పటినుండియు వంట ప్రయత్నము చేయ మొదలిడిరి. యోగి యా పదిమంది హంతకులతో మఠము చేరెను.

మఠముచేరి వారినందర నొకచోట నుండ నియమించి తాను పిండి, పసుపు, కుంకుమ మొదలగు రంగుల తీసికొని యొక గది ప్రవేశించెను. పది నిముసములకు మరల వెలుపలకు వచ్చి నర సింహరావును చూచి బావాజీ యిట్లు పలికెను.

బావా—శంకర్! నేను మీ పదిమంది కుపదేశించిన మంత్ర మును మీరు రెండువేలసార్లు జపింపవలయును.

నర—బావాజీ! మీ యానతిదొప్పున యొనర్తుము.

బావా—శంకర్! మీ రిప్పు డొకపని చేయవలెను. అదేమన నేను లోపల ముగ్గుతో యొక బొమ్మను వేసి వచ్చినాను. జప

శంకర్ ! ఈ యాకును మీరు పదిమంది తీసికొని నలిపిన పస రును అందరును ఒక్క పర్యాయముగా యీ బొమ్మ హృదయ మున పిండవలెను.

అని పదిమంది చేతులలో కొంత యాకుపెట్టి అక్కడనే పసరు వచ్చులాగున నలిపించి, తాను బూడిద మంత్రించి యీ పసరుటాకులపై జల్లి వారిని దోడ్కొని గదివద్దకు జని, వారలను లోనికిపోయి పసరుపిండిరమ్మని యాజ్ఞాపించి, తాను గదివెలుపల ద్వారము పట్టుకొని నిలువబడెను. ఆయోగి ఆజ్ఞ చొప్పున అందరును గలసి పసరును యీ బొమ్మ హృదయమున పిండుచుండిరి. యోగియు భగవంతుని ధ్యానము చేయుచు 'జై శంకర్ భగవాన్' అని పెద్ద కేకవేసెను వెంటనే యొక శబ్ద మయ్యెను. హంతకు లందరు మాయమైరి.

పాఠకులారా ! చూచితిరా ! ఆ యోగిఒక్క పసరుశక్తి హంత కుల నెట్లు మాయ మొనరించెనో ! అంతటిశక్తి గలపని నమ్మియే నటసింహరా వంటటివా డాయన శుశ్రూష చేసెను. అట్లు హంతకులందరు మాయమైన వెనుక యోగి పలువురును బంధించి వేగముగా పైచి మరల తన స్థానమునకు చనెను. పదిదినము లుండునని ప్రకటింపబడిన యోగి జనుల రాకపోకలు తక్కువ గుటవలననో లేక తాను వచ్చినపని ముగియుటవలననో యైదు దినములు మాత్రమేయుండి పదవరాటింరాత్రి తన శిష్యబృంద ములో అంతర్ధానమయ్యెను. మరునాడు ప్రాతఃకాలమున జనులు వచ్చి చూచునరికి ఆయోగి కనపడకుండుట చేతను దొంగయోగి యనియు, పేరున్న పదిదినము లుండునని ప్రకటింపబడి వరవ

దిన మంతర్ధానము నొందునా యని అనుకొనుచుండిరి. మరునాటి నుండియు వారికి నిదర్శనముగా ఆయోగివలన పొందబడిన చింతచిటికేశ్వరము మొదలగు పరమహంస క్రియలు పనిచేయ నందున వాటిని దూరముగా పారవేయసాగిరి.

20 సభ

"నేడు విష్ణ్వాలయమువద్ద సభ యొకటి రెండుగంటలు మొదలు జరుగును. కావున సభకు ఆబాలగోపాలముగా జను లందరిని రాగోరుచున్నాము" అని కరపత్రములు జనుల కివ్వ బడుచుండెను. సభ ఏలకో తెలియకపోయినందున జనులందరును ఆసభావిషయములను తెలిసికొన నుత్సాహులై యుండిరి. ఒక గంట యయ్యెను. సభ చేయువేళ సమీపించినందున ఆలయ మువద్ద వేయబడిన పందిళ్ళలో జనులు క్రిక్కిరిసి కూర్చుం డిరి. రావలసిన పెద్దలందరు విచ్చేయగనే పద్మనాభరావుగారు అగ్రాసనాధిపతికొరకు వేయబడిన కుర్చీకి ముందుగల మేజా వద్దకువచ్చి నిలువబడిరి. వారిని జూడగనే జనులందరు "ఇది యేమి విచిత్రము! పోయిన వార్తాపత్రికలో పద్మనాభరావు గారు మరణించెనని యుండెనుగదా! నేడెట్లు పునర్జీవు డయ్యెను" అని కొందరును, మరికొందరు "అట్లు యబద్ధపు వార్త ప్రకటించుటకు కారణ మేదియో గొప్పదై యుండవలయును" అనియు, మరికొందరమాయకులు "ప్రేతరూపమైన దాప్పు వచ్చనేమో" అని [illegible] కారణ మరయుటకు కుతూహలురై యుండిరి.

అట్లు పద్మనాభరావుగారు నిలువబడి సభికులవంకకు తిరిగి "సభికులారా! [illegible]

యిన్స్పెక్టరుగారిని గోరుచున్నాను. మీ సమ్మత మేమి?" అన సభికులందరు తమ సమ్మత చిహ్నముల జూపుచు చప్పటులు కొట్టిరి. పద్మనాభరావుగారు యిన్స్పెక్టరుగారిని యుచితాసనమున నాసీనునిజేసి ఆయన కంఠమున నొక పుష్పమాల ధరింపజేసిరి. వెంటనే అగ్రాసనాధిపతి లేచి "సభాసదులారా! సావధానచిత్తులయి పద్మనాథరావుగారు చెప్పబోవు సంగతుల వినుడు" అని కూర్చుండెను. వెంటనే పద్మనాథరావుగారు సభావేదికపై నిలువబడి సభికులవంకకు తిరిగి యిట్లుపన్యసించెను.

అగ్రాసనాధిపా! సభికులారా! నే నొక పత్తేదారుడ నని మీకు తెలిసియే యున్నది. షుమారు ముప్పది దినముల క్రిందట మన యూరి సమీపములో నుండు వేపేరి యను గ్రామములో కేశవరా వను స్థితిపరుని యింట వారి సమార్తెను కొందరు హంతకులు దొంగిలించుకొని పోయిరి. హంతకులనుబట్టి ఆయన కూతు నొప్పగించు వారికి రెండువేల రూప్యముల నిత్తునని వాగ్దానము చేసియుండుట వలన నే నా కేసునందు పనిచేయు చుంటినని హంతకులు నే జేయు ప్రయత్నములకు కుపితులై నా తనయను, తనయుని, బావమరదిని, కొన్ని కాగితములను తస్కరించి న న్ననేక కష్టముల ముంచిరి. నే నప్పుడు పంటరిగాడ నగుటచే చేయున దేదియును గానక నే మరణించితి ననియు, ఈ యూరి కొక యోగి వచ్చెననియు ప్రకటింపించి నేనే యోగివేషము వైచుకొని ఈ యాలయ సమీప మఠములో జేరితిని.

ఆ మాటలు వినగనే జనులందరు "అయ్యో! ఆ యోగి మీ రేనా?" అని ఆశ్చర్యచిత్తులై పలికి చేసిన యుక్తికిగను సంత

సించి ముందు చెప్పబోవు వాక్యములతో గాక దాని వైనము
బోనివ్వక వినవలయు నను యుద్దేశముతో యూతనివంక కనె
పనిగా రెప్పవాల్పక జూచుచుండిరి. అంత

పద్మ—ఒకనాడు పాంతకుల నాయకుడు నావద్దకు రాగా ఆతని ముఖ పూసవాలుపట్టి యాతడు చేసినట్టియు, చేయుచున్నట్టియు చేయబోవునట్టియు పనులు నాకు తెలిసి యున్నని. గావున యాతనికి చెప్ప నతడు నేను తన నాత భవిష్యద్వర్తమానముల నెరింగించి నందున నన్ను మహాత్ము డని నమ్మెను. అట్లు నమ్మింపగా నాతను మనుష్యుని మాయము చేయుట, విరోధులను యెదుటకు రప్పించుటయు మొదలు గాగల మంత్రములను నేర్పుడని నన్ను వేడుకొనెను. నాకు కావలసిన దదే యగుటవలన అటు లనే జెప్పెద నని పలుక నతడు గ్రహణము నాడు తన తొమ్మండుగురు మిత్రులతో నా కడకు వచ్చెను. వెంటనే వారి నందర బిలుచుకొనిపోయి చెరువునం గల నీటిలోనికి దిగి వారి కందరకు మహత్తుగేని మహామంత్రముల నుపదేశించి వారిని వెంటబెట్టుకొని మఠము చేరితిని. చేరి అచట గల యొక గదిలో ముగ్గువైచి ఆ పది మందికి కొన్ని యాకులనిచ్చి వాటి పసరును యా ముగ్గుపై పిండిరమ్మని చెప్ప వారు లోపలకు వెళ్ళగనే నా పనదుశక్తి వారిని మాయము నొనరించెను. "ఎట్లు చేసె" నని మీ రడుగుదు రేమో చెప్పెద వినుడు. నే నిదివరకే ఆ గది యంతయు రెండు నిలువుల పల్లము త్రవ్వించి దానిపై యినుప రేకొకటి యమర్చి రేక కనుపించక నేలవలె నుండు నట్లు రేకుపై పేడచే యలికించి ముగ్గు పెట్టించితిని. నా యానతి

చొప్పున వా రట్లు లోనికి బోవగనే "జై శంకర్! భగవాన్" అని పెద్దకేక వేయ నా సంకేతనామము విని నా యనుచరు డొకడు గది ప్రక్క గల మరత్రిప్ప ఆ రేకు తల్లక్రిందులై నందున హంతకు లందరు యా పల్లమునం బడిరి. మరల యా రేకు వారిపై మూతయ్యెను.

ఆయన మాటలు వినగనే జనులందరు అతని యుక్తులకు సంతసించి మరింత ధ్వనిగా కరతాళముల మ్రోసిరి. ఇవ్విధముగా పద్మనాభరావుగారు తా పడిన కష్టములను పూస గ్రుచ్చినట్లు గాధవలె సాయంత్ర మైదు గంటల వరకును చెప్పుకొనెను. చీకటి యగు చున్నందున అగ్రాసనాధిపతి లేచి "సభికులారా! అయిదు గంట లైనది. నేటికి సభ చాలింతము. మరల రేపు రెండు గంటల కందరు విచ్చేసి హంతకుల చూడ వచ్చును" అని కూర్చుండెను. జనులందరు నడువసాగిరి. పద్మనాభరావు యినస్పెక్టరుగార్లు వారి వారి యిండ్లకేగిరి.

మరునా డుదయమున పద్మనాభరావుగారు యినస్పెక్టరుగారిని మరి కొందరు భృత్యులను వెంట బెట్టుకొని భూగృహమునకు పయనమయి అరగంటకు నరికి యచ్చటికి చేరిరి.

పద్మనాభరా వా భూగృహము తలుపులు యు నేర్చి యున్నాడు. గావున వారల యెదుట నా తలుపులు విచిత్రముగా దీసి వారి మనసుల సంతోష పూరితముల నొనరించెను. వా రా ప్రకారము తెరువబడిన ద్వార మార్గమున లోనికి ప్రవేశించి అందలి చిత్రముల కందరును భయాశ్చర్య చకితులై పోయిరి. పద్మనాభరావు బంధితుల గదుల యొద్దకు జని వాండ్ర బంధ

విముక్తుల గావించి వారిని పిలుచుకొని హాలులో గల కుర్చీల పయి నాసీనులైరి. విమల తనకు గలిగిన అపరిమిత సంతోషమునకు మేరలేక తండ్రిని కౌగలించుకొని కొంతసే పేడ్చెను. బంధితు లందరును సంతోషాంబుధిలో మునిగిపోయిరి.

అట్టి సమయమున "అయ్యో! రక్షించండి" అని యొక ఆర్తనాదము వినబడెను. అది స్త్రీ కంఠమై యుండునని పద్మనాభుడు తలచెను. వెంటనే యాతడు లేచి ఆ ధ్వని విన వచ్చిన చోటు గానక అటు నిటు తిరుగ రెండు గదులు తాళము వైచి యున్నట్లు తెలుసుకొని వాటిని పగులగొట్టి యందు ప్రవేశింప వారికి మూడు ద్విచక్ర శకటములును నొక మోటారు సైకిలును గలవు. అది కొంచెం చీకటిగా నున్నందున వారు అచటగల గ్యాసులైటు వెలిగించి యింకే మైనను దొరకు నేమో యని వెదుక నారంభింప యందొక మూల మున్ను పద్మనాభరావుగారి యింట పోయిన పెట్టె దొరకి నందున అతడు సంతసించుచూ యా పెట్టె నందు కొనెను. అందు మరియొక్కచోట నొక గోడకు జేరగిల బడి యొక పెద్ద బీరువా యుండెను. దానిని వారు తెరువ నందు కాంతపుల దుస్తులును, సారాయిజాడీలును మొదలగు దురభ్యాసుల కుపయోగించు పెక్కు పరికరములు గలవు. వారా బీరువాను తీసికొని పోవుటకు జరుపుచుండ నది యవలీలగా నావలకు జరిగి పోయెను. దాని వెనుక నొక ద్వారము గలదు. వారా ద్వార బ్రద్దలుచేసి యందు ప్రవేశింప యం దిరువురు స్త్రీలు హొరెలిం-గనపడిరి. అంత నా స్త్రీలకును పద్మనాభరావునకును నిట్లు సంభాషణ జరిగెను.

పద్మ—మీ రిరువు రెవ్వరు ?

స్త్రీ—నా పేరు రాధ. మేము వైశ్యులము.

పద్మ—నీ వెట్లు బంధింపబడితివి ?

రాధ—అయ్యా ! మీరు మాపాలిటి భాగ్యదేవతలు. యిందెట్లు రాగలిగితిరి ! హంతకులు మిమ్ము వీక్షింపరేదా !

పద్మ—హంతకు లందరును పట్టుపడిరి. నీ చరిత్ర మొక్కింత తెలిగింపగలవా ?

రాధ—నా చరిత్ర చెప్పుకొనుటకు కడు సిగ్గుగా నున్నది. హంతకుడు బంధింపబడెనుగదా ? వానినే యడిగి తెలిసికొని నాకు చెప్పిన నిజమో యనృతమో తెల్పెదను. వానినోటనే నన్ను బంధించిన కారణము తెలిసికొనుడు.

పద్మ—మంచిది. నీ వెవ్వరవు ?

2 స్త్రీ—నే నొక వేశ్యను.

పద్మ—నీ కారణమును గూడా యాతని వలననే తెలిసి కొమ్మందువా ?

వేశ్య—అట్టులే చేయుడు.

ఇట్లు కొంత కాలము గడచుసరికి పదిగంట లయ్యెను. వెంటనే అందరును గలిసి యందుండు సామా నంతయు భటులచే మోపించుకొని కళింగనగరము చేరిరి. ఆ తెచ్చిన సామా నంతయు ఆఫీసులో నుంచి బంధింపబడిన వారి నందరిని పద్మనాభరావు గారు తమ యింటికి తీసికొనిపోయెను. వాకిలి ప్రవేశించగనే విమలయు రామమూర్తిని పరుగు పరుగున లోనికి జని తల్లిని కౌగలించుకొని ఏడ్చిరి. ఆయమయు కొంత సేపేడ్చి పిమ్మట

నోటాదార్పబడి తన పనులనెరవేర్పబోయెను. అందరును పద్మనాభ రావుగారింట పదునొకండు గంట లగుసరికి క్షుద్రకోపేతముగా భోజనము లాచరించిరి. పద్మనాభరావుగా రదివరకే కేశవరావు గారికిని రామనగరములోగల శంకరరావు తండ్రిగారికిని తాను దిగ్విజయ మొందినట్లు జాబులు వ్రాసిరి గాబోలు! వారిరువురు పదునొకండు గంట లగుసరికే పద్మనాభరావుగా రిల్లుచేరిరి.

ఒంటిగంటయ్యెను. రావలసినవా రందరు వచ్చియున్నందున అందరు గలిసి సభచేయుటకు మరల విష్ణ్వాలయము చేరిరి. రెండు గంటలకు మరల సభగావింపబడెను. ఆ సభకు హంతకు లందరును బంధింపబడి దీసికొని రాబడిరి. జను లందరు యా హంతకులలో పెక్కుమందిని తా మిదివరకు గుఱ్ఱపుబండి తోలు వారిగను, గారడి చేయువారిగను, మరి యనేక వృత్తులయందు పనిచేయుచున్నట్లు తెలిసికొని నందున వారిని అనేక విధముల నిందిపసాగిరి. పద్మనాభరావుగారు లేచి యటకు దేచ్చిన హంత కుల నాయకుడైన నరసింహరావును చూచి,

పద్మ—నరసింహరావూ! నీ వలన ప్రమాణ వాఙ్మూలము పుచ్చుకొనవలయును. ఇవ్వగలవా?

నరసింహరా వదివరకు వంచుకొనిన తలను జనులు నిందింప సాగినప్పటినుండియు రోషము హెచ్చిగాబోలు ఎత్తెను. పద్మ నాభరావుగా రడిగిన ప్రశ్నను విని ఏమో యాలోచించుకొని యిట్లు పలికెను.

నర—పద్మనాభరావూ! నేనిపుడు నీచే జిక్కినాను. అన్నిట నీవే సమర్థుడవని నే నిపుడు తెలిసికొంటిని. మీ వలన నేను

శిక్ష బడువాడనుగాను. నా కిక ప్రాణములయం దిచ్ఛలేదు. నే నిదే మరణమందుచున్నాను. నే జచ్చిన వెనుక యీనా చిరుకత్తి నాజ్ఞాపకార్థము నీయొద్ద నుంచుకొనుము.

అని తన మొలనున్న చిరుకత్తిని దీసికొని పీకను పొడుచు కొనబోవుచు మరల కొంచెము సే పేదియో యాలోచించి, చేసిన తప్పు చెప్పినపోవునని పెద్దలు చెప్పుదురు. కావున యిటులైనను నే జేసిన పాపము కొంత శమించు నేమో? నీ కేవిష యము గవలయునో యడుగుము. యథార్థముగా బల్కెదను.

పద్మ—మంచిది. ముందు నీ స్వవిషయమును బాల్యమాదిగా జెప్పుము.

సర—మాది పెదపట్నం కాపురము. నేసీ గ్రామమునకు వచ్చి పదేండ్లయినది. అందారు సంవత్సరములు విద్య నభ్యసించి తిని. చదువుకొనుచున్నప్పుడు మాతలిదండ్రులు పంపు డబ్బుచే జూదము, త్రాగుడు మొదలగు దురభ్యాసములకు లోనై కాలము గడపుచుంటిని. ఆ యారేండ్లలో రెండు క్లాసులను ప్యాసుచేసి తిని. ఎవ్వరైనను "నీ వేమి చదువుచున్నావు" అన నేను 'బి. ఏ. ప్యాసుచేసితి' నని చెప్పుచుండెడివాడను. వాస్తవము నను నే జదివినది మూడవఫారమువరకే. ఇట్లు జూదరినైతినని తెలిసి మాతలిదండ్రులు డబ్బు పంపుట మానివేసిరి. అంతట నాకు తిండికైనను లేకపోవుటచే మాలో కొందరి స్నేహముచేసి వారి టోపీడులు లేక మూడు ముక్కల పేకయాటలు పెట్టించి యీ డబ్బుచే కోటీశ్వరునివలె దర్జాగా తిరుగుచుండెడివాడను.

పద్మ—కేశవరావుగారెవరి నీ వెట్లెఱుగుదువు?



నర—వారిని నే నెరుగను.

పద్మ—అట్లయిన శ్రీలక్ష్మి నెట్లు తస్కరించితివి ?

నర—ఈ గ్రామమున మొన్న జరిగిన తిరునాల్లకు శ్రీలక్ష్మి వచ్చుటచే యామె నా కంటబడెను ఆమెను చూడగనే నాబుద్ధి యామెను వివాహమగుటకు త్వరపడెను. అపు డాపిల్ల ఎవ్వరా యని విచారింప వేపేరియందుగల కేశవరావుగారి కుమారితయని తెలియవచ్చినందున యామెను తస్కరించితిని.

పద్మ—ఆమెను నీవట్లు తస్కరించి వివాహమాడుటకు నీ యుద్దేశమేమి ?

నర—నే నొక నాడాయూరు వెళ్ళి యిరుగుపొరుగు వారిని విచారించి కేశవరావుగారికి పురుషసంతాన మేమియులేక శ్రీలక్ష్మి యొక్కతియే పుత్రిక యుండుటవిని వారికడకు జని తమ కుమారితను వివాహమున కిమ్మని కోర, నతడందుల కియ్యకొనక యాపిల్లకు మేనరికము గలదని చెప్పెను. అంతట యాతని యసమ్మతిని వినగనే ఎటులైనను వివాహమాడిన పెద్ద యాస్తి నాకు లభింపగలదని తస్కరింపనెంచి యాతని బెదరించినను యాత డియ్యకొననందున చేయున దేదియులేక తస్కరించితిని.

పద్మ—వారియింట నెట్లు ప్రవేశింపగలిగితివి ?

నర—ప్రహరీపైగల గాజుపెంకులపై యొక కొబ్బరిపీచు మెత్త వైచుకొని దానిపైగా దాటి దొడ్డి ప్రవేశించి దొడ్డితలుపు గొళ్ళెము నూడబెరికి యిల్లు ప్రవేశించి, మరల యీ మార్గముననె యామెను గొనివచ్చితిని. యా మత్తును లోనఁబడుచున్నట్లు నెప్పితిమి.

చదువరులారా! ప్రథమమున పద్మనాభరావుగారును యిన స్పెక్టరుగారును గలసి కేశవరావుగారి యింటిచుట్టు తిరుగునప్పుడు పద్మనాభరావుగారు వెలుపలి గాజుపెంకులవంక దేనిగా చూచుట లేదా? ఏలనో మీ కిప్పుడు బోధపడి యుండవచ్చును. గాని నేను చెప్పిన నాకర్ణింపుడు. నా గాజుపెంకులపై హంతకులు వచ్చిపోయియున్నందున యవి నలిగియుండుట పద్మనాభరావు గారు చూచి హంతకులు యీ మార్గముననే వచ్చియుందురని యనుమానము గలిగి యట్లు చూచిరి. ఆయన యూహకు నిదర్శనముగా యీ నలిగిన గాజుపెంకులకు సరిగా లోపల యొక పీచుమెత్త వేయబడియున్నందున యదే హంతకుల మార్గమని దృఢనిశ్చయుడయ్యెను.

పద్మ—పరిచారికను చంపుటకు కారణమేమి?

నర—కారణ మేమిగలదు? అగ్రుచ్చబడిన కత్తివలన యితరులని అనుమానపడకుండునట్లు.

పద్మ—ఈ మత్తుగల్గిన చేతిగుడ్డ మీదేకదా?

అని నాడు కేశవరావుగారింట దొరికిన కె. యన్. అను సంకేతాక్షరములు గల్గిన జేబురుమాలును నరసింహారావున కందియ్యనత డందుకొని దానిపైగల సంకేతాక్షరములను చూచుచూ.

నర—అవును.

పద్మ—దీనినేల అచట దిగవిడచితిరి?

నర—నేను మొదట కేశవరావుగారిని చంపుటకే యాకత్తి తెచ్చితిని. వారల ముగ్గుర మత్తుగొల్పి పరిచారికను గూడా

మత్తుగొల్పువస్తువునుకొంటిని. కాని యలికిడి విని అది ముసలి దగుటచే మేల్కాంచి మమ్ములగాంచి "ఎవరువారు? దొంగలు దొంగలు' అని కేకలువేయ మొదలిడెను. వెంటనే యాకత్తితో దానినిజంపి యిరుగుపొరుగువారు వత్తురన్న భయముచే యాచేతి గుడ్డ నచట మరచి వేగిరపడి వచ్చితిని.

పద్మ—మా వాసుదేవరావు నిల్లువెడలదోసి మా యింట నుంచుకొని, పెట్టెను తస్కరించిన దెవరు?

నర—మాలో దాసు అను నతడు.

పద్మ—దాసూ! నీవు చెప్పు లేల మాయింట దిగవిడిచితివి?

దాసు—నేను పెట్టెను గొనివచ్చుచుండ నీ కుమారుడు దాహముకొరకప్పుడే లేచెను. నీభార్య నన్ను చూచునేమో యను తొందరపై చెప్పులను మరచి వచ్చితిని.

పద్మ—నరసింహరావూ! ఈ యుత్తరము వ్రాసినది నీవేనా?

నర—నేనే వ్రాసితిని.

పద్మ—ఎందుల కిట్లు వ్రాసితివి?

నర—నీవు భయమంది మా ప్రయత్నములు విఘ్నములు చేయకుండుటకు.

పద్మ—వెంకటరామునివలె మారు గొంతుకతో పలికిన దెవరు?

నర—మౌలి అను నతడు.

పద్మ—బావమరదినే బంధించితివా యని కేక వైచిన దెవ్వరు?

నర—దాదా అనునతడు.

పద్మ—విమల నెత్తుకొనిపోయినది మౌలీయేగదా?

నర—అవును.

పద్మ—విమల దొరికినట్లు పంపిన తంతి నేమిచేసితివి?

నర—మాలోగల నారాయణుడే గదా నీ యూర తంతుల నిచ్చు మెసింజరు.

పద్మ—శంకరరావును యెట్లు బంధించితిరి? అట్లు బంధించుటలో మీ యుద్దేశ మేమి?

నర—నాటిరాత్రి శంకరరావు డ్రామాకు రాగానే వానితండ్రి పిలుచుచున్నాడని చెప్పి నాత డింటికిపోవు సమయమున బంధించితిమి. అందు గొప్పకారణము గలదు.

పద్మ—అదేది?

నర—నాటిరాత్రియే డ్రామానుండి ఆ యూరుకు సంబంధించని ఆన్యయువకుని బలవంతముగా గొనివచ్చి వానిం బరిమార్చి ముఖము చెక్కి శంకరరావు దుస్తులను యా శవమునకు దొడిగి చూచువారలకు శంకరరావే యని అనుమాన ముదయించునట్లు చేసి యొక వీధిని బారవైచితిమి. అందువలన వారి మేనమామ యైన కేశవరావుగారీ చోరకృతమ్యును సహించలేక ప్రాణముల విడిచిన తదుపరి శంకరరావును బరిమార్చి శ్రీలక్ష్మిని వివాహము చేసికొన వచ్చునని తలచి అట్లాచరించితిని.

పద్మ—నాటిదినమున జచ్చిపడియున్న యువకుడు మీవలన నేనా బరిమార్పబడినది? పాపము.

నర—అవును. ఈ దుర్మార్గునివలననే. నేనిక భూమిపై నిలువజాలను. త్వరితముగా అడుగదలచిన దేదియో అడుగుము.

పద్మ—నాటిరాత్రి రామనగరమున డ్రామా వేసినవా రెవరో నీకు తెలియునా?

నర—తెలియకేమి? ఈ యూరగల 'గౌరీ శంకర సమాజ' మను కంపెనీస్థాపకులము మేమే. అందుండిన నటకులము మేమే. పగలంతయు ఎవరెవరి వృత్తులపై వారముండి అప్పు డప్పుడు నాటకములు వేయుచుందుము. రాత్రులందు మారు దుస్తుల వైచికొని హంతకుల మగుదుము.

పద్మ—విమలను గొంపోవుటలో రెంతవకారణ మేమైనను గలదా?

నర—లేకేమి? నన్నొక కోటీశ్వరుడు తనకొక పిల్లను తెచ్చియిచ్చిన నాలుగువేల రూప్యముల నిత్తుననెను.

పద్మ—ఆ కోటీశ్వరు డెవ్వడో చెప్పగలవా?

నర—అట్లు చెప్పను. నేను బంధింపబడినది గాక యితని గూడ కష్టముల పాల్జేయనా? అది ధర్మముగాదు. ఇంకేమైనను గావలసిన త్వరితముగా నడుగుము.

పద్మ—విమలను స్టేషనుమాష్టరు యింటినుండి మరల గొంపోయిన దెవరు!

నర—కృష్ణమూర్తియే ఆ మేష్టరును వంచించి పోర్టరునని చెప్పి మీరు 'పిల్లను గొని రమ్మన్నా'రని గొనితెచ్చెను.

పద్మ—నన్ను బంధించుటలో నీవు చేసిన ప్రయత్నమేమి?

నర—ఏమనియా? సూపరెంటుగారు వచ్చేసి మీ ఆఫీసు తనిఖీ చేసినారా?

పద్మ—చేసిరి.

నర—ఆ సూపరెంటుగా రెవరనుకొంటివి?

పద్మ—నీవేనా యేమి?

నర—కాక మఱెవ్వరు ?

పద్మ—ఓరీ ! పిఱుగా ?

నర—అట్లు మిమ్ముల నెనిమిది గంటలవరకు నా యొద్ద నుంచుకొని నేను వెళ్ళితిని. మీరు యింటిత్రోవన గల తోటలవరకు పచ్చుసరికి మాలీయు దారాం... మిమ్ము బంధించిరి.

పద్మ—నాడు నీవేగదా సూపరెంటు వచ్చునని యుత్తర మొకటి ఏనాదివానిచే బంపితివి ?

నర—అవును అత డేనాదిగాడు మాల్ వీరాస్వామి అను నాతడు.

పద్మ—కేశవరావుగారివద్దనుండి నేను వ్రాసినట్లుగా నుత్తర మొకదానిని వ్రాసి డబ్బు తెప్పించుకొనినట్లు నాకు తెలిసినది నిజమేనా ?

నర—నిజమే ! నీవు బంధింపబడి తప్పించుకొని పోగనే మాగుట్టు తెలిసికొంటివని మా నివాసస్థలము మార్చుకొన నెంచి డబ్బు అవసరమై అట్లు చేసితిమి. డబ్బు తెచ్చినది వీరాస్వామియే.

పద్మ—మార్చుకొనిన పిదప గుహ కేల నిప్పంటించితిరి !

నర—ఎప్పుడైనను నీవు మమ్ముల బంధింపనెంచి వచ్చి గుహ మండుచుండుటగాంచి, మే మేమైనను నీపైగల కోపముచే నీవారిని తగుల బెట్టితిమని నీ వనుకొనునట్లుగా చేసితిమి. అందువలన నీవు మరింత దుఃఖముల పాల్గాగలవని యట్లొనరించితిమి.

పద్మ—నిన్ను బంధించినప్పుడు నీ వెట్లు ఖైదునుండి పారి పోతివి ?

నర—నా మిత్రుడైన మధుసూదనుడే మా యింటి దూడు సందుగా ప్రవేశించి నన్ను విడిపించెను. మరల నాత్రోవనే జనితిమి.

పద్మ—ఆ మహమ్మదీయు నేల చంపితివి?

నర—మీరు ధనమందవలయునను యుద్దేశమే.

పద్మ—రాధ నేల బంధించితివి?

నర—ఆమెను చూచి కృష్ణమూర్తి మోహింపగా నా సంగతి ఆమెకు తెలియపరుప నందుల కామె యియ్యకొననందున భార్యాభర్తల నిరువుర మత్తుగొల్పి తెచ్చితిమి.

పద్మ—భర్త నేమి చేసితివి?

నర—అతనిపై కోపించి నే నొకనాడు పాలేనిచ్చి చంప బంపితిని. ఆతని ఆయువు పూర్తిగా నుండెను గాబోలు ఆగుడిలో చంపబోవు సమయమున పెద్దరాయి యొకటి పాలేపై బడెను. ఆతడు మాత్రము చంపబడక, ఎటులనో పారిపోయెను.

పద్మ—ఈ వేశ్య నేల బంధించితివి?

నర—దానియింట ప్రవేశించి దోచుకొనవలయునని నే నొకనాడు దానింటి కొక జాబువ్రాయ నది నిరాకరించి నందున దానిపైగల కోపముచే యొకనాడది బహిఃప్రదేశమునకు వెళ్ళుచుండ కావలిగాచి గొంపోయితిమి.

పద్మ—వాసుదేవరావు నెట్లు బంధించితివి?

నర—ఆతడు పురాణము వినుచుండ కొంతసేపటికి మీరు పిలుస్తున్నారని చెప్పి యత డింటికి వచ్చు సమయమున బంధించితిని.

పద్మ—నా కుమారుని?

నర—నేను స్కూళ్ళ యినస్పెక్టరువలె ఆవీధిబడికిపోయి పిల్లలనందర పరీక్షించుచూ ప్రొద్దుబోవువరకు నుండి చీకటిలో మీ పిల్లవా దొంటరిగవచ్చుచుండ పట్టుకొంటిమి.

పద్మ—అడుగమరచితిని. పురాణము చెప్పించుట యందు మీ కేమైనను సంబంధము గలదా?

నర—లేకేమి! అపురాణము చెప్పినది మాలో దాసు యను నాతడే గదా?

ఇట్లీవిధముగా పద్మనాభరావుగారు నరసింహరా విచ్చిన యనేక సమాధానములను వ్రాసికొని పూర్తియైన తదుపరి యాతనిచే సంతకము చేయించుకొని యాతడు చెప్పిన మాటలకు సాక్ష్యముగా యా సభ యందుండు నలుగు రయిదు గురు పెద్ద మనుష్యులచే దస్కతులు చేయించిరి. తోడనే నరసింహరావా సభలో ఎలుగెత్తి "సభికులారా! నే జేసిన పాపకృత్యము లన్నియు నిప్పుడు విన్నవించు కొనియుంటిని. గావున నే జేసిన పాపము శమించుగాక యని భగవంతుని ధ్యానముచేయు చున్నాను'' అని తన చేతనున్న చిరుకత్తిచేపొడుచుకొని క్రింద పడి విల విల తన్నుకొని యసువుల బాసెను.

తదుపరి మిగిలిన వారియొద్ద ప్రమాణవాగ్మూలముల పుచ్చు కొని. వాటిపై సాక్షుల సంతకములు చేయించి వాటిని విచారణకై పై యధికారులకు పంపి, ఆ తొమ్మండుగురను జైదులోపెట్టి జాగ్రత్తగా గాపాడబంపిరి.

వెంటనే పద్మనాభరావుగారు సభికులవంకకు తిరిగి 'సభికు లారా! సావధానచిత్తులై యీ పెద్ద మనుష్యులు చెప్పబోవు వాక్యములు వినగోరు చున్నాను. అని తమ స్థానమునజేరి గూర్చుండిరి. అంతట దామోదరరావుగారు లేచి వేదికపై కడు వెంపి యిట్లు చెప్పిరి.

సభికులారా! మా దంపతుల నిరువుర బంధించిన కారణము మీ రిప్పుడు తెలిసికొని యుంటిరి. నన్ను చంపి వచ్చుటకు నాయకుడైన నరసింహరావు పాలీకి యాజ్ఞ యిచ్చు చున్నపుడు, పద్మనాభరావుగారు భూగృహము వెలుపలి నుండి విని "పాప మెవ్వరినో పాడుదేవాలయమున జంపబోవు చున్నారు" అని నివారించుటకై యాలయముపై నెక్కి వాడు నన్ను జంప బోవు నప్పు డొక పెద్దరాతిని వానిపై దొర్లించ, నాతడు పడి పోయెను. వెంటనే నేను పరుగెత్తుకొని యూరిలోనికి బోవుచుంట, పద్మనాభరావుగారు గుడి దిగి నా సంగతి విచారింప వలయు నని "ఆగు మాగుమ" ని కేకలు వేయ మరల వాడే లేచి వచ్చుచున్నాడేమో యని భయకంపితుడనై పరుగెత్తుచుండ దారిలో కాలికేదో యడ్డమై పడిపోతిని. నాకు స్మృతి తప్పెను. పిమ్మట వారు నన్ను గొంపోయి నాకు గలిగిన గాయములకు మందు గొట్టి నన్ను గాపాడి నందులకు వారి కనేక వందనము లర్పించుచూ యీ వేయి నూటపదహారు రూప్యములు బహుమతిగా నిచ్చుచున్నాను.

అని యా రూకలను అగ్రాసనాధిపతి ముందుగల మేజాపై నుంచెను. వెంటనే కేశవరావుగారు ముందునకువచ్చి యిట్లుపన్యాస మిచ్చిరి.

అగ్రాసనాధిపా: సభికులారా! నా కుమార్తె తస్కరింపబడి నప్పటి నుండియు నా యందు పరిపూర్ణానుగ్రహ ముంచి యనేక కష్టములకు లోనయి నా కుమార్తెను నాకు జేర్చి నందులకు నే జేసిన వాగ్దానము ప్రకారము రెండువేల రూప్యముల నిచ్చుచూ, బహుమతిగా యీ రవ్వలు జేర్చి చెక్కిన బంగారపు ఖడ్గము నొక దానిని బహుమతి చేయుచూ,

అనేక వందనము లర్పించుచున్నాను. ఇంతటితో విరమించు చుంటిని.

అని యనుసరికి కరతాళములు మ్రోగెను. కేశవరావుగారా రూప్యములను ఖడ్గమును మేజాపైనుంచి తన నిజస్థానము నలంకరించెను. తోడనే శంకరరావు తండ్రిలేచి,

అయ్యా! లేకలేక గల్గిన నాయొక్క కుమారుని గాపాడి నాకు పుత్రదానము జేసిన యీ పద్మనాభరావుగారికి యనేక వందనము లర్పించుచూ, వేయి రూప్యముల బహుమతిగా నిచ్చుచున్నాను.

అని చెప్పి కూర్చుండెను. అంతట అగ్రాసనాధిపతిగారు లేచి యిట్లాక క్లుప్తయుపన్యాసము గావించిరి.

"సభికులారా! మన పద్మనాభరావుగారు పడిన పలుపాట్లన్నియు మీరు వినియుంటిరి. నేను చెప్పుట కేమియును లేదు. గాని సర్వేశ్వరుడు వారి కష్టములు ఫలింప జేసినందుకు నే నెంతయు సంతసించుచూ వారి కాయురారోగ్యములు గలుగుగాక యని కోరుచున్నాను."

అన జనులందఱు కరతాళముల గావించిరి. సభ ప్రొద్దుపోవుటచే చాలించి యెవరిండ్లకు వారేగిరి.

21 వివాహములు

పద్మనాభరావుగారింటను, కేశవరావుగారింటను వివాహ ప్రయత్నములు జరుగుచుండెను. నెలదినములు గడచిన తదుపరి యొక సుముహూర్తమున పద్మనాభరావుగారి కుమార్తెను వాసుదేవరావున కిచ్చి పరిణయము గావించిరి. ఆ ముహూర్తముననే కేశవరావుగారు వారి స్వగృహమందు తమ కుమార్తెను శంకరరావున కిచ్చి వివాహము గావించిరి. వాసుదేవరావు

యొక్క వివాహసమయమున నొకదినమున కేశవరావుగారును, ఆయన వియ్యంకుడును వచ్చి చెరియొక అయిదువందల రూప్యముల జదివింపవచ్చిరి గాని పద్మనాభరావుగారు చదివింపులు స్వీకరించుట కొప్పుకొనకుండిరి.

వివాహకాలమున యిక్కాలముకోవలె బోగము మేళములకును, పూలపల్లకీలకును అనవసరముగా డబ్బు ఖర్చుపెట్టు టిష్టము లేనివారై రెండు పెండ్లిండ్లవారును సుప్రసిద్ధు లగు గాయకుల పిలిపించి శ్రావ్యముగా గానము చేయించిరి. అయిదు దినములును ప్రతినిత్యము హరికథలు గావింపబడెను. సదస్యమునాడు పండితపామరు లందరును సంతృప్తి జెందునట్లు సంభావన లివ్వబడెను. బూజముబంతినాడు బంధువు లందరును విచ్చలవిడిగా యెంగిలి నొకరి నొకరు వేసుకొను పద్ధతులు మాన్పబడినవి. నాకబలి యైన తమపరి స్త్రీ పురుషు లను భేదము లేక వరస యగువారి నొకరి నొకరు గులామును రంగులను కొట్టుకొను దురాచారములు గూడా సంపూర్ణముగా వేసర్జింపబడినవి.

రెండు ముహూర్తము లేకకాలమున జరుగవలసి వచ్చినందుకు మాత్రము పద్మనాభరావుగారును, కేశవరావుగారును నొకరి యింటికి మరియొకరు వచ్చుటకు వీలు గలుగనందులకు విచారించిరి. అయిన నేమిజేయగలరు? మరి సంవత్సరమువరకును వివాహలగ్నములు లేవు. పెండ్లి చేయదలచినవా రనేకమంది యా లగ్నముననే వివాహములు గావించిరి.

పద్మనాభరావుగా రింట వివాహము మహావైభవముతో జరిగెను. బంధువులందరు ఎవరియిండ్లకు వా రేగిరి. వాసుదేవ

రావు పినతండ్రిగారు పిల్లను మూడునిద్రలకు చింతలపూడి తీసు కొని పోయిరి. మూడునిద్రల తదుపరి పదియారురోజుల పండు గకు తిరిగి కళింగనగిరం వచ్చిరి.

వివాహ మైన మూడునెలలకు విమల వ్యక్తురా లయినది. పిమ్మట పద్మనాభరావుగా రాయూర మంచి వసతిగల స్థలము నొకదానిని కొని అందు వీలయినప్పు డెప్పటికైనను మేడ వేసి కొనుటకు వీలుగా నుండునట్లు డాబా నొకదానిని గట్టించిరి. విమల వ్యక్తురాలయిన సంవత్సరమునకు ఔపోసన కార్యము గావించి యొక సుముహూర్తమున నల్లుని కూతురను క్రొత్త యింట కాపురమున కంపెను. పద్మనాభరావుగారు కొమార్తె పే రైదెకరముల పల్లపుభూమిని వ్రాసి యిచ్చిరి. వాసుదేవరావు చింతలపూడిలో తనకు పాలుగల నాలెకరముల పల్లపుభూమిని యిల్లు స్థలమును ఐదువేలకు విక్రయించి కళింగనగర సమీపమున ఆ రెకరముల పల్లపుభూమిని కొనెను. అంత విమల సంవత్స రమునకు గర్భవతి యయ్యెను. తల్లిదండ్రు లామెను పుట్టినింటికి తీసుకొనిపోయి అనేకవిధములయిన పిండివంటలతో సారిపెట్టిరి. నవమాసములు పూర్తి యైనపిమ్మట నొక శుభదినమున విమల గర్భమునుండి పుత్రోదయ మయ్యెను. పద్మనాభరావుగా రాబాలు నకు యిరువదియొక్క దినమున బారసాల యొనరించి 'జనార్దన రావు' అని నామకరణ మొనరించిరి. తమకు మనుమడు గలిగి నందున పద్మనాభరావుగారును. వారి భార్యయు పరమానంద భరితు లగుచుండిరి.

సమాప్తము.

శ్రీ కొండపల్లి ముద్రాశాల, రాజమండ్రి.



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA132B102
పుస్తకం పేరు	దొంగలనాయకుడు
తారీఖు	30/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	145
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
	51.52 61.62
తయారు చేసినది	P. Jayamma
పేజీలు విడదీసినది	
	Ruksana.
పరీక్ష చేసినది	DAVEED
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good